ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 19.08.2024 | సంపుటి : 11 సంచిక : 40 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ
Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



‘లేటరల్ ఎంట్రీ’
## నియమాకాలు సరికాదు
**కేంద్రంపై రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ‘లేటరల్ ఎంట్రీ’ పద్ధతిలో భర్తీలను కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. యూపీఎస్సీకి బదులుగా ప్రత్యామ్నాయ మార్గంలో నియామకాలు చేపడుతూ రాజ్యాంగంపై దాడి

మిగతా 2లో..



## అధికారాన్ని కాపాడుకునేందుకు వ్యవస్థలను నాశనం
**మాజీ ప్రధాని హసీనాపై బంగ్లా సారథి యూనస్ ఫైర్**

2లో

# కోల్‌కతా హత్యాచార కేసును సుమోటోగా తీసుకున్న సుప్రీం
## ఘటనపై రేపు విచారించనున్న ధర్మాసనం

**ఢిల్లీ(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగస్టు 20న ఈ కేసును విచారించనుంది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన కేసును సుమోటోగా స్వీకరించాలని కోరుతూ ఇద్దరు న్యాయవాదులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఈ క్రమంలోనే కేసు విచారణ చేపట్టనున్నట్లు సుప్రీం వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఈ కేసును కలకత్తా హైకోర్టు ఇప్పటికే సీబీఐకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాన నిందితుడికి మానసిక సామర్థ్య పరీక్షలు




నిర్వహించనుంది. కాగా కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనకు నిరసనగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వైద్యులు ఆందోళనలుచేపడుతున్నారు. మరోవైపు సీబీఐ ఈ కేసు విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలోనే నిందితుడికి మానసిక పరీక్షలు నిర్వహించాలని సీబీఐ నిర్ణయించినట్లు సమాచారం.ఓ మీడియా సంస్థ కథనం ప్రకారం.. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరే టరీస్ (సీఎఫ్ఎస్ఎల్) నుంచి ఐదుగురు నిపుణుల బృందం సీబీఐ పర్యవేక్షణలో నిందితుడు సంజయ్ రాయ్‌కు మానసిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు ఆ బృందం ఇప్పటికే నగరానికి చేరుకుంది. ముందుగా సిద్ధం చేసుకున్న జాబితా నుంచి ప్రశ్నలు అడుగుతారు.

మిగతా 2లో..

## వైద్యకళాశాలలకు ఎన్‌ఎంసీ మార్గదర్శకాలు

- **ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచన**
- **వైద్యుల ఆందోళనపై ప్రతి రెండు గంటలకు నివేదిక ఇవ్వండి**
- **అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు**

**ఢిల్లీ(జనంసాక్షి):** ఈ ఘటన నేపథ్యంలో ఇటీవల దేశంలో అన్ని వైద్యకళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) మార్గదర్శకాలు విడుదల చేసింది. జాతీయ స్థాయిలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు, కళాశాల, ఆసుపత్రి పరిసరాల్లో

మిగతా 2లో..




## రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ ఆమోదంపై అధిష్ఠానానికి ధన్యవాదాలు
**అభ్యర్థిత్వాన్ని ఆమోదించిన రాష్ట్ర కాంగ్రెస్**

**హైదరాబాద్(జనంసాక్షి):** గచ్చిబౌలిలోని షెర్టాన్ హోటల్‌లో ఆదివారం సాయంత్రం సీఎల్పీ సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని ఆమోదించినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ తీర్మానం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, అభిషేక్ మను సింఘ్వీ ఎమ్మెల్యేలు, సీనియర్‌నేతలు హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాసరెడ్డి, కాలే యాదయ్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## కఠోర శ్రమ ఉంటే ఏ రంగంలోనైనా రాణిస్తారు



క్షత్రియ సేవా సమితి అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో


## కమలా హారిస్‌పై ట్రంప్ వ్యక్తిగత విమర్శలు




**న్యూయార్క్(జనంసాక్షి):** డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ భయంకరంగా నవ్వుతుందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన పెన్సిల్వేనియాలోని విల్కెస్-బారేలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కమలా హారిస్‌పై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. దీంతోపాటు.. అమెరికాలోని ప్రధాన పత్రికలను కూడా తప్పుపట్టారు.

మిగతా 2లో..

# కులగణన పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు



- ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది:మంత్రి పొన్నం
- టాంక్‌బండ్‌పై సర్దార్ పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తాం
- ఆయన స్వస్థలాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం: డిప్యూటీసీఎం భట్టి

**హైదరాబాద్(జనంసాక్షి):** కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. రవీంద్ర భారతిలో సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ..” కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. కులగణనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. 2 లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందిస్తాం. సర్వాయి పాపన్న జీవితం మనందరికీ ఆదర్శం. చరిత్రలో నిలిచిపోయేలా సర్వాయి పేట కోటను అభివృద్ధి చేస్తాం. కుల వృత్తుల శిక్షణకు స్కిల్ వర్సిటీలో స్థానం ఉంటుంది” అని పేర్కొన్నారు. కాగా నడిబొడ్డున సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆయన జన్మస్థలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

మిగతా 2లో..

## జేఎంఎంలో అవమానం జరిగిందట!
**పార్టీ మార్పుపై మాజీ సీఎం చంపయిూ సోరెన్ లేఖ**



**రాంచీ(జనంసాక్షి):** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఝార్ఖండ్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత చంపయిూ సోరెన్ భాజపాలో చేరతారంటూ వస్తోన్న వార్తలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నందునే ప్రత్యామ్నాయం కోసం చూడాల్సి వచ్చిందన్నారు. అయితే, భాజపాలో చేరికపై స్పష్టత ఇవ్వనప్పటికీ తన ముందు మూడు మార్గాలున్నాయంటూ సుదీర్ఘ లేఖ విడుదల చేశారు.”పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న తర్వాత ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాల్సి వచ్చింది. ఈ రోజు నుంచి జీవితంలో కొత్త అధ్యాయం మొదలు కాబోతోందని ఇటీవలి శాసనసభా పక్ష సమావేశంలో చెప్పాను. నా ముందు

మిగతా 2లో..

## ఝార్ఖండ్ ప్రజల మధ్య బీజేపీ చిచ్చుపెడుతోంది

- **డబ్బుతో నాయకులకు గాలం వేస్తోంది**
- **ఆదివాసీలు, మైనారిటీల్లో విషాన్ని వ్యాప్తి చేస్తోంది**
- **ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ధ్వజం**

**రాంచీ(జనంసాక్షి):** ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయిూ సోరెన్ భాజపాలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామాలు జరగడం గమనార్హం . ఈ క్రమంలోనే జేఎంఎం నేత, సీఎం హేమంత్ సోరెన్ కీలక వ్యాఖ్యలు

మిగతా 2లో..

## ఆఫ్రికాలో శరవేగంగా పెరుగుతున్న ‘ఎంపాక్స్’

- పరిస్థితిపై న్యూఢిల్లీలో అత్యున్నతస్థాయి సమావేశం
- కట్టడిపై సమాలోచనలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఆఫ్రికా దేశాల్లో ఎంపాక్స్ కేసుల సంఖ్య 18,737కు చేరింది. ఈ నేపథ్యంలో ఎంపాక్స్ వైరస్ కట్టడికి తాము ఏర్పాటు చేసిన అత్యవసర కమిటీ సిఫార్సులను త్వరలోనే విడుదల చేస్తామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఈ సమస్యపై దృష్టి పెట్టిన ఆఫ్రికా దేశాలు జింబాబ్వేలో సమావేశమై పరిస్థితిపై సమీక్ష జరిపాయి. మరోవైపు, పీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ డా.ప్రమోద్ కుమార్ మిశ్రా దేశంలో ఎంపాక్స్ వ్యాప్తి పట్ల తీసుకోవాల్సిన

మిగతా 2లో..



## బీఆర్ఎస్ ఖేల్ ఖతం

- **అది గంగలో కలిసిన పార్టీ**
- **భారాసను విలీనం చేసుకున్నా ఏం ఉపయోగం లేదు**
- **బీజేపీకి ఎవరి మద్దతు అవసరం లేదు**
- **కేంద్రమంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ గంగలో కలిసిన పార్టీ అని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసుకున్నా, ఏం ఉపయోగం లేదని, అవినీతి, కుటుంబ పార్టీలకు బీజేపీ దూరంగా ఉంటుందని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు ఛీదరించుకుంటున్నారని బండి దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్‌తోనే మొదలైందని, బీఆర్ఎస్ త్వరలోనే కాంగ్రెస్‌లో విలీనం కాబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీపై కేంద్రమంత్రి బండి తీవ్ర విమర్శలు చేశారు. గులాబీ

మిగతా 2లో..

రాజకీయ మనుగడ కాపాడుకునేందుకు
## ప్రతిపక్షాల పాట్లు

- **అందుకే ప్రతీ విషయంపై లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయి**
- **విపక్షాలను చూస్తే జాలేస్తోంది : మంత్రి తుమ్మల**



**హైదరాబాద్(జనంసాక్షి):** రైతు రుణమాఫీ విషయంలో విపక్షాలు చేస్తోన్న విమర్శలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో గత నాలుగు రోజుల నుంచి ప్రతిపక్ష నేతలు అనేక విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియా సాక్షిగా రైతాంగాన్ని అసత్య ప్రచారాలతో ఆందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిపక్ష పార్టీలపై విరుచుకుపడ్డారు. తమ రాజకీయ మనుగడ కాపాడుకొనేందుకు పడుతున్న పాట్లు చూస్తే జాలేస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గత

మిగతా 2లో..

## రుణమాఫీపై రాహుల్,ఖర్గేకు కేటీఆర్ లేఖ



**పూర్తిస్థాయిలో అమలు చేయకుంటే కాంగ్రెస్‌పై పోరాడతామని వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన అబద్దాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఆ లేఖలో పొందుపరిచారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారు..

మిగతా 2లో..

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోంది

- **ఇప్పటివరకు రుణమాఫీ ద్వారా రూ.19 వేల కోట్లు జమ చేశాం**
- **మిగిలిన రూ.12 వేల కోట్లను త్వరలోనే జమ చేస్తాం.**
- **వివిధ కారణాలతో ఆగిన మొత్తాన్ని త్వరలోనే లబ్దిదారుల ఖాతాల్లో వేస్తాం**
- **అన్నదాతలు సహనాన్ని కోల్పోవద్దు.. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దు**
- **ఇచ్చిన హామీమేరకు జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశాం : మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్(జనంసాక్షి):** రుణమాఫీ ద్వారా రూ.19 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, వివిధ కారణాలతో ఆగిన మొత్తాన్ని త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాలలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా కాంగ్రెస్ సర్కార్ పని చేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రం అని గత పాలకుల్లా గొప్పలు చెప్పడం కాకుండా, ప్రాధాన్యతాపరంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల భారం ఉన్నా, ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ ద్వారా రూ. 19 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, వివిధ కారణాలతో ఆగిన మొత్తాన్ని త్వరలోనే జమ చేయనున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్లిచ్చామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పిందని, కానీ 50 శాతం కూడా నీళ్లివ్వలేదని సర్వే ద్వారా తేలిందని చెప్పారు. హనుమకొండ జిల్లా పరకాలలో పర్యటించిన మంత్రి, రూ.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు, రూ.11.75 కోట్లతో అమృత్ 2.0 మంచి నీటి సరఫరా పథకం పనులకు శంకుస్థాపన చేశారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటికే సుమారు రూ.19 వేల కోట్లు జమచేశాం. మిగిలిన రూ.12 వేల కోట్లను జమ

మిగతా 2లో..

# ఆర్య వైశ్యులకు అండగా ఉంటా

**: ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**ఆర్య వైశ్య భవన నిర్మాణానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేత**



**హైదరాబాద్(జనంసాక్షి):** ఆర్య వైశ్యులకు అండగా ఉంటానని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్రకో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.పురాన పూల్ ఆర్య వైశ్య భవనం నిర్మాణానికి తన వంతుగా చారిటబుల్ ట్రస్ట్ కి లక్ష రూపాయలు విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన తెలిపారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సదానంద గుప్త, యాద శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు






**వాసవి శ్రీ నిలయం లో , కలకత్తా అర్జికాల్ మెడికల్ కాలేజీలో ఆగస్ట్ 9 న వైద్యురాలు పై జరిగిన ఘోరమైన సంఘటన ను కండిస్తు. ప్రాణాలు పోసే డాక్టర్ ను ప్రాణాలు తీసిన రాక్షసత్వాన్ని . వేతిరేకిస్తు. సమాజం మారాలి, న్యాయం జరగాలి. సెక్యూరిటి భద్రత కల్పించాలని. కోరుకుంటూ. కుటుంబము నుండి. నుండే. మగపిల్లలకు కౌన్సిలింగ్, ఆడపిల్లలకు , దైర్యం, చెప్పాలని, నేరం వెనక ఎంత పెద్దవాళ్ళు ఉన్న శిక్ష కటినంగా పడేలా చూడాలని. మౌనిత దేవి నాథ్ కు , న్యాయం జరగాలని. వాసవి శ్రీ నిలయం లో కమిటీ అధ్యక్షులు. భరత్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు, నివాసులు పెద్ద ఎత్తున నినాదాలతో క్యాండిల్ ర్యాలీ చేస్తూ. మన వాసవి శ్రీ నిలయం లో మన పిల్లల భద్రత శక్తి కలిగిన పిల్ల లా పెంచాలని కోరడం జరిగింది.**

**- అలివేలు మంగ.**

## 'లేటరల్ ఎంట్రీ' నియమాకాలు సరికాదు

చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు/ డైరెక్టర్ల నియామకానికి యూపీఎస్సీ దరఖాస్తులను ఆహ్వానించిన వేళ రాహుల్ ఈమేరకు ట్వీట్ చేశారు."కేంద్ర శాఖల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా నియామకాలు చేపడుతూ.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడం లేదు. దీన్ని మెరుగుపరిచే బదులు.. లేటరల్ ఎంట్రీ ద్వారా వారిని ఆ పదవులకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.

# కోల్‌కతా హత్యాచార కేసును సుమోటోగా తీసుకున్న సుప్రీం

ఈ పరీక్షల అనంతరం కోర్టు అనుమతితో బ్రెయిన్ మ్యాపింగ్, లై డిటెక్టర్, నార్కో అనాలిసిస్ వంటి ఇతర పరీక్షలు సీబీఐ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. కాగా కోల్‌కతాలోని ఆర్జీ కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన తృణమూల్ కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది.పార్టీ నేతలే పరస్పరం తప్పు పట్టుకునే పరిస్థితి నెలకొంది. తాజాగా ఆ పార్టీ నేత సుఖేందు శేఖర్ రాయ్ ఈ కేసు విచారణలో సీబీఐ నిక్కచ్చిగా ఉండాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. కళాశాల మాజీ ప్రిన్సిపల్, పోలీస్ కమిషనర్‌ను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాలని కోరారు. వారు ఆత్మహత్య కథను తెరపైకి ఎందుకు తెచ్చారో తెలుసుకునేందుకు ఇది అవసరమని పేర్కొన్నారు. అసలు సెమినార్ హాల్ గోడను ఎందుకు కూల్చారని ప్రశ్నించారు. నిందితుడు అంత శక్తిమంతంగా అయ్యేందుకు ఎవరు కారణమని విమర్శించారు. పోలీసు జాగిలాలను రప్పించేందుకు మూడు రోజుల సమయం ఎందుకు పట్టిందని నిలదీశారు. ఇలాంటి వందల ప్రశ్నలే ప్రజలను మాట్లాడేటట్లు చేశాయన్నారు.ఈ పోస్టుపై అదే పార్టీకి చెందిన మరో నేత కునాల్ ఘోష్ ఎక్స్‌లోనే స్పందించారు. సుఖేందు శేఖర్ రాయ్ పోస్టును రీపోస్టు చేశారు. "నేను కూడా ఈ ఘటనలో న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నాను. సీపీ ఈ కేసు విషయంలో శక్తివంచన లేకుండా ప్రయత్నించారని తెలిశాక.. ఆయన విషయంలో వస్తున్న డిమాండ్లను వ్యతిరేకిస్తున్నాను. వ్యక్తిగతంగా సీపీ తన పనిచేశారు. దర్యాప్తు సానుకూల కోణంలో సాగుతోంది. మా సీనియర్ లీడర్ నుంచి ఇలాంటి పోస్టు దురదృష్టకరం" అని పేర్కొన్నారు.మరోవైపు పార్టీ నేత సుఖేందు శేఖర్ రాయ్‌కు పోలీసులు సమన్లు జారీ చేశారు. జాగిలాల విషయంలో ఆయన తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని వారు చెబుతున్నారు. ఇప్పటికే ఈ కేసుపై



మాట్లాడిన భాజాపా నేత లాకెట్ ఛటర్జీ, వైద్యులు కునాల్ సర్కార్, సుబర్ణో గోస్వామికి కూడా పోలీసులు నోటీసులు పంపారు.కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో నిందితుడు వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన కేసు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనలో ఎన్నో అనుమానాలు ప్రజల మదిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేసును సీబీఐ దర్యాప్తు చేపట్టింది. అదే సమయంలో ఆధారాలను చెరిపేసేందుకు అల్లరి మూకలు యత్నించడం, పోలీస్ కమిషనర్ హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టి పలు విషయాలను మీడియాకు చెప్పడం చర్చనీయాంశమైంది.

**అది ఆత్మహత్య కాదని ముందే చెప్పా:కోల్‌కతా వైద్యురాలి తల్లి**

కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రులు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సంఘటనలో చాలా మంది వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆ రోజు సంఘటనను గుర్తుతెచ్చుకొని బాధితురాలి తల్లి కన్నీటిపర్యంతమయ్యారు."మీ కూతురికి ఆరోగ్యం బాగలేదని శుక్రవారం ఉదయం 10:53 గంటలకు ఆసుపత్రి వాళ్లు ఫోన్ చేసి కాల్ కట్ చేశారు. తర్వాత ఫోన్ చేసి ఏం జరిగిందో చెప్పండి అని ప్రశ్నిస్తే.. ఆసుపత్రికి రమ్మన్నారు. మీ కూతురు ఆత్మహత్య చేసుకుందని అక్కడున్న ఓ అసిస్టెంట్ మాతో చెప్పింది. విషయం తెలిసిన వెంటనే మేము అక్కడకు వెళ్లాం. మమ్మల్ని హాలులోకి వెళ్లేందుకు అనుమతించలేదు. తీరా 3గంటలకు లోనికి పంపారు. నా కుమార్తెను చూసి కుంగిపోయా. కేవలం ఒక్క చిన్న వస్త్రం మాత్రమే తన శరీరంపై ఉంది. చేతులు విరిగిపోయాయి. కళ్లు, నోటి నుంచి రక్తం వస్తోంది. నా కూతురిని చూడగానే ఎవరో హత్య చేసినట్లు అనిపించింది. నా కుమార్తె ఆత్మహత్య చేసుకోలేదు ఎవరో చంపేశారు అని అక్కడున్న వారితో అప్పుడే చెప్పా. నా కూతురును డాక్టర్‌ను చేయడానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాం. చివరకి ఆమెను ఇలా హత్య చేశారు" అని ఆమె మీడియాతో తన బాధను పంచుకున్నారు.

**మమతా బెనర్జీపై విశ్వాసం పోయింది**

తమ కుమార్తె విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని, దీంతో సీఎం మమతా బెనర్జీపై విశ్వాసం పోయిందని బాధితురాలి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇంతకు ముందు బెంగాల్ ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసం ఉండేదని కానీ ఇప్పుడు లేదన్నారు. న్యాయం జరగాలని మమతా చెబుతోంది.. కానీ దాని కోసం ఆమె ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. తన కుమార్తె డైరీలోని ఒక పేజీని సీబీఐకి అందజేసినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేస్తామని మమతా బెనర్జీ చెప్పారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగస్టు 20న ఈ కేసును విచారించనుంది.

## వైద్యకళాశాలలకు ఎన్‌ఎంసీ మార్గదర్శకాలు

భద్రతకు తగిన విధానాన్ని రూపొందించాలని సూచించింది. ఈ రక్షణ చర్యలు.. ఓపీడీ, వార్డులు, క్యాజువాలిటీ, హాస్టల్స్, నివాస ప్రాంతాలు సహా అన్ని బహిరంగ ప్రదేశాల్లోనూ ఉండేలా చూడాలని తెలిపింది. వైద్యులు, సిబ్బంది కారిడార్లలో తిరిగే సమయంలోనూ భద్రత ఉండేలా తగినంత రక్షణ సిబ్బందిని ఏర్పాటుచేయాలని పేర్కొంది.కాగా కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ ఘటనకు నిరసనగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.దేశంలోని అన్ని రాష్ట్రాలలోని పోలీసు ఉన్నతాధికారులు ప్రతి రెండు గంటలకు మెయిల్, ఫ్యాక్స్ లేదా వాట్సాప్ ద్వారా కేంద్రానికి నివేదికలు పంపాలని హోంశాఖ ఆదేశించింది. వాటి ఆధారంగా పరిస్థితులను అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోంది

చేస్తాం. అన్నదాతలు సహనాన్ని కోల్పోవద్దు. ఇచ్చిన మాట నెరవేర్చేది ఇందిరమ్మ ప్రభుత్వం. ఏదైనా కారణాల వల్ల రైతులకు రుణమాఫీ అందకపోతే వారికి కూడా ఇస్తామని హామీ ఇస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశాం అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, 'కుడా' ఛైర్మన్ ఇనగాల వెంకట రామిరెడ్డి హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ భవనంలో నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతోనూ, ప్రజా ప్రతినిధులతోనూ మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## కఠోర శ్రమ ఉంటే ఏరంగాంలోనైనా రాణిస్తారు



**హైదరాబాద్(జనంసాక్షి):** రాజులు ఏ రంగంలో అడుగుపెట్టిన అక్కడ కచ్చితంగా రాణిస్తారని, అంత నిబద్ధతతో పనిచేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ రాష్ట్రంలో ఐదు లక్షల జనాభా క్షత్రియులు ఉన్నట్లు క్షత్రియ సేవా సమితి సభ్యులు సీఎంకు వివరించారు.అనంతరం క్షత్రియ భవనంతో పాటు క్షత్రియుల్లోని పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సీఎంను కోరారు. అలాగే తమకు రాజకీయాల్లోనూ అవకాశాలు కల్పించాలని కోరారు. దీనిపై సీఎం స్పందిస్తూ రాజ దర్పం ప్రదర్శించేలా అల్లూరి సీతారామరాజు పేరిట భవన నిర్మాణం చేపట్టాలని అందుకు ప్రభుత్వ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరని రేవంత్‌రెడ్డి అన్నారు.రాజకీయాల్లో కూడా అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. తొలుత పార్టీలో అవకాశం ఇస్తామన్న ఆయన, తర్వాత ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తామని మాట ఇస్తున్నట్లు చెప్పారు. విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని ముఖ్యమంత్రి తెలిపారు. వారి ద్వారా క్షత్రియులు తనను కలవొచ్చని పేర్కొన్నారు.మీడియా, సినిమా రంగాల్లో రాజులదే పై చేయి అని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. రెబల్ స్టార్ కృష్ణంరాజు, ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో పాటు బాహుబలితో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రభాస్ ను గుర్తు చేశారు. ప్రభాస్ లేకుండా బాహుబలి లేదని కితాబిచ్చారు. ఫ్యూచర్ సిటీలో రాజులు పెట్టుబడులు పెట్టాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ఒక ఫైటర్ అని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఆయన మాటిస్తే తప్పకుండా నిలబడతారని క్షత్రియ సమాజానికి తెలిపారు.

# రాజకీయ మనుగడ కాపాడుకునేందుకు ప్రతిపక్షాలపాట్లు

నాలుగు రోజుల నుంచి ప్రతిపక్ష నేతలు అనేక విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియా సాక్షిగా రైతాంగాన్ని అసత్య ప్రచారాలతో ఆందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.ఒకరేమో లక్ష మాఫీ చేయడానికే ఆపసోపాలు పడి, చివరికి సగం మందికి కూడా చెయ్యలేక రైతుల నమ్మకం కోల్పోయిన వారు, ఇంకొకరు తాము అధికారంలో ఉన్న ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇప్పటిదాకా రుణమాఫీ పథకం ఆలోచనే చెయ్యని వారు వీరిద్దరూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి పంటలోపే రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, ఇంకా ప్రక్రియ కొనసాగుతుండగానే ఎటూ పాలుపోక కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి ధ్వజమెత్తారు.బ్యాంకుల నుంచి అందిన ప్రతి ఖాతాదారునికి వారి అర్హతను బట్టి మాఫీ చేసే బాధ్యత తమ ప్రభుతానిదని స్పష్టం చేశారు. ఇప్పటికి కేవలం రూ.2 లక్షల వరకు కుటుంబ నిర్ధారణ జరిగిన ఖాతాదారులందరికీ పథకాన్ని వర్తింప చేశామని తుమ్మల వెల్లడించారు. అలాగే రూ.2 లక్షల లోపు మిగిలి ఉన్న ఖాతాలకు కుటుంబ నిర్ధారణ చేసి వారికి కూడా చెల్లిస్తామని మంత్రి తెలిపారు. బ్యాంకర్ల నుంచి వచ్చిన డేటాలో తప్పుగా వివరాలు ఉన్న రైతుల వివరాలను కూడా వారి వద్ద నుంచి సేకరిస్తున్నామన్నారు.రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయాల్సిందిగా బ్యాంకర్లను కోరినట్లు పేర్కొన్నారు. అందరికి సమాచారం కోసం గత ప్రభుత్వ నిర్వాకాలు, ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా రుణమాఫీ వివరాలు అందిస్తున్నామని తెలిపారు. కనీసం గత ప్రభుత్వ పెద్దలు తాము అధికారంలో ఉన్నప్పుడు అరకొరగా అమలు చేసిన రుణమాఫీతో ప్రయోజనం ఏ మేరకు జరిగిందో ఆత్మపరిశీలన చేసుకొని, ఇకనైనా హుందాగా ప్రవర్తించి ప్రజల్లో తమ స్థాయిని కాపాడుకుంటారని ఆశిస్తున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.31,000 కోట్లు నిధులు కేటాయించుకొని, గత ప్రభుత్వ పెద్దల నిర్వాకంతో చిన్నాభిన్నం చేసిన ఆర్థిక పరిస్థితుల్లోనూ ఆగస్టు 15లోపు రూ.18,000 కోట్లతో రూ.2 లక్షలలోపు రుణమాఫీ చేసిన ప్రభుత్వంతో సవాళ్లా అని ధ్వజమెత్తారు.

## జేఎంఎంలో అవమానం జరిగిందట!

మూడు మార్గాలున్నాయి. ఒకటి.. రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగడం, రెండోది.. సొంతంగా పార్టీ పెట్టడం, చివరగా.. ఎవరైనా తోడుగా నిలిస్తే వారితో కలిసి పనిచేయడం. ఇప్పటినుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు నా ముందు ఈ మూడు మార్గాలున్నాయి" అని చంపయీ సోరెన్ పేర్కొన్నారు.

చంపాయీ సోరెన్ ఎక్స్ ఖాతా నుంచి 'జేఎంఎం' మాయం..

రాంచీ: ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, ఝార్ఖండ్ ముక్తిమోర్చా నేత చంపాయీ సోరెన్ భాజపాతో చేతులు కలుపుతారనే ప్రచారం జోరందుకొంది.తాజాగా ఆయన తన ఎక్స్ (ట్విటర్) ఖాతా నుంచి జేఎంఎం పేరును తొలగించారు. దీంతో ఆయన పార్టీ మారడం ఖాయమే అనే అనుమానాలు మరింత బలపడ్డాయి. మరో వైపు ఆయన ఆరుగురు పార్టీ ఎమ్మెల్యేలతో ఆదివారం దిల్లీ చేరుకున్నారనే వార్తలు ఈ ఊహాగానాలకు ఊతమిస్తున్నాయి. ఏ సమయంలో అయినా ఆయన కాషాయ కండువా కప్పుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనావేస్తున్నాయి. అయితే, ఈ విషయంపై మీడియా ఆయనను ప్రశ్నించగా సొంత పని మీద దిల్లీకి వచ్చినట్లు పేర్కొన్నారు.చంపాయీతో ఉన్న ఎమ్మెల్యేలను పార్టీ సంప్రదించేందుకు ప్రయత్నించగా వారు అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన పలువురు భాజపా(ఃఏఖ) అగ్రనేతలతో టచ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తాజాగా ఆయన బెంగాల్ భాజపా నేత సువేందు అధికారి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో చర్చలు జరుపుతున్నట్లుగా సమాచారం. మరోవైపు ఈ ఊహాగానాలను శనివారం చంపాయీ సోరెన్ ఖండించారు. 'ప్రస్తుతం ఎలాంటి వదంతులు వ్యాప్తి చెందుతున్నాయో నాకు తెలియదు. కాబట్టి అవి నిజమో కాదో చెప్పలేను. నేను ఎక్కడున్నానో అక్కడే ఉన్నా. వాటి గురించి నాకేమీ తెలీదు" అని పేర్కొన్నారు.భూ కుంభకోణం కేసులో హేమంత్ సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జనవరి 31న అరెస్టు చేసింది. ఆ తర్వాత సోరెన్ కుటుంబానికి సన్నిహితుడిగా ఉన్న చంపాయీ సోరెన్‌ను ముఖ్యమంత్రిగా నియమించారు. అనంతరం హేమంత్‌కు ఝార్ఖండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అయితే, తనను సీఎం పదవి నుంచి తప్పించడంతో చంపయీ భాజపాలో చేరాలని నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. ఈ విషయంపై భాజపా ఎంపీ దీపక్ ప్రకాశ్ స్పందిస్తూ "ఓ మంచి వ్యక్తిని సీఎం కుర్చీ నుంచి దింపేశారు. ఇది ఆమోదయోగ్యం కాదు. ఆయన చేసిన తప్పు ఏంటి..?" అంటూ ప్రశ్నించడం చర్చనీయాంశంగా మారింది.

## ఝార్ఖండ్ ప్రజల మధ్య బీజేపీ చిచ్చు

చేశారు. రాష్ట్ర ప్రజల్లో చీలిక తెచ్చేందుకు భాజపా యత్నిస్తోందని, డబ్బుతో ఎమ్మెల్యేలకు గాలం వేసేందుకూ ఆ పార్టీ వెనుకాడబోదని ఆరోపించారు.ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీల్లో విషాన్ని వ్యాప్తి చేసి.. వారు పరస్పరం పోట్లాడుకునేలా.. అస్సాం, మహారాష్ట్ర, గుజరాత్‌ల నుంచి కొంతమందిని భాజపా ఇక్కడ దించింది. సమాజంలో విభజనలు తేవడమే కాదు.. కుటుంబాలు, పార్టీలనూ విచ్ఛిన్నం చేసే పనిలో పడింది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ఆ పార్టీకి అలవాటే. డబ్బు విషయమే వస్తే.. రాజకీయ నాయకులు పార్టీలు మారేందుకు ఎక్కువ సమయం పట్టదు" అని గోడ్డా జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీఎం హేమంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రతిపక్ష పార్టీ నిర్ణయిస్తుందని, ఎన్నికల సంఘం కాదని విమర్శించారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో భాజపా తుడిచిపెట్టుకుపోతుందన్నారు.మరోవైపు.. తనకు జేఎంఎంలో అవమానాలు జరిగాయంటూ చంపయీ సోరెన్ ఇప్పటికే ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నందునే ప్రత్యామ్నాయం కోసం చూడాల్సి వచ్చిందన్నారు. అయితే, భాజపాలో చేరికపై స్పష్టత ఇవ్వలేదు.

### అధికారాన్ని కాపాడుకునేందుకు వ్యవస్థలను నాశనం

ఢాకా(జనంసాక్షి): ప్రధానిగా ఉన్న సమయంలో అధికారాన్ని కాపాడుకునేందుకు షేక్ హసీనా అన్ని వ్యవస్థలను నాశనం చేశారని బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహమ్మద్ యూనస్ ఆరోపించారు.దేశం అనేక విధాలుగా గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకుపోయిన సమయంలో సారథ్య బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమన్నారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి విదేశీ దౌత్యవేత్తలను ఉద్దేశించి యూనస్ మాట్లాడినట్లు ఓ వార్తాసంస్థ తెలిపింది."అధికారంలో కొనసాగేందుకు షేక్ హసీనా నియంతృత్వ ధోరణిలో ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. న్యాయవ్యవస్థ విచ్ఛిన్నమైంది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారు. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయి. రాజకీయ ప్రోద్బలంలో బ్యాంకులను లూటీ చేశారు. అధికార దుర్వినియోగంతో ఖజానాను కొల్లగొట్టారు" అని యూనస్ ఆరోపించారు. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, పాలనా విభాగం, రక్షణ రంగం, మీడియాలో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. త్వరలోనే బంగ్లాదేశ్ సాధారణ స్థితికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు."అన్ని మతాలు, జాతుల భద్రతకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది"అని అన్నారు.

# కులగణన పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు

చేస్తామని స్పష్టం చేశారు.పాపన్న గౌడ్ పర్యాటక కేంద్రానికి రూ.4.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు.ఈ సర్దార్ పాపన్న 374వ జయంతి వేడుకలను పొన్నం అధ్యక్షతన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలతో పాటు గౌడ సంఘాల నేతలు సైతం రాష్ట్రవ్యాప్తంగా జయంతి ఉత్సవాల్లోసర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా ఆయన ధీర గాథను, జీవిత చరిత్రను నేతలు గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమంటూ స్మరించుకున్నారు. హనుమకొండ జిల్లా పరకాలలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. బడుగు బలహీన వర్గాలపై కొనసాగిన అణిచివేత దాడులకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడని కొనియాడారు. వేములవాడలో ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆ యోధుడి ఆలోచన విధానాన్ని యువత



కొనసాగించాలన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కేక్ కట్ చేశారు. సిద్దిపేట జిల్లా భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య నివాళులర్పించారు. తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు పాపన్న అంటూ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరం నడిబొడ్డున పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.హైదారాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సర్వాయి పాపన్నకు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణభవన్‌లో జరిగిన జయంతి ఉత్సవంలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రారంభించింది తమ ప్రభుత్వ హయాంలోనేనని పేర్కొన్నారు.సిద్దిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. బడుగులకు రాజ్యాధికారం కొరకు పాటుపడిన మహానుభావుడు పాపన్న గౌడ్ అని సిరిసిల్లలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్మరించుకున్నారు. ఏదో ఒక జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గౌడన్నలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బీఆర్ఎస్ ఖేల్ ఖతం

పార్టీ గంగలో కలిసిన పార్టీ అని ఆయన దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసుకున్నా, ఏం ఉపయోగం లేదని తెలిపారు. అవినీతి, కుటుంబ పార్టీలకు బీజేపీ దూరంగా ఉంటుందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్‌తోనే మొదలైందని, బీఆర్ఎస్ త్వరలోనే కాంగ్రెస్‌లో విలీనం కాబోతుందన్నారు. అందుకే కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని వ్యాఖ్యానించారు.బీజేపీకి ఎవరి మద్దతు అవసరం లేదని, ప్రజల మద్దతు ఉంటే చాలని బండి సంజయ్ తెలిపారు. 6 గ్యారెంటీలను పక్కదోవ పట్టించడానికే విలీన ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీపై రైతులు ఆందోళనలో ఉన్నారని, రైతులకు బ్యాంకుల నుంచి ఎన్‌వోసీలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీజేపీ కొట్లాడుతుందని బండి సంజయ్ స్పష్టం చేశారు.నూతన భవనం ప్రారంభం : హైదరాబాద్ సుల్తాన్ బజార్?లో నూతనంగా ఏర్పాటు చేసిన ది యంగ్ మేన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ భవనాన్ని, స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. 150 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ, అనేక మంది మహనీయుల మార్గదర్శకంలో కొనసాగడం అభినందనీయమని బండి సంజయ్ అన్నారు. శ్యామ్ జీ నేతృత్వంలో ఈ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. లక్ష్యం లేకుండా ఏ సంస్థ ముందుకు సాగదని, ఈ సంస్థకు మహోన్నత లక్ష్యం ఉందని వెల్లడించారు.క్లినిక్, లైబ్రరీ, సమావేశం మందిరం, శిక్షణ సేవా కార్యక్రమాల కోసం ఈ కేంద్రం ఉపయోగపడుతుందని బండి సంజయ్ తెలిపారు. గొప్ప వ్యక్తుల చరిత్రను గెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు భారత దేశంపై కుట్రలు చేస్తున్నాయని, దీన్ని ప్రధాని మోదీ సమర్థవంతంగా తిప్పికొడుతున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో భారతీయులపై దాడులపై మాట్లాడుతున్న వారు, మొదట భవిష్యత్‌లో భారత్‌లో ఇలాంటి ఘటనలు ఏర్పడితే ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలని కోరారు. హిందు ధర్మం పరిరక్షణ కోసం ముందుకు రావాలని, గోహత్యలు, లవ్ జిహాదీలను నియంత్రించడం కోసం ఇలాంటి కేంద్రాలలో సమావేశాలు నిర్వహించాలని బండి సంజయ్ కోరారు.

### రుణమాఫీపై రాహుల్,ఖర్గేకు కేటీఆర్ లేఖ

కానీ ఈ ప్రభుత్వం అనేక షరతులు పెట్టి 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని తన లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరపున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు."గౌరవనీయులైన రాహుల్ గాంధీ గారు, మల్లికార్జున ఖర్గే గారికి..మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్వాకం వలన దగా పడిన లక్షలాది మంది తెలంగాణ రైతుల తరపున మీకు ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలతో ముఖ్యంగా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్న రైతు రుణమాఫీ మోసం వలన లక్షలాదిమంది రైతులు తీవ్రమైన ఆవేదనలో ఉన్నారన్నారు

### ఆఫ్రికాలో శరవేగంగా పెరుగుతున్న ఎంపాక్స్

జాగ్రత్త చర్యల సంసిద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆఫ్రికా దేశాల్లో ఈ ఏడాది మంకీపాక్స్ వైరస్ సోకిన రోగుల సంఖ్య 18,737కు చేరింది. ఒక్క వారంలోనే 1200 కేసులు నమోదైనట్లు ఆఫ్రికా సమాఖ్య ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రాణాంతకమైన క్లేడ్ 1 వేరియంట్‌తోపాటు అన్ని రకాల వైరస్‌లతో కలిపి ఈ గణాంకాలు విడుదల చేసినట్లు పేర్కొంది. మొత్తంగా 541 మరణాలు సంభవించాయి. ఆఫ్రికా ఖండంలో 96శాతం కేసులు, మరణాలు కాంగోలోనే నమోదవుతుండగా ఈ ఒక్క వారంలో 222 కేసులు నిర్ధరణ కాగా 24 మంది మృత్యువాత పడ్డారు. 12 ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ కేసుల్ని గుర్తించగా మరణాలరేటు 2.89శాతంగా ఉంది.కాంగో సరిహద్దు దేశం బురుండిలో ఈ వారంలో 39 కేసులు నిర్ధరణ అయ్యాయి. ఆఫ్రికా వెలుపల పాకిస్థాన్, స్వీడన్‌లో మంకీపాక్స్ కేసులు వెలుగుచూశాయి. మంకీపాక్స్ వైరస్ విజృంభణ వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ చిఊూ ఇప్పటికే అంతర్జాతీయ ఆందోళనతో కూడిన అత్యవసర స్థితిని ప్రకటించింది. విపత్తుపై అత్యవసర కమిటీని ఏర్పాటు చేసింది. త్వరలో ఆ కమిటీ తొలి దశ సిఫార్సుల్ని ప్రచురిస్తామని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. ఎన్‌జీవోలతో కలిసి టీకా ఉత్పత్తిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చింది.జింబాబ్వేలో సమావేశమైన దక్షిణాఫ్రికా డెవలప్‌మెంట్ సొసైటీ దేశాలు కోరలు చాస్తున్న ఎంపాక్స్ వైరస్‌పై చర్చించారు. చిఊూతో పాటు పలు దేశాల వ్యాధి నియంత్రణ సంస్థలు, అంతర్జాతీయ భాగస్వాములు మంకీపాక్స్ నివారణకు కృషి చేయాలని అభ్యర్థించారు. ప్రభావిత దేశాలకు సంఘీభావం, మద్దతును ప్రకటించారు. మంకీపాక్స్ అంటువ్యాధి ప్రబలుతున్న సమయంలో ఆఫ్రికాతో ఎగుమతి, దిగుమతులు జరిపే వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి పరిస్థితులు విషమించకున్నా వ్యాధి వ్యాప్తి గురించి భయపడుతున్నట్లు చెబుతున్నారు. ప్రపంచ దేశాలు వాణిజ్య నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. భారత్‌లో ప్రస్తుతానికి ఎంపాక్స్ కేసులు వెలుగుచూడలేదు.

# మైనారిటీ గురుకులాల గోస

- నామ్‌కే వాస్తే ఆర్ఎల్‌సీలు
- నిర్లక్ష్యపు నీడలో గురుకులాలు
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సిబ్బంది
- తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వని టీచర్లు
- బూజు పట్టిన, పురుగులున్న ఆహారం
- నీళ్ల లాంటి పాలు





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 18 (జనంసాక్షి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మైనారిటీ గురుకులాలు హరిగోస పడుతున్నాయి. బిఆర్ఎస్ సర్కార్ హయాంలో భయం భక్తితో ఉన్న గురుకులాల సిబ్బంది ఇప్పుడు భయాన్ని వీడి ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు. దానికి ప్రధాన కారణం అధికారుల అజమాయిషీ లేకపోవడం.. స్థానిక యంఎల్ఎ లు గురు కులాలను సందర్శించకపోవడం అని స్పష్టంగా కనపడుతుంది. గురుకుల్లాలోని సిబ్బంది పిల్లలను మానసికంగా వేధిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కనీస సౌకర్యాల లేమితో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హాల్ లాంటి గదిలో మంచాలను కుక్కి కుక్కి వేస్తున్నారు. దాంతో అనేక మంది పిల్లలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయి. వెంటిలేషన్ లేని గదుల్లో పిల్లలను పడుకో పెట్టడం వల్ల నిరంతరం దగ్గుతో బాధ పడుతున్నారు. బాత్రూంలు పరిశుభ్రంగా ఉండటం లేదు. ఉప్మా రవ్వలో పురుగులు వస్తున్నాయి. వండే ఆహారం నాసిరకంగా ఉంటుంది. నీళ్ల లాంటి సాంబర్ పిల్లలకు వడ్డిస్తున్నారు. పౌష్టికాహారం అందాల్సిన చోట అందుకుండ పోతుంది. సానిటరి ప్యాడ్స్ విషయంలో పరిశుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు చెప్పడం లేదు. అనేక మంది పిల్లలకు వంటి నిండా దద్దుర్లు , గజ్జి, తామర ఉంటుంది. కొన్ని చోట్ల నర్సులదే పెత్తనంగా ఉంది. రోగం ముదిరే వరకు నిర్లక్ష్యం చేస్తున్నారు. పిల్లలు తల్లి తండ్రులకు ఫిర్యాదు చేస్తే వారిని వేధిస్తున్నారు. ఫ్యాన్లు ఓ చోట పడకలు మరో చోట ఉంటున్నాయి. వాటి వల్ల పిల్లలకు రాత్రంత ఉక్కపోతతో డిహైడ్రేడ్ అవుతున్నారు. దాని కారణంగా మూత్ర సమస్యలు , ఇన్ఫెక్షన్ , మూత్ర పిండాల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సాయంత్రం ఆరు గంటలకే డిన్నర్ ముగించడంతో పిల్లలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. పదిహేను , పదహారు సంవత్సరాల లోపు పిల్లలు ఆటలాడే వయస్సు కాబట్టి ఆరు గంటలకు తిన్న తర్వాత మళ్లీ ఆకలవుతుంది. ఖాళీ కడుపుతో ఆకలి దహించి వేస్తుండటంతో పిల్లలు రాత్రంత నిద్ర లేస్తూ మధ్య మధ్యలో నీళ్లతో పొట్ట నింపుకుంటున్నారు. ఉదయం లేచే సమయంలో నీరస పడిపోయి ఉంటున్నారు. ఓ వైపు నీరసం , మరో వైపు నిద్రలేమితో క్లాస్ రూమ్ లో నిద్ర పోతున్నారు. అనేక మంది పిల్లలు చదువు మీద ధ్యాస పెట్టలేకపోతున్నారు. గురుకులాల పరిసర ప్రాంతాలన్ని అపరిశుభ్ర వాతవరణంలో ఉంటున్నాయి. వాటి ద్వారా దోమల వ్యాప్తి విపరీతంగా ఉంది. గురుకులాల సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో విఫలం చెందుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉంటుంది. ఓ వైపు డెంగ్యూ మహమ్మారి ప్రాణాలు బలిగొంటున్న వార్తలు వింటున్నారు , చూస్తున్నారు అయినా కాని వాటిని చూసి గుణపాఠం నేర్చుకోవడం లేదు. వంటల పై ప్రిన్సిపల్స్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. కనీసం ఫిర్యాదు తీసుకోవడానికి ప్రిన్సిపాల్స్ కి సమయం ఉండటం లేదు. సిసి కెమెరా లేని గదుల్లో కూర్చోని ముచ్చట్లు పెట్టడం , రీల్స్ చూడటం, ఫోన్ కాల్స్ , వీడియో కాల్స్ మాట్లాడుతూ కాలక్షేపం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో చదివే పిల్లలను వారి బానిసల్లాగా భావిస్తున్నారు. విద్యార్ధి సంఘాలను , మీడియాను అనుమతించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు.

### ఆర్ఎల్సీలపై చర్యలు తీసుకోవాలి

రెండు జిల్లాలకు ఇద్దరు ఆర్ఎల్సీ లున్నారు. ఎన్నడు విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు. జీతాల పై , కమీషన్ల పై ఉన్న శ్రద్ధ పిల్లల భవిష్యత్తు పై లేకుండా పోయింది. పప్పు , ఉప్పు , పంచదార , సబ్బులు , నూనె , బియ్యం , చివరికి స్నాక్స్ వరకు ఇలా అన్ని రకాలు ఆర్ఎల్సి ల ఇండ్లకు చేరిన తర్వాతనే పిల్లలకు చేరుతాయనే ఆరోపణలున్నాయి. పిల్లలకు చెందాల్సిన వాటిని ఆర్ఎల్సి లు , ప్రిన్సిపాల్స్ సగం బుక్కుతున్నారనే ఆరోపణలున్నాయి. ఏదైనా ఒక గురుకులం పై ఫిర్యాదు వస్తే ఆర్ఎల్ సి ఆకస్మిక తనిఖీ చేయాలి. అలా కాకుండా మీ గురుకులం పై ఫిర్యాదు వచ్చిందని ముందుగానే సమాచారం ఇచ్చి గురుకులం విజిట్ కి వస్తున్నట్లు చెప్పి మంచిగా చికెన్ భోజనం , స్నాక్స్ తిని అంతా బాగుందని రాసుకొని వెళుతున్నారు. ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి గురుకులాలను భ్రష్టు పట్టించారు. గురుకులాలకు వేలాది మంది తల్లి తండ్రులు వస్తుంటారు. ప్రభుత్వ వ్యతిరేకత అయినా సమర్ధత అయినా అక్కడే మూట గట్టుకుంటుంది. విజిటింగ్ పేరుతో పర్సనల్ పనుల మీద తిరుగుతున్నారు. తమ పర్సనల్ పనుల మీద తిరిగిన వాహనానికి అయిన ఖర్చులను ప్రభుత్వం నుంచి వసూలు చేస్తున్నారు. ఆర్ఎల్ సి లపై విచారణ జరిపి వారి అవినీతిని బయటికి లాగి సస్పెండ్ లేదా విధుల్లో నుంచి తొలగిస్తే మిగతా సిబ్బంది సెట్ అయ్యే అవకాశం లేకపోలేదు.

## ఇందిరమ్మ ప్రభుత్వం పథకాల అమలుకు కృషి

- వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 18(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలో రూ.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు, రూ.11.74 కోట్లతో అమృత్ 2.0 పథకానికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా పరకాలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా ప్రావీణ్య, తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి మంత్రికు ఘనంగా స్వాగతం పలికారు. మున్సిపాలిటీ ఆవరణలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు, కొనాయిమాకుల ప్రాజెక్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, గ్రీన్ ఫీల్డ్ హై వే తదితర అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో టెక్స్‌టైల్ పార్క్‌తో పాటు అభివృద్ధి అంశాలపై సమీక్షించినట్లు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ను దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి, రూపు రేఖలు మారనున్నాయని అన్నారు. ఇటీవల కొరియా పర్యటనకు వెళ్ళిన ముఖ్యమంత్రి టెక్స్‌టైల్ పార్క్‌కు సంబంధించి పెద్ద కంపెనీలతో చర్చలు జరిపారని, ఆయా సంస్థల ప్రతిని ధులు కొద్ది రోజుల్లో ఇక్కడ పర్యటించి టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలు స్థాపించడానికి సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వరంగల్, హనుమకొండ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి భూ సేకరణ జరుగుతుం దని పేర్కొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం విలువైన భూములు అనేది వాస్తవమని, ప్రజలకు, రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా పరిహారం అందిస్తామన్నారు. హైవే కోసం భూములు ఇస్తున్న రైతులకు 40 శాతం వరకు పరిహారం అందించినట్లు పేర్కొన్నారు. మిగతా పరిహారాన్ని అందించేందుకు స్థానిక శాసనసభ్యులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి రాబోయే కొద్ది రోజుల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం కావాల్సిన మొత్తం ఏరియాను కేంద్ర ప్రభుత్వానికి, ఎన్.హెచ్ కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేయనున్నట్లు తెలిపారు. వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుందన్నారు.

## మెడికల్ కాలేజీల్లో మహిళా డాక్టర్లు, సిబ్బందికి భద్రతా కల్పించాలి

- డాక్టర్ల సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు



**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** కలకత్తా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం-హత్యకు నిరసనగా నిర్వహిస్తున్న డాక్టర్ల సమ్మెకు పూర్తి మద్ధతిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈ కేసును ఆత్మహత్యగా చిత్రీకరించి ఘటనకు పాల్పడిన నిందితులను కాపాడడానికి, ఆనవాళ్ళు లేకుండా చేయడానికి పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేయకుండా, సాక్ష్యాలను రూపుమాపేందుకు పూనుకుంటున్నదని, న్యాయం కోసం ఆందోళన చేస్తున్న వారిపైన, ఆసుపత్రిపైన టీఎంసీ గూండాలు దాడులకు పాల్పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. కేసుకు సంబంధమున్న నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని, తెలంగాణ రాష్ట్రంతో పాటు, దేశవ్యాపితంగా అన్ని మెడికల్ కాలేజీల్లో, ఆసుపత్రుల్లో మహిళా డాక్టర్లు, నర్సులు, ఇతర మహిళా స్టాఫ్‌కు భద్రతా కల్పించాలని డిమాండ్ చేశారు.

## బిసీ గురుకుల కాలేజీలో బీసీ యానిమేషన్ కోర్సులో చేరేందుకు గడువు పెంపు

- 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఇంటర్ పూర్తి చేసిన వారు అర్హులు
- ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ కాలేజీ లో చేరేందుకు దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 24 వ తేదీ వరకు పెంచినట్టు ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. వరుసగా వచ్చిన సెలవుల కారణంగా విద్యార్థుల వినతి మేరకు దరఖాస్తు చేసుకునే గడువు పెంచామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వెబ్ సైట్ **https://mjptbcwreis.telangana.gov.in** లో పూర్తి వివరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బీఏ (యానిమేషన్, వీఎఫ్ఎక్స్) కోర్సులో ప్రవేశం పొందడానికి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9032644463, 9063242329 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## విద్యుద్ఘాతంతో యువరైతు మృతి





**దస్తూరాబాద్ ఆగస్టు 18 (జనంసాక్షి):** వ్యవసాయ పనులు చేస్తూ విద్యుత్ షాక్ గురై యువ రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని ఎర్రగుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఇన్చార్జి ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రగుంట గ్రామానికి చెందిన అజ్మీరా రాజేష్ (31) తన వ్యవసాయ పొలంలో బుష్ కట్టర్ తో పని చేస్తుండగా తెగిపడిన విద్యుత్ వైర్ ని రాజేష్ గమనించక తన పని తను చేస్తుండగా వైర్ తగిలి షాక్ తో అక్కడికక్కడే కుప్పకూలీ పోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి విద్యుత్ ని నిలిపి వేసి దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించుకుని పోలీసులకు సమాచారం అందించారాని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతుదేహాన్ని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామని పేర్కొన్నారు..

# వైద్యులకు రక్షణ కరువైంది

- ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు పి.రమణ
- మంచిర్యాల లో వైద్యుల ర్యాలీ!







**మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి) :** ప్రాణాలను కాపాడే వైద్యుల ప్రాణాలకే నేడు రక్షణ లేకుండా పోతున్నదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూజారి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ కతా లో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్య జరిగిన సంఘటనను నిరసిస్తూ జిల్లా కేంద్రం లో బెల్లంపల్లి చౌరస్తా నుంచి ఐబీ చౌరస్తా వరకు వైద్యులు శనివారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రభుత్వ వైద్యులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటుఆస్పత్రులు బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ...నేడు వైద్యులపై దాడులు పెరుగుతున్నాయని వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ కతా ఘటనకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య నిపుణులు, కుమారస్వామి, చేతన్,అబ్బూరి శ్రీనివాస్, బి.వి.రఘునందన్ నల్మాస్ శ్రీదేవి,జానపాటి శరత్ బాబు,స్వరూప, అన్నపూర్ణ, లక్ష్మీనారాయణ, ఆర్.కీర్తి,యెగ్గేన శ్రీనివాస్, వి. రాంబాబు, ఎం. ఆగుమంచిరాణి, నవీన్ సిరికొండ, బి. సుమన్ కుమార్, ఎల్. శ్రీధర్ బాబు, బి. రవీంద్ర ప్రసాద్, కె. త్రినాథ రావు,నూతన్. టి.శ్రీలత, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బద్రి నారాయణ, ఎం. సోల్మన్ రాజు, జి.వి.ఎం.ఎస్. చంద్ర, సమత. బి. రాజేందర్ , రాధిక, సురేష్ కుమార్. సంతోష్, బి. ప్రవీణ్, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామ విక్టరీ షోటోకాన్ విద్యార్థులకు స్వర్ణ, రజత పథకాలు



**జనగామ ప్రతినిధి (జనంసాక్షి):** యాదాద్రిభువనగి జిల్లా లో టైగర్స్ కుంగ్ ఫూ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారు. అండర్ 12 సంవత్సరాల కటాస్ విభాగంలో నిక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం సాధించగా, అండర్ 14 సంవత్సరాల బ్రౌన్ బెల్ట్ కటాస్ విభాగంలో అక్షిత్ మణివర్ధన్ సిల్వర్ మెడల్, అండర్ 14 సంవత్సరాల ఆరంజ్ బెల్ట్ విభాగంలో లోహిత్ సిల్వర్ మెడల్ గెలుపొందగా, మనస్విన్ బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. పథకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు టైగర్ కుంపు అకాడమీ చీఫ్ మాస్టర్ శివకోటి,వీరాచారి మాస్టర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనివాస్, విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున గౌడ్, మాస్టర్ కంటేష్, మాస్టర్ బాబురావు తదితరులు అభినందించారు.



## 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ గుంజెడు ఆలయ ఈవో

**కొత్తగూడ, ఆగస్టు 18 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుంజేడు గ్రామం లో వెలిసిన ముసలమ్మ ఆలయంలో ఆదివారం ఏసీబీ దాడులు నిర్వహించారు.ఆలయ ఈవో బిక్షమాచారి ఇటీవల నూతన టెండర్ విధానం ద్వారా పూజ సామాన్ టెండర్ దక్కించుకున్న నల్లపు సాంబయ్య అనే వ్యాపారి నుండి 20 వేలు లంచం అడగడంతో విసిగిపోయిన సదరు వ్యాపారి ఏ సి బి ని ఆశ్రయించడంతో పథకం ప్రకారం ఆలయంలో ఈ వో బిక్షమాచారి పై దాడులు నిర్వహించడంతో అడ్డంగా దొరికిపోవడం జరిగింది.ఈ ఓ ఇంటిపై శోధాలు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం.

## కల్లేడ ఆర్‌డీఎఫ్‌కు త్రిపుర గవర్నర్ రాక

**పర్వతగిరి, ఆగస్టు 18 (జనం సాక్షి) :** కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్చుత పాయి జూనియర్ కళాశాలలో 21న అచ్యుతపాయి ఉపాధ్యాయుల నివాస సముదాయాన్ని ప్రారంభించేందుకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి రానున్నారు. ఈ కార్యాక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఈఆర్ నాగరాజు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, అనంత పాయి, ఆర్‌డీఎఫ్ సెక్రటరీ అడ్డాల వెంకట కిరణ్ పాల్గొననున్నారు. వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించనున్నారని కళాశాల ప్రిన్సిపల్ అడేపు జనార్దన్ తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం

- మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 18(జనంసాక్షి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తొ కలసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని, " నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు - జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ " అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని ఒక మామూలు మనిషి తన కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదురించాలని ఉద్దేశంతోనే తనతో ఎలాంటి సైన్యం లేకున్నా ఆస్తి అంతస్తులు లేకున్నా అప్పటి ప్రభువులు అధిక పన్నులు వసూలు చేస్తుంటే వారిని ఎదిరించి దాదాపు అనేక కోటలను తన ఆధీనంలోకి తెచ్చుకొని ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రాజులు రాజ్యాలు అంతరించిన అనంతరం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని నేటికీ ప్రజలకు సమస్యలు ఎదురైతే స్థానిక అధికారులకు తెలియజేయాలని లేదా రాజ్యాంగబద్ధంగా ప్రజలు అధికారులను ప్రశ్నించవచ్చని తెలిపారు. స్థానిక గౌడన్న సమస్యలను తమ పరిధిలో ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలు మంత్రి అందచేశారు. అనంతరం కలెక్టర్ కు మంత్రి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సి ఈ ఓ సంపత్ రావు, ఎక్సైజ్ సిఐ సుధీర్ కుమార్, బిసి కులస్థులు, బిసి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన నిశ్శబ్దం!

ఎలా చూయించను నీకు
నాకోసం నువ్వు ఎవరివో....!
ఎలా చూయించను నీకు
నాకోసం నువ్వు ఎవరివో...!
నువ్వు లేకపోతే నేనులేను
నా హృదయస్పందన నీవు
నా జీవితపు సంగీతానివి
నేను నీ దాసుడిని....!
నువ్వే నా జీవితానికి వెలుగువి / ఉదయం/
సంధ్యవి...!
ఎటు వెళ్ళను ఎక్కడ వెతకను..?
అంతటా నువ్వే... సర్వం నువ్వే
సమస్తం నువ్వే...!
కలలో నువ్వే ఇలలో నువ్వే
నా ఆనందం నా విషాదం అన్నీ నువ్వే...!
ఎటు వెళ్లినా ఎక్కడ చూసినా అంతటా
నువ్వే...!
నాలో ఆవహించిన "స్మశాన నిశ్శబ్దానికి"
ప్రతీకవు నువ్వు...!

**డాక్టర్ మహమ్మద్ హసన్**
**సెల్ :9908059234**

అనుబంధాల లోగిళ్ళల్లో
ఆత్మీయత ను ఒలకబోస్తూ
సోదరత్వనికి ప్రతీక
జీవన మాజీలిలో సురక్ష
ఒక రక్ష అమ్మ లో సగం
నన్నాలో సగం
అన్నగా అనురాగాన్ని పంచి
మేనమామగా
పుట్టువెంట్రకలు,ఓల్లెలు
అక్కచెల్లెళ్ల గమనం లో
నిరంతరం సాగుతుంది
చేతికి కట్టె రక్ష
నాడి స్పందన
ప్రతి క్షణం అనూరాగలు పలికే
తియ్యని బంధం
రక్ష బంధనం

**ఉమాశేషారావు**
**9440408080**

# ఆ జైలు గోడల నడుమ 353 రాఖీలు!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

**బహ్నానానే భాయి కె కలాయిపే ప్యార్ బాందా హై!రేషం కి డోరిసే...ప్యార్కే సాత్ సారా సంసార్ బాందా హై! ఎస్ అదే రాఖీ! అన్న క్షేమాన్ని, రక్షణ ను కోరుతూ ఒక సోదరి, సోదరుడికి చేతికి కట్టేదే పవిత్రమైనదే రాఖీ! అది రాను రాను ఫ్రెండ్షిప్ బాండ్ కూడ అయ్యింది. రాఖీ ఒక ఆత్మీయ, ప్రేమ, సోదరి, సోదరుల పరస్పర రక్షణకు ఒక పవిత్రమైన బంధం!**

రాఖీకి రాజ్యాల యుద్ధాలను ఆపే, శత్రుత్వలను చెరిపేసిన పవర్,చరిత్ర ఉన్నది. రాఖీ తో నాకు చిన్నప్పటి నుంచి అనుబంధం ఎక్కువ, ఈ రోజు నేను సిక్టీ ప్లస్ లో ఉన్నా నాకు రాఖీ పండుగ నాడు, దశబ్దాలుగా రాఖీ కడుతున్న వారు రాఖీలు కడుతుంటారు. కొన్ని పోస్ట్ లోనూ వస్తుంటాయి. ఎస్ నేను కమ్యూనిస్ట్ పార్టీ లో ఉన్నపుడు, సింగరేణి కార్మికుడి గా పని చేస్తున్న సందర్భంగా,ఒక కేసులో జైలు జీవితం అనుభవిస్తున్న సందర్భంగా అంటే 1980 దశకంలో వరంగల్ లో ఉన్నపుడు ఒక రాఖీ పండుగ నాడు పోస్టులో ఒక వారం పాటు వచ్చిన రాఖీలు 353 వాటిని పంపిన నా అక్కా, చెల్లెళ్ళు దాదాపు 500 మంది ఉంటారు. మొత్తం పండుగకు ముందు వారం నుంచే అవి వస్తున్నాయి. అయితే వాటిని జైలు సూపరింటెండెంట్ నాకు ఇవ్వలేదు. పండుగనాడు నన్ను తన ఛాంబర్ కు పిలిచి తన టేబుల్ మీద కుప్పగా పరిచి ఉన్న రాఖిలను చూయిస్తూ ఇవన్నీ నీకే వచ్చాయి అన్నాడు, ఈ రోజు నేరుగా నీకు రాఖీ కట్టడానికి 15 నుంచి ఇరవై మంది ములాఖాత్ అడుగుతున్నారు. వెంటనే పంపించండి, అంటూ ములాఖాత్ కూడ ఇప్పించాడు. ఇంత ప్రేమ నీకు పంచుతున్నారు.



ఋణం కూడ ఎక్కువే తీర్చుకోవాల్సి వస్తుంది, నా మందమర్రి ఆడపడుచులందరికి పాదాభివందనం అనుకున్నాను. కొందరికి పేరు, పేరున కృతజ్ఞతాపూర్వక జవాబు తో కార్డులు కూడ రాసాను. ఆ రోజు నా జీవితం లో అద్భుతమైన రోజు, నేను నా జీవితం ధన్యమైన రోజుగా భావిస్తాను. మనిషి జీవితం లో ఇంతకన్నా మించిన రోజు మరోటి ఉంటుందా!ఇవే ప్రేమలు, ఆశీర్వాదాలు,నన్ను చాలా, చాలా ఊహకు అందని కష్టాలనుంచి, ఆరోగ్య సమస్యల నుంచి కాపాడాయి, కాపాడుతున్నాయి, అనుకుంటూ ఉంటాను. నా మనసంతా, నా ఆరాటం, నా హృదయం అంతా మందమర్రి సహా కోల్ బెల్ట్ చుట్టు పక్క ప్రాంతాల్లోనే ఉంటుంది. నన్ను కడుపులో పెట్టుకుని కాపాడిన, ఆ కంటి రెప్పల ను నేను ఎలా మర్చి పొగలను. నాకు ఏ అతిపెద్ద ప్రోటోకాల్ లు లేకపోవచ్చు, రాకపోవచ్చు, కాని నా ప్రోటోకల్, నా గౌరవం అంతా నా నల్ల నేల ఆడపడుచులు, అమ్మలక్కలు, అన్న దమ్ములు పంచిన ప్రేమే!అందుకే నా ఈ చిరు రాఖీ పండుగ అనుభవాలను పంచుకోడానికి, ఈ వ్యాసం అందిస్తున్నాను!రాఖీ బలం, బలగం కా, ఏక్ సచ్!ఒక నిజం! ఆ జైలు గోడల నడుమ కు పోస్ట్ ద్వారా వచ్చి చేరిన ఆ ఆడపడుచుల ప్రేమ, ఆశీర్వాదాల రూపంలో చేరిన రాఖీల మహత్య ఫలితమే, ఇప్పటి నా జీవితం!అదే మా కుల, మతాలకు అతీతమైన నల్ల నేల ప్రభావం!అభిహమ్ జిందాహై!అందుకే రాస్తున్నాను, మాట్లాడుతున్నాను! బతికి ఉన్నంత వరకు నా రాసుడు, పిడితుల వైపు నిలబడి మాట్లాడుడు ఆగదు!ఆపిన నాడు నేను చచ్చినోని కింద లెక్క.



## కలర్ కన్న క్యారెక్టర్ మిన్న..?

కలర్ ముఖ్యమే...కాదనలేం...
కానీ నింగిలో గర్వంగా
ఎగిరే ఆ త్రివర్ణ పతాకాన్ని...
పంచరంగుల ఆ రామచిలుకను...
ఏడురంగుల ఆ ఇంద్రధనుస్సును...

రవివర్మ వేసిన ఆ సప్త వర్ణచిత్రాన్ని...
బాపు గీచిన ఆ అందమైన బొమ్మను...
పురివిప్పి నాట్యమాడే ఆ మయూరిని...
తెలుగు వారి ఆడపడుచు
ఎంకిని...ఆ
ఎంకి కొప్పులోని ముద్దబంతి
పువ్వును...

పొడిచే మందారమంటి
ఎర్రని ఆ తొలి పొద్దును...
అమరశిల్పి జక్కన్న
చెక్కిన ఆ సుందర శిల్పాన్ని...
ఎన్నిసార్లు చూసినా ఎంతచూసినా
తీరదు...తీరదు...తనివి తీరదు...

వాటి అందం...రమణీయం... ...
కమనీయం...అనిర్వచనీయం...
వాటి సౌందర్యం....అద్భుతం...
మహా అద్భుతం...మనోహరం...

కానీ మనం ధరించే మన
దుస్తుల్లో "కలర్ కన్న కంఫర్ట్ "మిన్న...
మనం అలంకరించుకున్న మన
ముఖాల్లో "కలర్ కన్న క్యారెక్టర్ "మిన్న...

**"కవిరత్న"**
**"సహస్రకవి"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్, హైదరాబాద్**

# నిరంతర సాహితీ పరిశోధనా కృషీవలుడు


**'శంకరమంచి' అనే పేరును వినగానే మనకు స్ఫురించేది 'అమరావతి కథలు' సత్యం, ఆ సత్యం అద్భుతమైన కథా సామ్రాట్టులు. మన ఈ శంకరమంచి (శ్యాంప్రసాద్) నిరంతర పరిశోధనా ప్రవణుడు, సాహితీ పరిశోధనా కృషీవలుడు, శ్యామ్ హైదరాబాదులోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య (ఓరియంటల్) కళాశాలలో మా విద్యార్థి కావడమే కాక ఇప్పటికీ ఆత్మీయుడుగా ఉండగలగడం నాకు ఆనందదాయకమైన విషయం. శ్యాము పుట్టిన తుంగతుర్తి, పెరిగిన పాలకుర్తి ప్రాంతం మహానుభావులు బమ్మెర పోతన, పాల్కురికి సోమన వంటి వారు జన్మించి, నడయాడిన, ప్రజలను ఉత్తేజపరిచిన, ధర్మ మార్గ ప్రవర్తనకు మార్గదర్శనం చేసిన గడ్డ.**

అంతేకాదు నిరంకుశ నిజామును, ప్రజా పీడకులైన ఆయన తాబేదారులను ఎదిరించి, పట్టణాలకు పరుగెత్తించిన,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించిన చిట్యాల అయిలమ్మ లాంటి వాళ్లకు కూడా ఇది పురిటి గడ్డ, అందువల్ల ఈ రెండు ప్రవాహాల, ఉద్యమాల ప్రభావం సహజంగానే శ్యాంపై పడింది. ఇది శ్యాము జీవితమంతా పరుచుకొని మనకు విస్పష్టంగా కనబడుతుంది. నాలాగే పేదరికంలో పుట్టి, వలస వెళ్లవలసి వచ్చిన స్థితిలో పెరిగిన శ్యాము ఆత్మీయుల సహకారంతో ఉన్నత విద్యాభ్యాసం చేసి, తెలుగు సాహిత్యంలో చేసిన విశిష్టమైన పరిశోధనకు డాక్టర్ రేట్ (పిహెచ్‌డి) పట్టాను అందుకునేదాకా ఎదిగాడు. శ్యాము కుటుంబ సభ్యులతో, వారి దగ్గరి బంధువులతో కూడా నాకు సన్నిహితమైన పరిచయాలు ఉన్నాయి. అకాలంగా మృతి చెందిన శ్యాము అన్నయ్య, పెద్ద తమ్ముడు కూడా నాతో చనువుగా ఉండేవారు.

చిన్న తమ్ముడు సరే సరి, శ్యాము నాన్నగారు ఉన్నప్పుడు, వారు అస్తమించిన తర్వాత, పిల్లలు ఉపాధికోసం ఎక్కడెక్కడికో వెళ్లడంతో అమ్మగారు ఒక్కరే పాలకుర్తిలో ఉంటున్నప్పుడు కూడా నేను తరచుగా వారి ఇంటిని సందర్శించుకునే వాడిని, శ్యాము అమ్మానాన్నల ఆత్మీయతను కొలవలేము. "తినడానికి తర్జణం ఏమీ లేదు" అని మొక్కజొన్న కంకులను కాల్చి ఇచ్చిన అన్నపూర్ణాదేవి ఆకృతిలో ఉన్న అమ్మ గారిని ఎట్లా మరిచిపోగలను? శ్యాము తన ఎదుగుదలలో ప్రతి దశలోనూ సహకరించిన, చేరదీసిన, ప్రోత్సహించిన వారిపట్ల నిరంతరం గౌరవంతో, ఆత్మీయతతో ఉంటాడు. పాలకుర్తిలో శ్యాము నిర్వహించిన అనేకానేక సాహిత్య కార్యక్రమాలలో ఒకదానిలో నేను పాల్గొని పాల్కురికి సోమనాథుని గురించి ప్రసంగించాను. ఆ సందర్భంలోనే ప్రస్తుతం ప్రముఖ సినీగేయరచయితగా ఉన్న, తన గేయ రచనకు జాతీయస్థాయిలో పురస్కారాన్ని అందుకున్న, తమ్ముడు డాక్టర్ సుద్దాల అశోక్ తేజ గారితో నాకు మొదటి పరిచయం కలిగింది. ఆ సభలోనే వీరనారి అయిలమ్మ మనుమడు (కొడుకు కొడుకు) చిట్యాల రామచంద్రం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సిపిఐ- ఎం) పక్షాన సర్పంచ్‌గా ఉండి నన్ను సన్మానించడం మరిచిపోలేని ఘట్టం. దానికి అవకాశం కల్పించిన శ్యాంకు అభినందనలు.

మానుకోట (మహబూబాబాద్)కు చెందిన శ్యాము అత్తమామలు కూడా నాతో చాలా ఆత్మీయంగా ఉండేవారు,వారిని బావగారు, చెల్లెమ్మ అని పిలుస్తుండేవాడిని బావగారు హైదరాబాదులో జరిగే ఉపాధ్యాయ, పెన్షనర్ల ఉద్యమాలలో, ధర్నాలలో చురుకుగా పాల్గొనేవారు బావగారు ఆకస్మికంగా అస్తమించడం చాలా బాధాకరం, ప్రముఖ విద్యావేత్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ శాసనమండలి పూర్వ సభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అయిన చుక్కా రామయ్యగారితో నాకు బంధుత్వం ఉన్నా ఉపాధ్యాయ ఉద్యమాల ద్వారానే వారికి నేను బాగా దగ్గరయ్యాను. రామయ్య గారు ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (GCTA) అగ్ర నాయకులుగా ఉండగా, నేను ప్రాచ్య (పీజీ) కళాశాలలో అధ్యాపకునిగా ఉండి కూడా ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (APUTF) రాష్ట్ర కార్యదర్శిగా, ఆ సంఘ మాసపత్రిక 'ఐక్య ఉపాధ్యాయ' సంపాదక వర్గ సభ్యుడిగా ఉంటూ అప్పటి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎంజె మాణిక్యరావు గారు, మధురాంతకం మాధవరావు గారు, దాచూరి రామిరెడ్డి గారు వంటి వారికి అనుచరుడిగా పనిచేస్తుండేవాడిని, ఆ క్రమంలోనే రామయ్య గారితో నాకు పరిచయం కలిగింది.

రామయ్య తమ చిన్న అబ్బాయి అచ్యుత రాముడికి తెలుగు



బోధకుడు కావాలి- అని నన్ను అడిగినప్పుడు నేను నల్లకుంట లోని ఒక ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న శ్యాము పేరును సూచించడమే కాక శ్యామును తీసుకెళ్లి రామయ్య గారికి పరిచయం చేశాను. ఆ విధంగా అచ్యుత రాముడు ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు శ్యాము తెలుగు బోధకుడు కాగా,రామయ్య గారి కోరిక పైననే ఇంటర్మీడియట్ లో 'అచ్చు' కు నేను సంస్కృత బోధకుడిని అయ్యాను. ఆరకంగా గురు శిష్యులమైన నేను, శ్యాము సహబోధకులం, రామయ్య గారికి ప్రీతిపాత్రులం అయ్యాము. కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు శ్యాము చాలా చురుకుగా ఉండేవాడు. పద్యాలు, వ్యాసాలు రాయడంలో, పాడడంలో ముందుండేవాడు.

### 'స్వయం పాలనా దినోత్సవం

నా పాత్రను ధరించి వ్యాకరణాన్ని బోధించేవాడు. కళాశాల వార్షిక సంచిక 'నెలవంక ను చక్కగా రూపొందించేవాడు. ఆ విధంగా మా అందరు అధ్యాపకుల-ముఖ్యంగా మా పూర్వ ప్రధానాచార్యులు కీర్తిశేషులు కోయిల్ కందాడై (కేకే)రంగనాథాచార్యుల వారి అభిమానాన్ని చూరగొన్నాడు. శ్యాము కరీంనగర్ జిల్లా చొప్పదండి లో పనిచేస్తున్నప్పుడు నన్ను ఆహ్వానించి ఒక సాహిత్య ప్రసంగాన్ని చేయించాడు. నా ప్రియమిత్రుడు, హైదరాబాదు నల్లకుంటలోని ఆంధ్ర ప్రాచ్య కళాశాలలో నా సహాధ్యాయి కీర్తిశేషులు మర్రిపల్లి పార్థసారథి గారి వదిన గారి కుమారుడైన శేషం సుప్రసన్న ఆ పాఠశాలలోనే శ్యాముకు సహ ఉపాధ్యాయుడుగా ఉండేవాడు. వాళ్ళ నాన్నగారు, పార్థసారథి గారు వరంగల్లులో 1970లో తెలుగు పండిత శిక్షణ కళాశాలలో నాకు సతీర్థ్యులు(సహ విద్యార్థులు). చొప్పదండిలో ఉన్న రెండు రోజులు శ్యాము, సుప్రసన్న కుటుంబాలు నా పట్ల కనపరిచిన ఆత్మీయతను మరచిపోలేను. ఖమ్మం జిల్లా పాలేరులో పనిచేస్తున్నప్పుడు కూడా శ్యాము నన్ను ఆహ్వానించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగింపజేశాడు.నా ప్రసంగానికి విద్యార్థులు చాలా ఆనందించారని, ఉత్తేజితులు అయ్యారని శ్యాము తర్వాత నాతో చెప్పాడు, అప్పుడే ఖమ్మంలో నేను ప్రసంగించిన మరొక సాహిత్య సభలోనూ శ్యామ్ పాల్గొన్నాడు.

**మా శిష్యుల చేతిలో నేను ఓడిపోవాలని- అంటే నాకన్నా వాళ్లు మరిన్ని ఎత్తులకు ఎదగాలని- కోరుకుంటాను. "శిష్యాత్ ఇచ్ఛేత్ పరాజయం". ఇప్పటికే చాలామంది నా ఈ కోరికను సాకారం చేశారు. ఆ పంక్తిలో శ్యామ్ కూడా ఉండి, నన్ను ఆనందింప చేయాలని నా కోరిక. నాకన్నా 20 ఏళ్లు చిన్నవాడైన చిరంజీవి శ్యాము కృషి చేయడానికి విశాలమైన ప్రపంచం ఉంది, కనీసం మరో రెండు దశాబ్దాల కాలం ఉంది.**

హైదరాబాదులోని సమగ్ర విద్యా శిక్షణా కళాశాల (Comprehensive College of Education)లో శ్యాముకు పాలమూరు (మహబూబ్ నగర్) నుంచి వచ్చిన పల్లెర్ల రామ్మోహన్ తో పరిచయం కలిగింది. వారు అక్కడ శిక్షణ పొందుతున్నప్పుడు కూడా నన్ను ఆహ్వానించి వ్యాకరణం పై మాట్లాడించారు. అప్పటినుంచి ఆ ఇరువురు ఎంత ఆత్మీయులుగా మారారు అంటే ఈ 'శంకరమంచీయం' పుస్తకానికి రామ్మోహన్ సంపాదకులుగా ఉన్నాడు. అదీ విశేషం. రాము కూడా శ్యాం వలెనే నన్ను గౌరవిస్తాడు, అభిమానిస్తాడు. మహబూబ్‌నగర్‌కు వెళ్ళినప్పుడల్లా రాము ఇంట్లో నేను భోజనం చేయవలసిందే. ఆ అనుబంధంతోనే రాము చేసిన చక్కని పరిశోధనాత్మక రచన 'రామాయణంలో లేని అవాల్మీకాలు' పుస్తకానికి నాతో ముందుమాట రాయించుకున్నాడు. రాము కేవలం తాను మాత్రమే రచయిత, పరిశోధకుడు, కవి కాకుండా తాను పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులను ప్రోత్సహించి వారిచేత కథలను, వ్యాసాలను, కవితలను రాయించి పుస్తకాలుగా ప్రచురిస్తున్నాడు.అందుకు రాముకు అనేక అభినందనలు. ఈ 'రాము-శ్యాము' ల జంట ముందుకే మునుముందుకే మరింత ఆత్మీయతతో, పరిశోధనా పటిమతో, సాహితీ క్షేత్రంలో 'నర నారాయణులు' లాగా సాగాలని కోరుకుంటున్నాను. శ్యాము రాసిన పుస్తకాలలో, వ్యాసాలలో నేను చాలా వాటిని చదివాను. 'అన్నీ ఎందుకు చదువలేదు?' అంటే ఉపాధ్యాయ,ఉద్యోగుల, పెన్షనర్ల వంటి అనేక ఉద్యమాలలో ఉండే నా పని ఒత్తిడులవల్ల. కాస్త తీరిక దొరికినప్పుడు పాత వాటిని రెండోసారి, చదువని వాటిని మొదటిసారి తప్పకుండా చదువుతాను. శ్యాము కథల పుస్తకంలో నా గురించిన కథ కూడా ఒకటి ఉంది. వివరాలు నేను చెప్పకూడదు, మీరు చదువుకోవాల్సిందే పాలకుర్తిలో నిర్వహించిన అనేక కార్యక్రమాలలో శ్యామ్ తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య పేర్వారం జగన్నాథం, చుక్కా రామయ్య వంటి పెద్దలను భాగస్వాములుగా చేశాడు. అధికారుల,ప్రజాప్రతినిధుల ఇతర పెద్దల సహాయ సహకారాలతో 'పాలకుర్తి- బమ్మెర వల్మిడి'ని యాత్రా కేంద్రాలు(Tourist circuit)గా తీర్చిదిద్దే ప్రయత్నం చేశాడు, (వల్మిడిలో వాల్మీకి మహర్షి పుట్టాడని స్థానికుల విశ్వాసం). 'పాలకుర్తి ప్రముఖులు', 'పాలకుర్తి ప్రభలు' వంటి విలువైన రచనలతో పాలకుర్తి ప్రశస్తిని తెలుగు నేల నాలుగు చెరగులా ప్రసరింపచేశాడు. 'సత్యవాణి' శతకంలో సామాజిక సమస్యలను స్పృశించాడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి 'జవహర్ నవోదయ ఉన్నత పాఠశాల' లో 04.9.1991 నాడు తెలుగు అధ్యాపకుడిగా చేరిన శ్యాము 33 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిని జయప్రదంగా నిర్వహించి 31.8.2024 నాడు నిజాంసాగర్ పాఠశాల నుంచి ఉద్యోగ విరమణ చేస్తున్నాడు. "ఎవరి గజ్జెల నాట్య రవళివే మంజీర? / ఎవరి కజ్జల భాష్ప ధారవే మంజీర? / నీవు నడిచిన బాటలో ఇక్షు ఖండాలు.."అని మహాకవి దాశరథి కీర్తించిన మంజీరా నది పైననే నిజాంసాగర్ నిర్మాణం జరగడం విశేషం. చొప్పదండి-పాలేరు-నిజాంసాగర్ పాఠశాలల మధ్యకాలంలో శ్యాము బీహార్ లోని దర్భాంగా, సమస్తి పూర్ పాఠశాలలలో కూడా పనిచేసి అక్కడి సహ ఉపాధ్యాయుల, విద్యార్థుల అపారమైన అభిమానాన్ని చూరగొన్నాడు. హిందీ పట్టు సాధించాడు. జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత ఆచార్య సి. నారాయణ రెడ్డి గారు, పేర్వారం జగన్నాథం, అధికార భాషా సంఘం అధ్యక్షులైన డాక్టర్ నందూరి రామకృష్ణమా చార్యులు, ప్రముఖ కవి పండితులు పొట్లపల్లి రామారావు, ఉత్పల సత్యనారాయణాచార్యుల వారు, జానమద్ది హనుమత్ శాస్త్రి,కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి, నాగభైరవ కోటేశ్వరరావు, వేముగంటి(సిద్దిపేట) నరసింహాచార్యులు, ప్రసిద్ధ పత్రికా సంపాదకులు పొత్తూరి వెంకటేశ్వరరావు,కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత 'అంపశయ్య' నవీన్, తన(శ్యాం) పీహెచ్డ్ పరిశోధనకు ఆకరాల (ఆధార గ్రంథాల) రచయిత, కవి డా. మలయశ్రీ గారు, కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కీర్తిశేషులు డా. తిరునగరి వంటి పలువురు సాహిత్య శిఖరాల నుంచి అభినందనలు, ఆశీస్సులు పొందడం అంత సులభమైన పని కాదు, కాని కష్ట సాధ్యం అయిన ఆ పనిని శ్యాము సుసాధ్యం చేశాడు. మా కుటుంబంలో ఒకడైన శ్యాముకు, మా కోడలు నాగలక్ష్మికి, మనుమనికి, మనుమరాలికి అభినందనలు, ఆశీస్సులు. ప్రాచీనులు తమ కన్నా తమ కొడుకు(ఇప్పుడైతే కూతురు కూడా) ఉన్నత స్థితికి ఎదగాలని,అతని(ఆమె) చేతిలో తాను ఓడిపోవాలని కోరుకునేవారు. "పుత్రాత్ ఇచ్ఛేత్ పరాజయం", కానీ నేను మాత్రం మా శిష్యుల చేతిలో నేను ఓడిపోవాలని- అంటే నాకన్నా వాళ్లు మరిన్ని ఎత్తులకు ఎదగాలని- కోరుకుంటాను. "శిష్యాత్ ఇచ్ఛేత్ పరాజయం". ఇప్పటికే చాలామంది నా ఈ కోరికను సాకారం చేశారు. ఆ పంక్తిలో శ్యామ్ కూడా ఉండి, నన్ను ఆనందింప చేయాలని నా కోరిక. నాకన్నా 20 ఏళ్లు చిన్నవాడైన చిరంజీవి శ్యాము కృషి చేయడానికి విశాలమైన ప్రపంచం ఉంది, కనీసం మరో రెండు దశాబ్దాల కాలం ఉంది. "కాలోహ్యయం నిరవధిః-విపులాచ పృథ్వీ" (మహాకవి భవభూతి). తాను ఇకపైన చేపట్టనున్న సుదీర్ఘమైన సాహితీ, పరిశోధనా యాత్రలో విశేషమైన కృషిచేసి, తెలుగు సాహిత్యంలో విశిష్టమైన స్థానాన్ని పొందాలని, విలువైన తన జ్ఞానాన్ని, ఆశయాలను విస్తృతంగా పంచాలని నా ప్రగాఢమైన ఆకాంక్ష. ప్రియమైన శ్యాముకు మరొకసారి శుభాకాంక్షలు ఆశీస్సులు "సమానానాం ఉత్తమ శ్లోకో అస్తు" (సమానులలో ఉన్నతుడివి ఆగుదువు గాక/ I hope you excel among your equals).




**- మోతుకూరు నరహరి**

## రామ్‌సర్ ప్రదేశాలు జీవవైవిధ్యానికి నిలయాలు

భారత స్వాతంత్ర్య దినోత్సవం 2024 నాడు మనదేశంలో మరో మూడు రామ్‌సర్ ప్రదేశాలు ప్రకటించబడ్డాయి. ఇందులో రెండు తమిళనాడులోని నంజరాయన్ పక్షుల అభయారణ్యం, కజువేలి పక్షుల అభయారణ్యం. మరొకటి మధ్యప్రదేశ్‌లోని తవా రిజర్వాయర్. ఈ మూడింటితో వీటి సంఖ్య దేశంలో 85 కి పెరిగింది. ఇవి సుమారు 13,58,068 హెక్టార్ల విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. కేవలం 2014 నుండి 2024లో 59 కొత్తగా చేర్చడం గమనార్హం. ఇవి దేశంలో తమిళనాడులో (18), ఉత్తరప్రదేశ్ (10) ఉన్నాయి. భారతదేశంలోని రామ్‌సర్ చిత్తడి నేలలు 18 రాష్ట్రాలలో దేశంలోని మొత్తం చిత్తడి నేల ప్రాంతంలో 10% ఆక్రమిస్తున్నాయి. మరే ఇతర దక్షిణాసియా దేశాలలో ఇన్ని రామ్‌సర్ ప్రదేశాలు లేవు.

**రామ్‌సర్ కన్వెన్షన్:** చిత్తడి నేలల యొక్క అపారమైన విలువను, వాటి రక్షణ, పరిరక్షణ యొక్క తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పేందుకు ఇరాన్ దేశంలో రామ్‌సర్ నగరంలో 2 ఫిబ్రవరి 1971న సమావేశం జరిగింది. ఈ కన్వెన్షన్ చిత్తడి నేలల పరిరక్షణ, స్థిరమైన ఉపయోగం కోసం చేసిన ఒక అంతర్జాతీయ ఒప్పందం. అందువల్ల ఈ సమావేశానికి రామ్‌సర్ కన్వెన్షన్ అని పేరు పెట్టడం జరిగింది. ఇందులో మనదేశం కూడా పాల్గొంది. కానీ 1 ఫిబ్రవరి 1982న కన్వెన్షన్‌పై మన దేశం సంతకం చేసింది. 1982 నుండి 2013 వరకు 26 రామ్‌సర్ ప్రదేశాలు జాబితాకు జోడించబడ్డాయి.



**మానవ కార్యకలాపాలు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా చిత్తడి నేలలు అడవుల కంటే 3 రెట్లు వేగంగా కనుమరుగవుతున్నాయి. రామ్‌సర్ ప్రాంతాలు కాలుష్యం, ఆక్రమణలు, నిలకడలేని అభివృద్ధి, వాతావరణ మార్పులు సరిపడని నిర్వహణ పద్ధతులు వంటి సవాళ్లును ఎదుర్కొంటున్నాయి.**

**రామ్‌సర్ ప్రాంతం:** రామ్‌సర్ ఒప్పందం కింద జాబితా చేయబడిన ఏదైనా చిత్తడి నేల ప్రాంతాన్ని పరిరక్షించడం, దాని సహజ వనరులను స్థిరమైన వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లయితే దానిని రామ్‌సర్ ప్రాంతం అంటారు. ఇవి అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన చిత్తడి నేలలు. ఇవి మార్ష్ , ఫెన్, పీట్‌ల్యాండ్ లేదా నీటి ప్రదేశాలను వంటి చిత్తడి నేలలను కలిగి ఉంటాయి. మార్ష్ అనేది నీరు భూమిని చాలా కాలం పాటు కప్పి ఉంచే భూభాగం. ఫెన్ అంటే గడ్డితో కూడిన వృక్షసంపదతో లోతట్టు నేల. పీట్‌ల్యాండ్ అనగా కుళ్ళిపోతున్న మొక్కల సేంద్రీయ పదార్థాలను కలిగి ఉండే నేల. ఇవి మంచినీటి సరస్సులు, మడ అడవులు, ఎత్తైన సరస్సులతో సహా విభిన్న పర్యావరణ వ్యవస్థలను కలిగి ఉంటాయి. వాటి పర్యావరణ ప్రాముఖ్యత, జీవవైవిధ్య పరిరక్షణ, నీటి శుద్ధీకరణ, స్థానిక ప్రజలకు జీవనోపాధి మద్దతు, సహకారం కోసం ఇవి గుర్తించ బడతాయి. రామ్‌సర్ ప్రపంచంలోనే అతిపెద్ద రక్షిత ప్రాంతాలను కలిగి ఉండే జాబితా. ప్రపంచవ్యాప్తంగా 172 దేశాల భూభా గాల్లో 25 లక్షల చదరపు కిలోమీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో 2,400 పైగా రామ్‌సర్ ప్రాంతాలు ఉన్నాయి. ప్రపంచంలోని మొట్టమొదటిది ఆస్ట్రేలియాలోని కోబోర్గ్ ద్వీపకల్పం. దీనిని 1974లో గుర్తించారు.


**రామ్‌సర్ ప్రాంతాల ప్రాముఖ్యత:** మానవ మనుగడకు చిత్తడి నేలలు కీలకం. చిత్తడి నేల అనేది శాశ్వతంగా లేదా కాలానుగుణంగా, ఆక్సిజన్ రహిత ప్రక్రియలు ప్రబలంగా ఉన్న నీటి ద్వారా వరదలకు గురయ్యే ఒక ప్రత్యేకమైన పర్యావరణ వ్యవస్థ. మానవాళికి, పర్యావరణ వ్యవస్థలకు ఇవి అనేక మేలును కలిగిస్తాయి. మంచినీటి సరఫరా, ఆహారం, నిర్మాణ వస్తువులను అందిస్తాయి. భూగర్భజలాలను పెంపొందిస్తాయి. వరదలను నియంత్రిస్తాయి. వాతావరణ మార్పులను తగ్గిస్తాయి. జీవవైవిధ్యాన్ని కాపాడుతాయి. లెక్కలేనన్ని జాతుల మొక్కలు, జంతువులు మనుగడను కొనసాగిస్తాయి. పర్యావరణ ఆరోగ్యం, జీవవైవిధ్యానికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి విభిన్న వృక్షజాలం, జంతు జాలానికి కీలకమైన ఆవాసాలను ఇస్తాయి. స్థానిక ప్రజలకు అవసరమైన పర్యావరణ వ్యవస్థ సేవలను అందజేస్తాయి.

**సవాళ్లు పరిష్కారాలు:** మానవ కార్యకలాపాలు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా చిత్తడి నేలలు అడవుల కంటే 3 రెట్లు వేగంగా కనుమరుగవుతున్నాయి. రామ్‌సర్ ప్రాంతాలు కాలుష్యం, ఆక్రమణలు, నిలకడలేని అభివృద్ధి, వాతావరణ మార్పులు సరిపడని నిర్వహణ పద్ధతులు వంటి సవాళ్లును ఎదుర్కొంటున్నాయి. వీటి ప్రాధాన్యత దృష్ట్యా సవాళ్ల పరిష్కారానికి ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంఘాలు, అంతర్జాతీయ సంస్థల నుండి సమన్వయ ప్రయత్నాలు అవసరం.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**

# కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూ స్థలాన్ని కాపాడండి

- సహకరించిన అధికారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ఎలాంటి అనుమతులు లేకుండా లేఔట్ ఏర్పాటు చేసి ప్లాట్‌లు విక్రయాలు
- మాజీ కౌన్సిలర్ ఠాకూర్ సూరజ్ సింగ్





**తాండూరు అగస్టు 18(జనంసాక్షి)**
పట్టణంలోని నడిబొడ్డున్న ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ ఠాకూర్ సూరజ్ సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు ఫిర్యాదు చేశారు. ఓ ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని లారీ పార్కింగ్ ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 129 భూ స్థలం పక్కనే ఉన్న సర్వే నంబర్ 130 ప్రభుత్వ భూమి సుమారు 25 కోట్ల విలువైన అనుమతులు లేకుండా లేఔట్ ఏర్పాటు చేసి ప్లాట్ నెంబర్లు వేసి విక్రయాలు కొనసాగించారని తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై 2001 2022 లోనే ఫిర్యాదు చేశామని అప్పటి తహసిల్దార్ భూమిని తప్పుడు పాత్రలను సృష్టించి ఆసరార్ అలీ ,నిసార్‌అలీ ఇద్దరు వ్యక్తులు ఎలాంటి చిన్నప్పల నాయుడు ఫిర్యాదుదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వ ఆస్తిని కబ్జాదారులకు అప్పగించారని తెలిపారు. ఈ భూమి విషయంలో ఫిర్యాదులు ఉన్న ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయరాదని తాసిల్దార్ ఆదేశించినా లోపాయకారి ఒప్పందంతో అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఒక లేఔట్ చేయాలంటే ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆ లేఅవుట్లో పార్కు స్థలం ఆటస్థలం వాహనాల నిలుపుదల స్థలం కొరకు కొంత స్థలాన్ని కేటాయించాలి కానీ ఏమీ లేకుండానే 1 నుంచి 11 వరకు ప్లాట్ నెంబర్లు వేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు.. కబ్జాదారులైన అమ్మకందారులపై కొనుగోలు చేసిన వ్యక్తులపై జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం

## ముగ్గురు అరెస్ట్ ఒకరు పరారీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి) :**
బాడీ మసాజ్ పేరుతో 'స్పా' సెంటర్ ను నడిపిస్తూ అందులో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకుని దానిపై దాడి చేసి ముక్కుని అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని పోలీస్ ఇన్స్పెక్టర్ పాలవెల్లి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు..చందానగర్ ప్రధాన రహదారిపై 'సాఫ్ట్ టచ్ వెల్ నెస్ సెంటర్' పేరుతో ఓ స్పా సెంటర్ ను ఏర్పాటుచేసి మసాజ్ ముసుగులో అందులో వ్యభిచార కార్యకలాపాలను కొనసాగిస్తున్న విషయంపై సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు శనివారం సాయంత్రం స్పా సెంటర్ పై దాడిచేసి తనిఖీలు నిర్వహించగా అందులో అశ్లీల కార్యకలాపాలకు పాల్పడుతున్న జంట ను రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో భగత్ గల్లీ పటాన్చెరువు ప్రాంతానికి చెందిన షేక్ ఇర్ఫాన్(23), బెల్ ఆర్ సి పురం కు చెందిన చైతన్య(34), చందానగర్ పరిధి కైలాష్ నగర్ కు చెందిన నవీన్ కుమార్(50) అదుపులోకి తీసుకోగా స్పా సెంటర్ నిర్వాహకుడు, ప్రధాన నిందితుడు అయిన నల్లమోతు హనుమంతరావు పరారీలో ఉన్నాడని చందానగర్ సిఐ పాలవెల్లి తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించగా సాఫ్ట్ టచ్ వెల్నెస్ స్పా సెంటర్లో ఈ మధ్యలోనే తాము పనికి కుదిరామని, అయితే వెల్నెస్ సెంటర్ కు వచ్చిన వారిని వ్యభిచార కార్యక్రమాల వైపు మళ్లిస్తే అదనపు వేతనాన్ని అందజేస్తానని హనుమంతరావు హామీనివ్వడంతో ఈ తప్పిదానికి ఒప్పుకోవడం జరిగిందని వివరించినట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే పరారీలో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసును పూరిస్తాయిలో దర్యాప్తును కొనసాగిస్తామని సిఐ వెల్లడించారు.



## హాకీ క్రీడకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తాం

### తెలంగాణ స్పోర్ట్స్ ఆథారిటి చైర్మెన్ శివసేన రెడ్డి

శేరిలింగంపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్రంలో హాకీ క్రీడాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా అదనపు సౌకర్యాలను కల్పించడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి గచ్చిబౌలి స్టేడియం లోని చైర్మన్ ఛాంబర్ లో తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, కార్యదర్శి భీమ్ సింగ్ తో కలిసి ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడ ఆయన హాకీ అభివృద్ధితోపాటు అక్టోబర్ నెలలో తెలంగాణలో నిర్వహించే జాతీయ హాకీ టోర్నమెంట్ నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. హాకీ క్రీడను తెలంగాణ వ్యాప్తంగా విస్తరింపచేసేలా కృషి చేయాలని ఈ సందర్భంగా హాకీ సంఘం సభ్యులతో శివసేన రెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని, ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హాకీ క్రీడ అభివృద్ధికి ప్రతి ఒక్కరు నిజాయితీగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# వెన్నుచూపని వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి




**చేవెళ్ల,ఆగస్టు 18 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ..ఈ యుద్దాలు వద్దురా కొడుకా మనది గీత వృత్తి, అది చేసే బతకాలి' అని తల్లి అన్నప్పుడు తాటి చెట్టు ఎక్కితే ఏమొస్తదమ్మా..ముంత కల్లు తప్ప, కొడితే గోల్కొండను కొట్టాలి, రాజై పాలించాలి అని అన్నాడు. అదేవిధంగా గోల్కొండను కొట్టి చక్రవర్తిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రకు ఎక్కాడని రామస్వామి కొనియాడారు. 1650 ఆగస్టు18న ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఖిలాషాపూర్ లో జన్మించిన పాపన్న గౌడ్ అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించాడనీ, తల్లి సర్వమ్మ, తండ్రి ధర్మన్న గౌడ్ ఊరికి పెద్ద అయిన ధర్మన్న గౌడ్ ధర్మం వైపు నిలబడ్డందుకు స్థానిక దొరల చేతిలో హతమయ్యాడని అని అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ కు చిన్నప్పటి నుంచే పోరాట స్ఫూర్తి ఎక్కువని, ఆయన కల్లు మండవలో ఉన్నప్పుడు అప్పటి మొఘల్ సైనికులు అపహాస్యం, అవహేళన చేసేవారనీ ఓ సైనికుడు తన మిత్రుడిని ఒకసారి అకారణంగా కాలితో తన్నబోయినప్పుడు ఆవేశం ఆపుకోలేక పాపన్న గీత కత్తితో ఆ సైనికుడి మెడ కోశాడనీ అక్కడ మొదలైన తన గెరిల్లా యుద్ధం గోల్కొండ కోటకు చక్రవర్తి అయ్యే వరకు సాగిందని అసమాన ప్రతిభతో ఆ కాలంలో ధైర్యశాలిగా ధీరశాలిగా వెలుగొంది గౌడ్ అన్నల సమాజానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికేయంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

**మొయినాబాద్, 18 (జనం సాక్షి):**
మొయినాబాద్ మండలంలోని చిలుకూరు సమీపాన గండిపేట చెరువు ఎఫ్‌టిఎల్‌లో అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేస్తున్న హైడ్రాధికారులు.ఇటు ప్రజాప్రతినిధులతో అటు కొన్ని పత్రికలకు ముడుపులు చెల్లించుకుని అక్రమంగా నిర్మించిన భవనాల సైతం నేలమట్టం చేస్తుండడంతో లబోదిబోమంటున్న బడా బాబులు ఆదివారం సెలవు దినం కావడంతో ఉక్కు పాదంగా శరవేగంగా కూల్చివతలు ప్రారంభం ఇచ్చారు.



## నిండుకుండలా వనదుర్గ (ఘనపూర్) ప్రాజెక్ట్

**మెదక్ బ్యూరో, ఆగస్టు 18 (జనం సాక్షి):**
మెదక్ జిల్లాలోని ఏకైక మధ్య తరహా ప్రాజెక్ట్ అయిన వనదుర్గా (ఘనపూర్)ప్రాజెక్ట్ నిండు కుండలా మారింది. వానకాలం ప్రారంభం నుంచి అడపా దడపా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి పెద్దగా వరద నీళ్లు చేరలేదు. గత వారం రోజులుగా స్థానికంగా వర్షాలు పడుతుండడంతో మంజీరా నదిపై పైతర, కోనాపూర్, ఎనగండ్ల చెక్ డ్యామ్ లన్ని నిండిపోయి ఆనకట్టలోకి వరద నీరు చేరింది. దీంతో కొల్చారం, పాపన్న పేట మండలాల సరిహద్దులోని వనదుర్గా ప్రాజెక్ట్ పూర్తిగా నిండి ఆనకట్ట పైనుంచి నీరు పొంగి పొర్లుతోంది. ప్రాజెక్ట్ పూర్తిగా నిండటంతో మహబూబ్ నహర్, ఫతే నహర్ కాల్వల్లో నీటి ప్రవాహం రావడంతో ఆయకట్టు పరిధి లోని కొల్చారం, పాపన్న పేట, మెదక్, హవేలీ ఘనపూర్ మండలాల్లో వేసిన వరినాట్లకు నీరు సంతృప్తికరంగా ఉంది. ఆదివారం ఏడుపాయల వన దుర్గ భవానిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు వనదుర్గ ఘనపూర్ (ఆనకట్ట) పైనుంచి పొంగి పొరలుతున్న నీటి ప్రవాహాన్ని చూసి పరవశించి పోయారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాపన్నపేట పోలీసులు ఆనకట్ట సమీపంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నెలలు గడుస్తున్నా పూడ్చని డ్రైనేజీ గొయ్యి

### మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం

**చేర్యాల ఆగస్టు 18 (జనంసాక్షి) :**
చేర్యాల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఓ డ్రైనేజీ గొయ్యి పూడ్చక నెలల తరబడి వదిలేయడమే ఇందుకు నిదర్శనం.. చేర్యాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ చౌరస్తా ఆవరణలో రోడ్డుపై డ్రైనేజీ సరఫరా కోసం తీసిన గొయ్యి పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ ప్రాంతం మీదుగా ఆకునూర్, దూల్మిట్ట, మద్దూర్, హుస్నాబాద్ ప్రాంతాలకు నిత్యం వందలాదిమంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. నడి రోడ్డుపై గొయ్యి నిర్లక్ష్యంగా ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు అవుతున్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని గోయ్యిని ఉడ్చి మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్





**బాలానగర్ ఆగస్టు 18( జనం సాక్షి )**
తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనీ మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, నేరళ్లపల్లి సుధాకర్ గౌడ్, యాదయ్య గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పేర్కొన్నారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా బాలానగర్, నేరళ్లపల్లి తదితర గ్రామాలలో స్థానిక గౌడ సంఘం నాయకులు నేరళ్లపల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నవాబుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేదప్రజలను సంఘటితం చేసి, రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న గౌడ్ పేరు సంపాదించాలని అన్నారు. సర్వాయి పాపన్న స్ఫూర్తితో ప్రజాప్రభుత్వం వారి ఆశయాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఈ సమాజానికి ఎల్లప్పుడూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లాంటి మహనీయులు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. వారి ఆశయాల అడుగుజాడల్లోని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని, గౌడ కులస్తులకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మఖ్తల్ ఆగస్టు 18 (జనంసాక్షి)**
మక్తల్ బస్టాండ్ లో ప్రయాణికులకు మక్తల్ పోలీసులు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ ప్రయాణికులు బస్సు ఎక్కి దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా తినిబండారులు ఇస్తే తీసుకోరాదని సూచించారు. తమ లగేజ్ బ్యాగులు విలువైన బంగారు వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు గిఫ్ట్ వచ్చిందని, లాటరీ తగిలిందని, ఆన్లైన్లో వస్తువులను తక్కువ రేటుకు దొరుకుతున్నాయని అంటే అట్టి వస్తులను తీసుకోరాదని అలాంటి మోసపూరిత మాటలను ఎవరు నమ్మరాదని తెలిపారు. ఏదైనా తక్కువ రేటుకు ఇస్తున్నారంటే అందులో మోసం ఉందని గ్రహించాలని తెలిపారు. లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, లోన్ యాప్స్ నుంచి అప్పులు తీసుకుంటే మీ ప్రాణాలకు ముప్పు అని గ్రహించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు వీడియో కాల్ చేస్తే ఎత్తరాదని, న్యూడ్ వీడియో కాల్ చేసి మీ ఫోటోలను ఇతరులకు షేర్ చేస్తామని డబ్బులు అడుగుతారు అలాంటి వారిని నమ్మరాదని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఆనంద్, భను, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ములు సంపులలో నీటిని పరిశుభ్రంగా ఉంచుకోండి

**వీపనగండ్ల, ఆగస్టు 19(జనం సాక్షి).**
వీపనగండ్ల మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో వీపనగండ్ల మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి జ్వరం సర్వే మరియు ఆంటీ లార్వా సర్వే చేస్తూ డెంగ్యూ జ్వరం ఉన్న రోగులను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. వర్షా కాలంలో దోమలు అధికసంఖ్యలో వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరించారు. ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా డ్రమ్ములు,కుండలో సంపులలో శుభ్రంగా నిల్వ ఉంచుకోవాలని అన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు మంచినీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని సూచించారు. అదేవిదంగా ప్రతి సాయంత్రం దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలు మూసుకొని ఉండాలని అదేవిధంగా దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని దోమల నివారణ కాయల్స్ వాడాలని సూచించారు. జ్వరం వచ్చిన వారు నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య బృందం, దయామని, కేశవులు జిల్లా సభ్యులు గంధం రాజు, స్థానిక హెల్త్ అసిస్టెంట్లు రాములు, జహంగీర్, హెల్ టి వెంకటేష్, రవికుమార్ రవి, సుజాత, రామేశ్వరి, భారతి, జయమ్మ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పేద, బడుగు బలహీన వర్గాల వారి సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగులను ఐక్యం చేసుకొని ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. బడుగు బలహీనవర్గాల ఐక్యత, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఎ రషీద్, మసూద్, ముస్తఫ, గౌడ సంఘం ప్రతినిధులు సతీష్ గౌడ్, శ్యామ్సుందర్ గౌడ్. రఘురామయ్య గౌడ్, శంకర్ గౌడ్, నరసింహారాజు గౌడ్, జగదీష్ గౌడ్, బాలరాజ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గురునాథ గౌడ్, ఉమాపతి గౌడ్ భరత్ గౌడ్, వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు పారామెడికల్ కళాశాల..!

- రూ:250 కోట్లతో నిర్మాణానికి సన్నద్ధం
- ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ

**న్యాల్ కల్, ఆగస్టు 18, (జనంసాక్షి) :**
రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పారా మెడికల్ కళాశాల, నియోజకవర్గం పరిధిలో నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం ఈ పాటికే సన్నద్ధం అయ్యిందని, ఈ మేరకు సంగారెడ్డి జిల్లాలో రూ:200/250 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం అవసరమగు నిధులను మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రాఘవపూర్-హుమ్నాపూర్ గ్రామాల శివారు, పంచవటి పుణ్యక్షేత్రంలో భక్తుల ఆర్థిక సాయంతో రూ:8 కోట్లతో 'శ్రీ కాశీనాథ్ బాబా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్"ను శ్రీ కాశీనాథ్ బాబా, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. శ్రీ సిద్ధి సరస్వతి దేవస్థానం.. "పంచవటి పుణ్యక్షేత్రంలో కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్, కుప్పానగర్ మల్లయ్యగిరి మహారాజ్, తదితరులు ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆశినులయ్యారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో.. మంత్రి దామోదర మాట్లాడుతూ..తను మంత్రిగా ఉన్న ప్రతిసారి సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో సంతోషకరమని అందునా విద్య,



ఆరోగ్య, వ్యవసాయ, కార్మిక శాఖల్లో సేవ చేయడం మరి ఆనందదాయకమన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ రాజకీయంగా ఎంతో చైతన్యంగా ఉన్న అభివృద్ధిలో మాత్రం చాలా వెనుకబడి ఉందని, మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. న్యాల్ కల్, రాయికోడ్ మండలాల్లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుచేసి యువతి, యువకులకు స్వయం ఉపాధి కలిగించేలా చొరవ తీసుకుంటామన్నారు. అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న బాధితులు దాదాపు 85 శాతం మేర జిల్లా ఆసుపత్రిలోని చికిత్స చేసుకోవాలని, ఆ తర్వాతే నగరాలకు వెళ్లాలని సూచించారు. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన చికిత్స,శాస్త్ర చికిత్సలు జరిగేలా ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు.

### మంత్రి చొరవతో అనుకున్నది సాధిస్తాం

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతోనే తనకు నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ దక్కిందని, ఆరోగ్యశాఖ మంత్రి సహకారంతో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను అధికమిస్తామన్నారు. "పంచవటి క్షేత్రం"లో ప్రారంభించిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. మంత్రి నేరుగా విద్యార్థినీల వద్దకు వెళ్లి యోగ క్షేమాలు, విద్యభ్యాసం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహమ్మద్ తన్వీర్, ఉజ్వల్ రెడ్డి, మంకల్ సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, మండలంలోని ఆయా గ్రామలతో పాటు వివిధ మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
రైతులకు అనేక హామీలు ఇచ్చి నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మార్పు వస్తుందని నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందనీ విమర్శించారు. రైతు భరోసా రుణమాఫీ లాంటి హామీలు తుంగలో తొక్కినదని అన్నారు.2 లక్షల రుణమాఫి చేస్తామని మూడు విడతల్లో కొందరికి మాత్రమే రుణమాఫి జరిగిందనిఅన్నారు. రైతులందరికి రుణమాఫి జరగాలని బిజెపి డిమాండ్ చేస్తున్నదన్నారు. రైతులను కాకుండా మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీయాలని పిలుపునిచ్చారు.

## గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకం ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ పపన్న

**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ఢిల్లీని పరిపాలించిన మొగలులను ఎదిరించడమే కాకుండా గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాయడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు. సర్వాయి పాపన్న సాహస వీరుడు మాత్రమే కాదని, ఎంతో మంది పేదలకు ఆశ్రమం కల్పించారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సర్దార్ సర్వాయి పాపన్న వీరగాథలను జానపద పాటలు,



బుర్రకథల రూపంలో తెలంగాణ ప్రజలు పాడుకొని చైతన్యం పొందారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దార్ సర్వాయి పాపన్న, పండుగ సాయన్న లాంటి వీరులకు తెలంగాణ రాష్ట్ర గీతంలో సముచిత స్థానాన్ని కల్పించిందని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శేవేంద్రప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రుణమాఫీపై ఆందోళన వద్దు

**మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రుణమాఫీ విషయంలో రైతులెవ్వరు కూడా అధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎక్సైజ్ , పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రైతు రుణమాఫీపై మహహబూబ్ నగర్ లోనీ జిల్లా సహకార శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ వరంగల్ రైతు సదస్సులో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మూడో విడతలో కూడా, రుణమాఫీ రాని రైతులకు కలెక్టరేట్లలో గ్రీవెన్స్ సెల్ ద్వారా రుణమాఫీ డబ్బులు అందుతాయని తెలిపారు. 2 లక్షలలోపు రుణాలు ఉండి, రేషన్ కార్డు లేనివారు, ఆధార్ కార్డు వివరాలు తప్పుగా నమోదైనవారు మరే ఇతర కారణలతో రుణమాఫీ వర్తించని వారు వ్యవసాయ శాఖ అధికారులను



సంప్రదించాలని, రికార్డులను పరిశీలించి అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తుంపజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే వ్యవసాయాధి కారులందరికీ ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. రైతు కుటుంబ నిర్ధారణ కోసం మండల వ్యవసాయాధికారి స్వయంగా రైతు కుటుంబాల దగ్గరికి వెళ్లి ఖాతాదారులు, వారి కుటుంబ సభ్యుల వివరాలు తీసుకుని పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తమ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు. ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలు కోరే ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు . ఏ ఒక్క రైతు కూడా రుణమాఫీ విషయంలో నష్టపోవడానికి వీల్లేదని, అధికారులు అదే కోణంలో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి రైతులకు ఏమీ చేయని వారు సైతం ఇప్పుడు వచ్చి మైకులు పట్టుకొని రైతుల పక్షాన పోరాడుతామంటే తెలంగాణ రైతులు మిమ్మల్ని నమ్మే స్థితిలో లేరని అన్నారు. రైతులు మీ మాయ మాటలు నమ్మేంత అమాయకులు కాదని, మిమ్మల్ని ప్రజలు నమ్మలేదు కాబట్టే ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కోరమోని వెంకటయ్య , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాదాన్యం



- వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- ఆపదలో అండగా షి టీమ్స్
- జిల్లా ఎస్పీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లలో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారనీ తెలిపారు.బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. జిల్లా షి టీమ్ సెల్ 8712670398కి లేదా డయల్ 100, వాట్సాప్ క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు, పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి..ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 8712670398 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## గంజాయి పండిస్తే కఠిన చర్యలు

**కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్**

**కంగ్టి ఆగస్టు 18 (జనం సాక్షి)**
గంజాయి పండిస్తే కఠిన చర్యలు తప్పవని కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై మాట్లాడుతూ కంగ్టి మండలంలోని పరిసర ప్రాంతాల్లో కొంతమంది గంజాయి పండిస్తున్నట్లు మా దృష్టికి రావడం జరిగిందన్నారు. గతంలో గంజాయి పండించిన వ్యక్తులే మళ్లీ పండిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో వారిపై కేసులు ఉన్నాయని తెలిపారు. మండలంలో ఎవరన్నా గాంజాయి పండించినట్లు తెలుస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ఎవరైనా గంజాయి పండించిన లేదా అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని వాళ్లకు రిమాండ్ చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. నిందితులని తేలితే 10 నుండి 15 సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు వాళ్ళ రైతుబంధు, ప్రభుత్వ నుంచి వచ్చే బెనిఫిట్స్ మొత్తం రద్దు చేయడం జరుగుతుందన్నారు. వాళ్ళ బంధువులకు వాళ్ళ పిల్లలు ఎక్కడైనా చదువుతుంటే ఈ విషయాలు వాళ్లకు కూడా పంపడం జరుగుతుంది ఎవరైతే గాంజాయి పండిస్తారో వాళ్ళ పోస్టర్లు కూడా భాహిరంగ ప్రదేశాలలో అతికిస్తాము ఒకవేళ గాంజాయి పండించి ఇతరులకు అమ్మిన వేరే ప్రదేశానికి రవాణా చేసిన కూడా వాళ్ల మీద చర్యలు తీసుకుంటాంమని అన్నారు.

## రైతులను చైతన్యం చేస్తేనే మనుగడ

**మాజీ వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, ఆగస్టు 18 (జనంసాక్షి):**



ప్రపంచానికే అన్నం పెట్టే రైతాంగం వివిధ కారణాల వలన కుదేలైపోవడం మంచి పరిణామం కాదని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను చైతన్యం చేసి వ్యవసాయం పట్ల మక్కువ పెంచితేనే భావితరాలకు మనుగడ సులభం అవుతుందని అయన అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరుగుతున్న రైతుబడి అగ్రి షో కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు రాజేందర్ రెడ్డిని అభినందించారు.సాగులో నూతన పద్దతులు వ్యవసాయ పనిముట్ల వాడకాన్ని గణనీయంగా ప్రవేశ పెట్టాల్సిన అవసరాన్ని గుర్తించి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రైతుబడి అగ్రిషో నిర్వాహకులను కొనియాడారు. అన్ని జిల్లాల్లో అగ్రిషోలు నిర్వహించాలని మాజీ మంత్రి నిర్వాహకులను కోరారు. రైతును రాజు చేసే దిశగా కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రైతుల సంక్షేమం కాకుండా రాజకీయ ప్రయోజనాల కొరకు ప్రస్తుత ప్రభుత్వం ఆరాటపడు తున్నదని అన్నారు.



## గుర్తింపు లేని వాహనాలకు వేలం

**జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జిల్లా పోలీసు శాఖ తనిఖీలలో పట్టుబడ్డ మరియు దొరికిన వాహనాలను ఎవరు సరైన పత్రాలు తెచ్చి తీసుకుపోనందున ఈనెల 30వ తేదీన వాటిని చట్ట ప్రకారం బహిరంగ వేలం వేయడం జరుగుతుందని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. ఇప్పటివరకు పోలీసు ఆధీనములో 76 వాహనాలు ఉన్నాయని, ఈ వాహనాలకు సంబంధించిన వివరాలను ఫేస్బుక్ / ట్విట్టర్ మరియు ఇతర సామాజిక మాద్యమాల్లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో 01-నాలుగు చక్రాల వాహనాము, 10- మూడు చక్రాల వాహనాలు, 65- ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు వివరించారు. ఈ వాహనాలన్నీ జడ్చర్లలోని పోలీసు శిక్షణా కేంద్రములో ఉంచినట్లు తెలిపారు. ఈ వాహనము సంబంధించిన ఇంజన్ నెంబర్, చాసిస్ నెంబర్ మరియు రిజిస్ట్రేసన్ నెంబర్ ల ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. వాహనం యొక్కఆర్‌సి సర్టిఫికట్లు తీసుకొని జిల్లా కేంద్రం లోని ఎస్ పి కార్యలయం లో నోడల్ ఆఫీసర్ బి. నగేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎంటిఓ) మహబూబ్ నగర్ సెల్ నెంబర్ (8712659329) కు సంప్రధించాలన్నారు . ఈ వాహనాలను ఎవరూ స్వీకరించని పక్షంలో వాటికి ప్రచురణ జరిగిన 14 రోజుల తరవాత అనగా ఈనెల 30వ తేదీన చట్టప్రకారం బహిరంగ వేలం వేసున్నట్లు ఎస్పీ తెలిపారు.

# చాయ్ చస్కా హెూటల్‌పై చర్యలు తీసుకోండి

**ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య**

**పుల్కల్ ఆగస్టు 18( జనం సాక్షి)**
చెత్తాచెదారం వెదజల్లుతో ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తున్న చాయి చస్కా హెూటల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు. అయిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. చౌటకూర్ మండలంలోని సింగూరు చౌరస్తాలో ఉన్న హైదరాబాద్ కు చెందిన చాయ్ చస్కా హెూటల్ లో వెలువడే చెత్త, చెదారాన్ని చుట్టుపక్కల



ప్రాంతాల్లో పోస్తున్నారని తెలిపారు. కుప్పలు తెప్పలుగా వ్యర్థాలను తెచ్చి పోస్తుండడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందన్నారు. హెూటల్ నుంచి వెలువడే వ్యర్థాలను చెత్త డంపింగ్ యార్డ్లో వేయాల్సి ఉన్నా సదరు హెూటల్ వాళ్ళు మాత్రం సమీపంలోనే పడేస్తున్నారన్నారు. దీనిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదన్నారు. చెత్త ఎక్కడ వేస్తారనేది యాజమాన్యం అనుమతి పొందే ముందే చెప్పాల్సి ఉన్నా చెప్పకపోయినా అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. హెూటల్ కు వచ్చే కస్టమర్ల కోసం కనీసం మూత్రశాలలను కూడా ఏర్పాటు చేయకుండా హెూటల్ ను నడుపుతున్నారన్నారు. హెూటల్ వ్యర్థాలను రోడ్ల వెంట వేయడం వల్ల ఆ ప్రాంతంలో తిరిగే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే హెూటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని ఆయన అన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సంపాదించిన విద్యార్థికి అభినందన

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ 14వ వార్డుకు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సంపాదించిన హరిప్రసాద్ ను వార్డు కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు సన్మానించి అభినందించారు. విశాఖ పట్నం గాజువాకలో జరిగిన కరాటే పోటీల్లో హరి ప్రసాద్ గోల్డ్ మెడల్ సాధించడం హర్షణీయం అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లి దండ్రులు అలివేలు భీమన్న, కతలప్ప, లైబ్రేరియన్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు





## ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలకు సేవా భావంతో వైద్యాన్ని అందించాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ ఆగస్టు 18 (జనం సాక్షి)**
ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు సేవా భావంతో వైద్యాన్ని అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . మహబూబ్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన బిందు హాస్పిటల్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా భావంతో, నాణ్యమైన వైద్యం అందించాలని, రోగులపై అధికంగా ఖర్చుల భారం పడకుండా చూడాలని ఆసుపత్రుల నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఆస్పత్రి ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు, సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ గణేష్ డాక్టర్ సునీల్, ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జె.రాంమోహన్, డాక్టర్ సామ్యుల్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా స్వరాజ్యం




జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
19.08.2024

# మీ రాజ్యం మీరేలండి

**అయ్యప్ప గారి స్వప్న**

నవలల్లో చాలా వరకూ కల్పనలకే ప్రాధాన్యముండవచ్చును కానీ, సామాజిక ఇతివృత్తం నేపథ్యంలో వచ్చిన నవలలు వాస్తవిక చిత్రణలకే ఎక్కువ ప్రాతినిథ్యాన్ని కల్పించేయి. సంఘటనాత్మక కథాకథనాలతో ప్రాత్రచిత్రణలతో నవలలు వెలుగుచూస్తూంటాయి. ఈ వ్యాసం సుప్రసిద్ధ- నవలారచయిత, వివిధ విశిష్టపురస్కారాల స్వీకర్త బండి నారాయణస్వామి "మిరాజ్యంమీరేలండి" నవలలో అనంతపురం జీవనానికి ప్రతింబింబంగా భాసిల్లే తావులను ఆవిష్కరిస్తుంది. నవల ప్రత్యేకతలు, నవలలో చిత్రితమైన సాంఘికజీవనవిధానాలు, అంటరానితనం, రాజకీయాది, పత్యం మొదలైన అంశాలను వివిధ కోణాలలో ఈ వ్యాసం చర్చిస్తుంది. ఉపోద్ఘాతం "ప్రజాకంటకుల గుండెల్లో తుపాకి చప్పుడు మోగింది. చీకటి నెత్తుటి మడుగులో తేలకుండా తూర్పున ఉదయం రానంది. ముఠానాయకులై తొంభైమంది భుజాలెక్కిన పదిమంది రెడ్లు, చౌదరీలు హఠాత్తుగా మానవతా వాదులై ప్రజాస్వామికులై హాహాకారాలు చేస్తుంటే మల్లయ్య అడుగుతీస్తున్నాడు. తన గ్రామ విముక్తి వైపు. అగ్రశూద్ర కులాల రాజకీయ ఆధిపత్యం నుంచీ జాతి ముఖం వైపు. అగ్రశూద్ర కులాల రాజకీయ ఆధిపత్యం నుంచీ జాతి ముఖంపై రుద్దిన బ్రాహ్మణ కుల సంస్కృతి నుంచీ రాజకీయ పాలెగాళ్ళకు నిచ్చెనగా మారిన దళిత రౌడీల విషాదచరిత్రల నుంచీ తన కాళ్ళను పెల్లగించుకొని తీస్తున్నాడు మల్లయ్య. ప్రభుత్వ ఆస్తుల్ని దోచుకుతినే దొరల్ని గాడిదల మీద ఊరేగించే ప్రజాకోర్టుల వైపు. దళితుడు మరో దళిత కులం పట్ల అనుకంపన చెందే ఔన్నత్యం వైపు. సనాతన సంస్కృతిని చెమట పరం చేసే శూద్రకులాల మూలం వైపు. వ్యక్తిగతపు 'నేను'ను విచ్ఛేదమ్ చేసుకునే అద్వైత చింతన వైపూ, కమ్యూనిస్ట్ సమాజం వైపు" (నారాయణస్వామి, బండి., మీ రాజ్యం మీరేలండి, పుట. 191) అంటూ ఒక సామాన్యవ్యక్తి ఎలా చైతన్యవంతుడయ్యాడో తెలిపాడు సుప్రసిద్ధ నవలాకారుడు బండి నారాయణ స్వామి. అనంతపురం జిల్లా సమాజ దర్పణంగా రూపుదిద్దుకున్న ఈ నవలకు మాదిగ వడ్డెర, కురుమ, దూదేకుల, చాకలి వంటి శూద్రకులాల సజీవ సమాజ జీవనచిత్రణ ఆయువుపట్టుగా ఉంది. రెడ్డి, కమ్మ బ్రాహ్మణ వంటి ఆధిపత్యకులాల వ్యవహార సరళిని కూడా రచయిత ఇందులో లోతుగా చర్చించారు. మాదిగ దేవన్న, బోయ భూమయ్య, వడ్డెలోకప్ప, గొర్లతిరుపాలు వంటి తొలితరం మనుషులు, పండయ్య(మాదిగ), మల్లయ్య(బోయ), విరూపాక్షి (వడ్డెర), వెంకట లక్ష్మి (మాదిగ) వంటి రెండో తరం వారు, గోవిందు (చాకలి), భాస్కర నాయుడు (లింకుల చౌదరి) వంటి రౌడీలు, దళారీలూ, రాజారెడ్డి, కొండారెడ్డి, గంగుల రెడ్డి, వీరప్ప నాయుడు, గరుడ శేఖర నాయుడు వంటి ఆధిపత్య పాలక కులాలకు చెందినవారు ఈ వాస్తవిక నవలలో మనకు తారసపడతారు. సుమారు (1970–2000) మూడు దశాబ్దాల రాజకీయ సాంఘిక జీవనం ఈ నవలలో చిత్రితమైంది. ఈ జీవనం రాయలసీమ అందులోనూ ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రజల జీవనంగా ఉంది. అనంతపురం పట్టణానికి సమీపంలో పండమేరు గ్రామం వుంది. పండమేటి స్వామి సమాధ్హిదగ్గరే గుడి వెలుస్తుంది. అంటరానితనం కారణంగా మాదిగలకు ఈ గుడిలో ప్రవేశం లేదు. మిగతా అన్ని కులాల వాళ్ళకు గుడిలో స్వామి దర్శనం ఉంటుంది. తర్వాత పండమేటి గ్రామానికి తూర్పు దిక్కున వందమైళ్ల అవతల ఒక కుగ్రామంలో తాళప్రతాలుదొరికినాయి, "ఆ తాళపత్రాల్లో పండమేటిస్వామి గురించిన శతక పద్యాలున్నాయి. ఆ పద్యాల్లో పండమేటి స్వామి పుట్టిన ఊరు చిత్రచేడు అని, అతని పూర్వనామం కేశన్న అని, కులం మాదిగ, గోత్రం మందల అని తెలిసి పండమేటి ప్రజల్ని ఆశ్చర్యపరిచింది." దీనితో మధ్యలో పండమేటి స్వామి స్వయానా మాదిగ కులస్తుడనే నిజం వెలుగు చూస్తుంది. రెడ్లు, కమ్మలు ఏకమై వ్యతిరేకించినా, లెక్కచేయక మాదిగలు మొదటిసారి గుడిలోకి ప్రవేశించి తమ స్వామిని దర్శించుకుంటారు. ఈ ఘటనతో మాదిగలకు, బోయ, కురుమ, ఈడిగ, వడ్డెర వంటి ఇతర కులాలకు చెందినవారికీ మధ్య ఉన్న అంటరానితనం మూలంగా ఏర్పడిన అగాధం క్రమంగా తొలగిపోతుంది. ఇందులోని వస్తువు ఇదే అయినా దీనికి అనుబంధంగా అనేక సామాజికాంశాలు ముడిపడి ఉన్నాయి.



2. పేదరికంలో భార్యాభర్తలు: ఈ నవలలో పేదదంపతుల బంధం అద్భుతంగా చెప్పబడిరది. "ఒకసారి ఇరుగు పొరుగు వాళ్ళు తీర్థయాత్రలకు పోతుంటే పెద్దక్క కూడా పోయింది. మహానంది, అహెూబిలం, శ్రీశైలం, యాగంటి, బ్రహ్మంగారి మఠం, అన్నీ దర్శించుకొని వచ్చింది. తీర్థయాత్రలకు మున్నూరు రూపాయల ఖర్చు పెట్టుకొని వచ్చింది. ఆమే తీర్థయాత్రలకు పోయిన ఆ మూడు రోజులూ ఉత్తపేయితిప్పన్న ? నా భార్య తీర్థయాత్రలకు పోయిందీ, నా భార్య తీర్థయాత్రకు పోయిందీ! అని ఊర్లో అందరికి చెప్పి సంతోషపడినాడు. పెద్దక్క మహానంది నుంచి తెచ్చిన విబూది పండునీ, శ్రీశైలం నుంచీ తెచ్చిన ప్రసాదాన్నీ అహెూబిలం నుంచి తెచ్చిన నరసింహస్వామి పటాన్ని పిల్లోడు చూసినట్టు అబ్బురంగా చూసినాడు తిప్పన్న. తన తీర్థయాత్రల విషయాన్ని తన మొగుడు ఊరందరికి చెప్పుకుని సంతోషపడిన వైనాన్ని విని పెద్దక్క భోరుమని ఏడ్చిందంట. అయ్యో! పాపిష్టి దాన్ని! నా మొగుడు ఎంత తిక్కోడు అయితే మాత్రం, ఆయన్ని విడిచిపెట్టి తగుదునమ్మా! అని నేను ఒక్క దాన్నే తీర్థయాత్రలకు పోవల్లా? అయ్యో! నా తిక్క మొగున్ని పిల్చుకొని పోతే, ఇంకో మూడు నూర్లు ఖర్చు అయిపోతాయి కదా అనుకున్న లోభిముండని! భగవంతుడు నన్ను చెమిస్తాడా?" (అదే. పుట. 5) అని పశ్చాత్తాప పడుతుంది. ఈ సన్నివేశంలో నిరక్షరాస్యులైన దంపతులకు ఒకరిపై మరొకరికి ఎలాంటి ప్రేమానురాగాలున్నాయో నవలాకారుడు అద్భుతంగా చెప్పాడు. అదే ధనవంతులకు ఈ అక్షరాస్యులకు, ఉద్యోగులకు ఇలాంటి బంధమున్నట్లు చెప్పడం సాహసమే అవుతుంది. అంటరానితనం ఎంత దారుణంగా ఉందో బండి నారాయణ స్వామి స్పష్టంగా పేర్కొన్నాడు భూమయ్య అనే వ్యక్తి తన తమ్ముణ్ని ఇలా మందలిస్తాడు. "ఒలే! మాదిగొల్లతో సావాసాలేందిరా? బోయోల్లతో తిరుగు, వడ్డేవాల్లతో తిరుగు, గొల్లొల్లతో తిరుగు, పోయి పోయి మాదిగోల్లతో, మాలోల్లతో తిరుగుతానంట వేందిరా! ఈ కులాలన్నీ దేవుడు ఎందుకు పెట్టినాడు? నువ్వు బోయెల్లలో పుట్టుపో! నువ్వు రెడ్లలో పుట్టుపో! నీవు బాపనోల్లలో పుట్టుపో అని ఏ కులంలో పుట్టాల్సిన వాన్ని ఆ కులంలో ఎందుకు పుట్టిస్తాండాడు? ఒరే మల్లిగా, మనం మనుషులం. దేవుడు పుట్టీకపోతే మనం యాడుండేవాల్లం. ఈ పొద్దు నాలుగచ్చరాలు సదువుకున్నావో, లేదో కులం లేదు, గిలం లేదు అని వితండవాదం చేస్తావా? అసలు కులాలు పెట్టిందెవడ్రా దేవుడు! దేవుని కంటే నీకెక్కువ తెల్సా అని ఖయ్యిఖయ్యిమని లేచేవాడు. తమ్ముని మీదికి పూజారి భూమయ్య" (అదే. పుట. 21) అంటాడు. నవలాకారుడు బండి నారాయణ స్వామి. అనంతపురం జిల్లాలో అంటరానితనం ఏ స్థాయిలో ఉందో ఈ ఒక్క ఘటన చాలు చెప్పడానికి ఒక్క అనంతపురంలోనే కాదు రాయలసీమంతా ఇదే పరిస్థితి ఉంది. ఒక దళిత బాలునికి అగ్రవర్ణాల వారు బాత్‌రూంలో భోజనం పెడతారు. ఆ ఘటనతో ఆ బాలుడు ఎంతగానో ఆవేదన చెందుతాడు. ఈ విషయాన్ని రచయిత బండి నారాయణస్వామి ఇలా తెలిపాడు. "ఏం పాండూ! బాగున్నావా? అంది. ఈ మధ్యమన ఇంటికి రావడం లేదు? అని అడిగింది?. ' ఒరే పాండూ, రారా! ఈ బాత్‌రూమ్‌లోకి రా ' అని గునగునగా అరిచి బాత్ రూమ్‌లోకి దారి తీసింది. తనుబాత్ రూమ్‌లోకి పోతూనే ఆ ఇస్తరాకును తన రెండు చేతుల్లో పెట్టి, ఆప్యాయంగా తినరా, పాండూ! తిను నీళ్ళు తెస్తాను! అని వెళ్ళిపోయింది. అంత వరకూ తను గుప్త పక్కన కూర్చుని భోజనం చేయబోతున్నాడనే అనుకున్నాడు. బాత్ రూంలో అన్నం తినేదాన్ని ఊహించుకోలేక పోయినాడు. తనను వీళ్ళ భోజనానికి ఎందుకు పిల్చల్ల ఇంత అవమానం ఎందుకు చేయల్ల అనుకున్నాడు వెంటనే ఛ అవమానమా గుప్త ఎట్లాంటివాడు? గుప్త తల్లి ఎట్లాంటిది? ఎంత మంచి వాళ్ళ తనని ఎందుకు అవమానం చేస్తారు అనుకొని తింటాడు. ఇంకెప్పుడూ నాతో మాట్లాడొద్దు! ఏమీ? మీరంతా చాలా ఛీప్ మనుషులు అన్నాడు మా అన్న. నువ్వు అట్లాంటి వానివి కాదని వాదించినాను. రుజువు చేస్తే పాండుగానితో స్నేహం విడిచి పెడతావా అన్నాడు మా అన్న. నేను నీ మీద నమ్మకంతో ఒప్పుకున్నాను. మా అన్నే కరెక్ట్! నీవు చాలా ఛీప్ నా కొడుకువి! ఎంత చీప్ నా కొడుకువి కాకపోతే అన్నానికి మొగం వాచినట్లు అట్ల బాత్‌రూములో తింటావు? ఛూ! ఛూ! ఇంకెప్పుడూ నాతో మాట్లాడొద్దు?" (అదే. పుట. 39) అంటూ దళితుడైన పాండుకు బాత్ రూంలో భోజనంపెడతారు. ఇలాంటి అమానవీయ మనస్తత్వం గల మనుషులు కూడా ఉన్నారు. బొడ్డురాయికి ఒక దళిత బాలిక నీళ్ళు పోసిందని తెలుసుకున్న అగ్రవర్ణ స్త్రీ ఆ విద్యార్థిని తీవ్రంగా మందలిస్తుంది. దాంతో ఆ బాలిక భయపడి దూరంగా వెళ్ళిపోతుంది. ఈ విషయాన్ని రచయిత బండి నారాయణ స్వామి ఇలా తెలిపాడు."ఊర్లో ఇంతమంది ఉండారు. ఒక్కరంటే ఒక్కరన్నా ఆ పాప మాదిగోల్ల పాప అని కనిపెట్టలేక పోయినారా? అని తనపక్కన నోర్లు తెరుచుకొని నిలబడిన ఆడవాళ్ల మీద రంకెలేసింది. రెడ్డెమ్మ బొడ్డురాయికి నీళ్ళు పోసే బడి పిల్లోల్ల వైపు తిరిగి, పొండి పొండి యానీళ్ళుపోయద్దు పొండి. ఒక మాదిగ దానితో మైల పడిపోయినంక, ఇంక ఎన్ని నీళ్ళ బిందెలు గుమ్మరిస్తే ఏం ఫలితమొచ్చే. పొండి, పొండి అని ఉక్రోషం పట్టలేక ఏడుస్తున్న జీతగాళ్ళ వెంకటలక్ష్మి నెత్తి పునక మీద ఇంకో ఏటు వేసింది. ఆ తరువాత ఆ పిల్లని కట్టడి చెయ్యకుండా పెంచుతున్నారని జీతగాళ్ళ వెంకలక్ష్మి అబ్బనూ, అమ్మనూ, వంశాన్నీ, కులాన్నీ తిట్టి తిట్టిమెటికలు విరిచి శాపనార్థాలు పెట్టి వెళ్ళిపోయింది. ఆ విధంగా జీతగాళ్ళ వెంకటలశస్వ స్వరూపజ్ఞానం పొందేదానికి అంకురార్పణ చేసిన ఆది గురువు రెడ్డెమ్మ!" (అదే. పుట. 87) అంటూ రచయిత తెలిపాడు దైవం దగ్గర కూడా ఇంత వర్ణ వివక్ష చూపడం అత్యంత హేయం. బుద్ధి తెలిసి, తెలియని పిల్ల పట్ల అంత కోపం చూపడం దారుణం. దీనిని అమానుషంగా పేర్కొనవచ్చు. పసిబిడ్డల మనస్సును గాయపరచడమే కాకుండా భౌతికంగా దాడి చేయడం హీనమైన చర్యగా భావించాల్సి ఉంది. ఒక పక్క దళితులపై ఆధారపడి జీవిస్తూ ఆ దళితుల పైన్నే అగ్రవర్ణాల వారు దాడులకు పాల్పడుతున్నారు. అది మానసికంగా, శారీరకంగా కూడా కావచ్చు. దళితుల శ్రమలేకపోతే అగ్రవర్ణాలకు తిండి ఉండు. దాంతో ఆకలితో అలమటించి చావాల్సిందే. ఈ సత్యం దళితులకూ, అగ్రవర్ణాలకు కూడా తెలుసు. అయినా దళితులు ఎప్పుడూ సహాయనిరాకరణ పాటించలేదు.

4 మనిషి మలాన్ని ఎత్తుట: గతంలో అంటే ఐదు దశాబ్దాలప్పుడు మనిషి మలాన్ని దళితులు ఎత్తి గంపలో వేసుకొని మోసుకొని పోయేవాళ్ళు. ఈ విషయాన్ని బండి నారాయణ స్వామి ఇలా అంటాడు. "ఒక చేతికి ఇనుప గంప తీసుకొనేవాడు. ఇంకో చేతికి ఇనుపరేకు తీసుకునేవాడు. వీధిలోని జనాలు ఊపిరి బిగపట్టుకొని, ఆడవాళ్ళు ముఖం వికారంగా పెట్టి పైట చెంగుతో ముక్కు మూసుకొని గబగబ అడుగులేస్తూ పారిపోతుండగా, పండయ్య పెద్ద నాయన రోడ్డు వైపు నింపాదిగా నడిచి, చేతిలోని రేకుతో దొడ్డిలోని అమేధ్యాన్నంతా గంపలోని నూక్కోనొచ్చి నిర్వికారంగా ట్రాక్టరులోని డ్రమ్ములు నింపుతుండేవాడు. అదంతా తలచుకునేదానికి ఒకప్పుడు పండయ్యకు ఇష్టముండేది కాదు. ప్రస్తుతం అతనికి ఏమనిపిస్తుందంటే కడుపులోని పెద్ద పేగుల్లోనే అది తయారై ఉన్నప్పుడు లేని అసహ్యం, అది కాస్తా బైట పడినప్పుడు మాత్రం ఎందుకు కలగాలో? ఒక వేళ కలిగిందో అనుకో, శుభ్రం చేసేవాన్ని చూసి ఎందుకు అసహ్యించుకోవాలో? పుండును ముట్టుకొని పరీక్షించి శుభ్రం చేసే డాక్టర్ని గౌరవించారు గానీ, ఆమేధ్యాన్ని ఊడ్చేసి, శుభ్రం చేసే వాన్ని గౌరవించరు.ముగింపు: ఈ నవల మాదిగల చైతన్యానికి సంకేతంగా నిలుస్తుందనీ, అనంతపురం జిల్లా ప్రజా జీవనానికి ప్రతిబింబంగా నిలుస్తుందనీ, ఈ నవలలోని వస్తువు భావికాలంలో చరిత్రకారులకు ఆధారంగా నిలబడుతుందని చెప్పవచ్చు. దీనికి హేతువుగా నారాయణ స్వామికి సమాజం పట్ల ఉన్న అవగాహన, సామాజిక స్పృహయేనని చెప్పవచ్చు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

శంకరపట్నంలో మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గోదావరిఖనిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ శిరీష సంజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు తదితరులు పాల్గొన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ఎల్లమ్మ గుడి వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఎడపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఎడపల్లి గౌడ సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు మంథని పట్టణంలోని పాపన్న విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.బోధన్ మండలంలోని లంగ్దాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలో బోధన్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కల్లు డిపోలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను తెలంగాణ కల్లు వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు తెలంగాణ కల్లు వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలు ఘటించారు. గాంధారి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సుల్తానాబాద్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. నారాయణ రావుపల్లిలో,గట్టేపల్లిలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొనరావుపేట మండలం బావుసాయిపేటలో గౌడ్ సంఘం సభ్యులు,బహుజన నాయకుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి వెంకటేశం గౌడ్ పూలవేసి నివాళులర్పించారు. సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట మహ్మాదాపూర్ గ్రామాల నడుమ ఉన్న కొమ్ము గుట్ట పై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి హుస్నాబాద్ నియోజక వర్గ గౌడ కమిటీ చైర్మన్ మార్క అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు



ఆర్మూర్‌లో..




సుల్తానాబాద్‌లో..



బోధన్‌లో..



కోనరావుపేటలో..



గాంధారిలో..



గోదావరిఖనిలో..



శంకరపట్నంలో..





మంథనిలో..



ఎడపల్లిలో..



సైదాపూర్‌లో..

# బద్దిపోచమ్మ భక్తుల ఇబ్బందులు తీరేదెన్నడో..!?

## నత్తనడకన ఆలయ విస్తరణ పనులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
రాష్ట్రంలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ రాజన్న అనుబంధ ఆలయం శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతుండడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు.రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. వీరిలో మెజారిటీ భక్తులు శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణలో భాగంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వీటీడీఏ గతంలో ప్రణాళికలు రూపొందించింది.ఆలయ విస్తరణ పనులకు రూ 20 కోట్లు మంజూరు కావడంతో సేకరించినటువంటి స్థలంలో పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పిల్లర్ల దశలో పనులు కొనసాగుతున్నాయి.గత ప్రభుత్వంలో మంజూరైన రూ 20 కోట్లు వెనక్కి మళ్ళీ పోవడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తిరిగి రూ 20 కోట్లు మంజూరు చేయించారు.గుంటన్నర స్థలంలో ప్రస్తుత ఆలయం ప్రస్తుతం శ్రీ బద్ది పోచమ్మ ఆలయం గుంటన్నర స్థలంలో ఉంది.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చినటువంటి భక్తులు బోనాలు,పట్నాలు,బెల్లం శాఖ తదితర మొక్కులు చెల్లించుకుంటారు.ఆలయం ఇరుకుగా ఉండడంతో మొక్కులు చెల్లించుకునే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఆలయ విస్తరణ చేపట్టాలని భక్తుల నుంచి ఎన్నో ఏళ్ల నుండి డిమాండ్ ఉంది.ఇందుకోసం ఆలయ చుట్టూ వున్న ఇండ్ల స్థలాలలో భాగంగా ఎకరం స్థలాన్ని గత ప్రభుత్వం సేకరించింది. సుమారు 40 మంది ఇండ్ల నిర్వాసితులకు రూ17.50 కోట్లను చెల్లించారు. ఒక ఎకరంలో ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు ప్రస్తుతం కేవలం గుంటన్నరలో ఉన్న ఆలయాన్ని ఒక ఎకరం స్థలంలో విస్తరించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుంది. నాలుగు దిక్కుల్లో రాజ గోపురాలు ప్రాకారాలు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు అత్యంత వైభవంగా సమర్పించే బోనాల మండపం, పట్నాల మండపం, క్యూ లైన్ ఏర్పాట్లు, బుకింగ్ కౌంటర్, మూత్రశాలలు,మరుగుదొడ్లు భక్తుల అవసరాల కోసం కల్పించనున్నారు. మొన్నటి వరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉందన్న కారణంతో పనులు చేపట్టలేదు. ఎన్నికలు ముగిసి నెలలు గడుస్తున్న పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయి.ప్రస్తుతం పిల్లర్ల దశలోనే పనులు కొనసాగుతుండడంతో త్వరితగతిన పనులు పూర్తిచేసి ఆలయ విస్తరణ చేపడితేనే అమ్మవారి దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

### పూర్తి రుణమాఫీ కాలే..

**శ్వేతపత్రం విడుదల చేయాలి:కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో ఆగస్టు 18. (జనంసాక్షి)**
రైతుల రుణాలు 70% కూడా మాఫీ కాలేదని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి, బిజెపి నాయకులు బండి సంజయ్ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలోనీ శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో జరుగుతున్న చండి మహా యాగంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి రాష్ట్ర బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పి 16,000 కోట్లు మాత్రమే మాఫీ చేశారని ఆరోపించారు. 70% రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన టిఆర్ఎస్ మాటలు నమ్మి అప్పుల పాలైన రైతులు రెండు లక్షలు మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



### అందరికీ విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
మధ్యంతరంగా ఆగిన విద్యను కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ అవకాశం కల్పిస్తుందని దూర విద్యా విధానంలో కొనసాగే ఈ అవకాశాన్ని చదువుకోవాలని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఓపెన్ స్కూల్ పోస్టర్ ను అయన ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్లో విద్యనభ్యసించి పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్ సర్టిఫికెట్లతో సమానంగా అన్ని ఉద్యోగ పదోన్నతుల్లో ఉపయోగపడతాయన్నారు. సీనియర్ అడ్వకేట్ రేగుల దేవేందర్ మాట్లాడుతూ అక్షరాస్యతను పెంచుతూ పనితో పాటు చదువుకోవాలని వారికి ఓపెన్ స్కూల్ చక్కని అవకాశం అన్నారు. ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ మహిళలకు, పలురకాల వృత్తుల్లో,వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు,వివిధ సంఘాల సభ్యులకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశమన్నారు. ఇలాంటి అపరాధరూ లేకుండా ఈ నెలాఖరు వరకు ప్రవేశాల గడువు ఉందని వివరించారు.



### కమలా హారిస్‌పై ట్రంప్ వ్యక్తిగత విమర్శలు

కమలా హారిస్ నవ్వడంపై నిషేధం ఉందని వ్యాఖ్యానించారు. దీంతో ఆమె నోరు మూసుకుని తిరుగుతోందని.. ఆమె నవ్వాలని.. తాను కూడా అదే కోరుకుంటున్నానని వెటకారంగా పేర్కొన్నారు. టైమ్ మ్యాగజైన్ వద్ద కమలా హారిస్ ఫొటోలే లేవని ఎద్దేవా చేశారు. వారి కళాకారులు మాత్రం ఆమె డ్రాయింగ్ వేస్తారన్నారు.కమలా ఏ విషయాన్నైనా చెత్తగా చెబుతారని ట్రంప్ విమర్శించారు. ఆమె మాటాల్లోనే అబద్ధాలు దొరికిపోతాయని పేర్కొన్నారు. అమెరికాలో ఉద్యోగాలు పెంచడానికే విదేశాలపై టారిఫ్‌లు విధిస్తామన్నారు. కమలా హారిస్ మార్క్సిస్ట్ పాలసీలను అనుసరిస్తారని.. ఆమె తండ్రి కూడా మార్క్సిస్ట్ ఎకనామిక్ ప్రొఫెసరన్నారు. అమెరికా కలలను జోబైడెన్-హారిస్ చంపేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను బైడెన్‌కు వ్యతిరేకంగా బరిలోకి దిగానని.. హఠాత్తుగా ఏమైందో కానీ.. ఇప్పుడు హారిస్‌పై పోటీ చేస్తున్నాన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
19 ఆగష్టు 2024
తెలంగాణ

# వ్యవసాయం మనదేశానికే జీవనాధారం

## శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి




**నల్లగొండ బ్యూరో,ఆగస్టు18, (జనంసాక్షి):** వ్యవసాయం మన దేశానికి జీవనాధారమని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఉన్నారు.ఆదివారంనల్గొండ పట్టణంలోని నాగార్జున కళాశాలలో జరుగుతున్న "రైతుబడి అగ్రి షో ముగింపు కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని,ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాగస్వాములకు అయిన వివిధ కంపెనీలకు,ప్రతినిధులకు సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వ్యవసాయం అనేది మన దేశానికి ప్రధాన జీవనాధార మన్నారు. ఒకప్పుడు చేసే వ్యవసాయానికి నేడు చేసే వ్యవ సాయానికి చాలా మార్పులు వచ్చాయన్నారు. ఈ రోజుల్లో వ్యవసాయం లాభసాటిగా ఉందన్నారు. అధునాతన పద్ధతు లు , నూతన యంత్రాల వాడకం సరిగ్గా తెలుసుకుని వ్యవ సాయం చేసే వారు ఆదాయాన్ని పొందుతున్నారని ఆయన చెప్పారు.చాలా మంది యువకులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలను సైతం వదిలి అధు నాతన పద్దతులలో వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తు న్నారన్నారు. ఎంతో శ్రమించి అన్ని కంపెనీలను ఒప్పించి ఇంత పెద్ద వ్యవసాయ ప్రదర్శనను ఏర్పాటు చేసిన రైతుబడి రాజేందర్ రెడ్డిని అభినంది స్తున్నట్లు చెప్పారు.వ్యవసాయ కూలీలు దొరక్క పోవడం అనేది ప్రధాన సమస్యగా ఉందని,ఆ సమస్యను అధిగమించేందుకు అధునాతన యంత్ర పరికాలను వాడే పద్ధతు లను తెలుసుకోవాలని ఆయన తెలిపారు.రైతులకు మేలు చేసే కార్యక్రమాలను నిర్వహిం చేందుకు ఎప్పుడు తన వంతు సహకారం అందిస్తానని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ ఖయ్యుమ్ బేగం, సీనియర్ నాయకులు యామ దయాకర్,అయితగొని స్వామిగౌడ్, మందాడిమధుసూదన్రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలు అస్వస్థత

- వరి పొలంలో రసాయనిక ఎరువులు చల్లుతూ అస్వస్థకు గురైన తొమ్మిది మంది వ్యవసాయ కూలీలు
- వైద్య సేవల కోసం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



**కల్లూరు ఆగస్టు 18 (జనంసాక్షి):** తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామానికి చెందిన 9 మంది వ్యవసాయ కూలీలు అన్నారు గూడెం లోని ఓ రైతు కు చెందిన వరి పొలంలో రసాయనిక ఎరువులు , గుళికలు కలిపి చల్లుతూ వాంతులు తలనొప్పి కడుపునొప్పితో అస్వస్థతకు గురైన సంఘటన ఆదివారం జరిగింది. సంఘటనకు సంబంధించి బాధితులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి చెందిన ఖమ్మం పాటి పాపారావు , కర్ల కంటి శ్రీను ,కొమ్మనబోయిన భద్రయ్య, కిన్నెర కృష్ణ , తేళ్ల పుట్టలక్ష్మణ్ ,పెద్ద బోయిన పవన్, గడ కొట్టి భద్రాజి , పమ్మి వేణుగోపాలకృష్ణ ,కొలికెపోగు గోపాలకృష్ణ. తదితరులు బ్రతుకుతెరువు కోసం రోజువారి వ్యవసాయ కూలి పనులలో భాగంగా తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రైతు దొడ్డ సత్యనారాయణ వరి పంట పొలంలో రసాయనిక ఎరువులు చల్లడం కోసం ద్విచక్ర వాహనాలపై బయలుదేరి వెళ్లారు. వరి పొలం సమీపంలో ఖా ళీ ప్రదేశంలో ఒక పర్దాపై రసాయనిక కాంప్లెక్స్ ఎరువులు యూరియా, డిఏపి, తో పాటు గుళికలను కలిపి బస్తా సంచులలో నింపుకొని పంట పొలంలో చల్లుతున్నారు. ఇదే తరుణంలో వాతావరణం లోని ఎండ వేడిమికి, మిక్సింగ్ చేసిన రసాయనిక ఎరువుల ఘాడత వలన ఒక్కొక్కరుగా వాంతులు చేసుకొని తలనొప్పి కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ అస్వస్థకు గురయ్యారు. దీంతో పరిస్థితి గమనించిన రైతులు సకాలంలో స్పందించి అస్వస్థకు గురైన బాధితులను కూలీల అభ్యర్ధన మేరకు ఆటోలలో నూతనకల్లు గ్రామం తరలించి ఆర్ఎంపీ వద్ద ప్రాథమిక వైద్యం చేయించారు. తదుపరి మెరుగైన వైద్యం కోసం 108 సహాయంతో పలువురు బాధితులను, , అదేవిధంగా నూతనకల్లు గ్రామానికి చెందిన సోషల్ వర్కర్ వరికొల్లు రమేష్ సొంత ఆటోలో నలుగురు బాధితులు కుటుంబ సభ్యులనుకల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ వైద్యులు డాక్టర్ రమేష్, పీహెచ్సి వైద్యులు శ్రీవిద్య , శ్రీ జన్య, , తల్లాడ వైద్యులు గోపి తదితరులఆధ్వర్యంలో వైద్య సిబ్బంది , అస్వస్థతకు గురైన బాధితులకు , ఆర్ ఎల్ , డిఎన్ఎస్ వంటి గ్లూకోజ్ లెక్కిస్తూ కడుపునొప్పి తలనొప్పికి సంబంధించి యాంటీబయటిక్ ఇంజక్షన్లు చేస్తూ డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వ్యవసాయ కూలీలు అస్వస్థతకు గురై కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరిన సమాచారాన్ని తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తక్షణమే స్పందించి వైద్యులతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి, భాగం ప్రభాకర్ చౌదరి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, బొల్లం రామారావు, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాజీ బాయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనకల్ గ్రామానికి చెందిన గణేషుల రవి, మట్టా రామకృష్ణ, పరిమి భరత్, షేక్ ఉస్మాన్, బొల్లం ఉపేందర్, ఎస్ కే రహమత్, తు రాబు అలీ, సాంబ శివ రావు, సుబ్బారావు, కాంతారావు, సురేష్ బాబు, వంశీ, శ్రీకాంత్, నరేష్. తదితరులు బాధితులను పరామర్శించి ఓదార్చారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.



# సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి గొప్పది

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న పోరాడు స్ఫూర్తి గొప్పదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జన్మదిన వేడుక లను బొమ్మనపల్లి గ్రామంలోని కాటమ్మ మర్రి వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. బొమ్మనపల్లి గౌడ సంఘం అధ్యక్షులు నలమాస్ శంకర్ గౌడ్, బుర్ర ధర్మయ్య గౌడ్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు లతోపాటు పలువురు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమ గురించి వివరించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ దాత ఆకుల నాగేశ్వరరావును బొమ్మనపల్లి గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. నూతనంగాఇటీవల టేకులపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన గుర్రం శ్రీనివాస్ గౌడ్ను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దోర్నాల విజయ మోహన్రావు, నారం దాస్ స్వామి, కిషన్ నాయక్, యాసారపు నరస య్యగౌడ్, బుర్ర మోహన్ రావు గౌడ్, యాసారపు రాజేందర్ గౌడ్, బండి శంకర్ గౌడ్, మొగలిగాని శ్రీనివాస్ గౌడ్, వల్లాల కృష్ణగౌడ్, బండి రాజేష్గౌడ్, యాసారపు మహేష్గౌడ్, మొగల్ గాని రాజు గౌడ్, నల్ల మాసు మల్లేశం గౌడ్, వీరసరపు మధు గౌడ్, బొమ్మగాని లింగ య్యగౌడ్ తదితర గౌడసంఘ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్టాండ్ కు దారేది..

- నిబంధనలకు విరుద్ధంగా గంటల తరబడి రోడ్లపైనే దర్జాగా వాహనాలు పార్కింగ్
- బస్టాండ్ లోకి ప్రయాణికులు, బస్సులు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు..
- రోడ్డుకు ఇరువైపులా ఇష్టా రాజ్యాంగ పార్కింగ్.. • రోడ్డు ఆక్రమించిన వ్యాపారులు..





**దేవరకొండ,ఆగష్టు 18 (జనంసాక్షి):** దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త బస్టాండ్ కు వెళ్లే ప్రయాణికులు మరియు బస్సులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రయాణికుల కోసం ఆర్టీసీ అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. నిత్యం పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాణిజ్య అవసరాల నిమిత్తం పట్టణానికి వచ్చి పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసుకోవాల్సి వస్తుంది. అక్రమ పార్కింగ్లకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా గంటల తరబడి రోడ్లపైనే దర్జాగా వాహనాలు పార్కింగ్ చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తోపుడు బండ్లు చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించుకొని, వ్యాపారాలు చేస్తుండడంతో రహదారులు ఇరుకుగా మారి వాహనాలు ముందుకు పోలేని పరిస్థితి నెలకొంటుంది. కొన్నిసార్లు దారి ఇవ్వాలని అడిగితే గొడవకు దిగుతున్నారని వాహన చోదకులు వాపోతున్నారు. ట్రాఫిక్ సమస్యతో కొనుగోలు దారులు దుకాణాలకు రావడంలేదని, లక్షలు పెట్టుబడి పెట్టి వేలల్లో అద్దెలు చెల్లిస్తున్న తాము నష్టాలను చవి చూడాల్సి వస్తుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ పార్కింగ్ లకు కారణం అవుతున్న టీ స్టాల్స్, వాణిజ్య సము దాయాలు, వ్యాపారులతో సంబంధిత అధికారులు మాట్లాడి వారి షాపుల ముందు అక్రమ పార్కింగ్లు జరపకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే కొంతమేర ట్రాఫిక్ సమస్యలను నివారించవచ్చు అని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధి కారులు స్పందించి ప్రయాణికులకు నడిచేందుకు, బస్సుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**తల్లాడ రమేష్ బాబు దేవరకొండ డిపో మేనేజర్ వివరణ :**

కొత్త బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్య ఉన్న మాట వాస్తవమే ఇది మా దృష్టిలో ఉంది. పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. వారి సహకారం తీస్కొని చర్యలు తీసుకుంటాము. వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తాము. నో పార్కింగ్ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తాం. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా సిబ్బందితో పర్యవేక్షించి తగు చర్యలు తీస్కుంటామని తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనసాగించాలి

## అదనపు కలెక్టర్ టి పూర్ణచంద్ర



**నల్లగొండ బ్యూరో,ఆగస్టు18,(జనంసాక్షి) :** సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని అందరూ కోసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించు కొని ఆదివారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అతి సామాన్య కుటుంబంలో పుట్టి కుల వృత్తిని చేసుకుంటూ ఆనాడు కొంతమంది బడుగు,బలహీన వర్గాల పై చేసే అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.తన శక్తి యుక్తులతో వీర సైనికుడులా మారి ఒక శక్తిగా ఎదిగి అన్యాయాలు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత సర్వాయి పాపన్నది అని అన్నారు.తన సైన్యంతో అప్పటి ప్రభుత్వాలను గడగడలాడిం చారని, 20దుర్గాలను జయించా రన్నారు. సర్వాయి పాపన్న చక్రవర్తులు, రాజులు, సైన్యాల కుటుంబంలో పుట్టలేదని,మాములు కుటుంబంలో పుట్టి సామ్రాజ్యాన్ని స్థాపించి రాజై కీర్తి ప్రతిష్టలు పొందారని,అంతేకాక విదేశీ దండయాత్ర లు సైతం ఎదుర్కొని నిలబడి తన సామ్రాజ్యాన్ని పటిష్టం చేశాడని అన్నారు. అలాంటి సాహస వీరుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్,గౌడ సంఘం,బిసి సంఘాలనాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు సర్వాయి పాపన్న 374వ జయంతి శుభాకాంక్షలు

**గుర్రంపోడు ఆగస్టు 18 జనంసాక్షి**

విజయం సాధించినవారి గురించే రాయబడిందే చరిత్ర అయ్యింది. క్షత్రియ రాజులు, అగ్రవర్ణ భూస్వామ్య కులాలవారు వారి ఎదుగుదలకు చేసే ఆక్రమణలు, దోపిడీలు, లూటీలను చరిత్ర గొప్ప పోరాటాలుగా, వారిని పోరాట యోధులుగా చిత్రీకరించింది. వారి ఆధిపత్యాన్ని ఎదిరించిన సర్వాయి పాపన్నను దోపిడీ దొంగగా చిత్రీకరించింది. సర్వయ్య పాపన్న గౌడ్ గ్రామ అధ్యక్షుడు రావుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటనికి పూలమాలవేసి నివాళులర్పించారు. తన తల్లి పేరును ముందుంచుకుని సర్వాయి పాపన్నగా ప్రసిద్ధి చెందాడు. ఇలా చరిత్రలో తల్లి పేరును తన పేరు ముందు పెట్టుకున్నవారు శాతకర్ణి తర్వాత పాపన్న మాత్రమే. నాటి సమాజంలో పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ శక్తుల కోట గోడలను కూలగొట్టిన యోధుడు పాపన్న. శత్రువులకు చిక్కకుండా, కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని విస్తరించడం కోసం అహర్నిశలు శ్రమించడం అసాధారణ అంశం.

# అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

## ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



**కొండమల్లేపల్లి ఆగస్టు 18 (జనంసాక్షి ) :** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో స్థానిక పోలీసులు రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం ముదిగొండ గ్రామం నుండి కొండమల్లేపల్లి పట్టణానికి రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా హైదరాబాద్ రోడ్డులోని బైపాస్ వద్ద ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి రెండు ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందనన్నారు మండల కేంద్రంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గోడ కూలి రెండేళ్ల బాలుడి మృతి

**మరో బాలుడికి తీవ్ర గాయాలు**

**దండు మైసమ్మ ఆలయ సమీపంలో సంఘటన..**



**ఆత్మకూర్ ఎస్ ఆగస్టు18,(జనంసాక్షి) :** చెరువు అలుగు పై ఉన్న కల్వర్టు మీద నిర్మించిన ఇంటి ప్రహరీ గోడ కూలి రెండేళ్ళ బాలుడు మృతి చెందగా అతని సోదరుడు మరో బాలునికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం జరిగిన ఈ సంఘటన మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ సమీపంలో చోటు చేసుకుంది. ఆలయం పక్కన ఉన్న షాపుల వారు చౌట చెరువు నుండి వచ్చే వాగు మీద చిన్న కల్వర్టు లు నిర్మించి వాటిపైఇళ్లు కట్టుకొని షాపులు నిర్వహించుకొంటున్నారు. ఇదే గ్రామానికి చెందిన బిజిగే అనిత గుడి పక్కన ఉన్న అలుగు పై కల్వర్టు కట్టి ఇల్లు నిర్మించుకొన్నది. ఇటీవల ఆ ఇంటికి ప్రహరీ గోడ నిర్మించుకుంది. అదే ఇంటి పక్కన తుమ్మల పెంపహాడ్ కు చెందిన పోరేండ్ల వీరస్వామి గత కొంత కాలంగా ఇల్లు కట్టుకొని షాప్ నడుపుకొంటున్నాడు. అనిత కట్టిన గోడ నిర్మాణం లో నాణ్యత లేక పోవడం తో గోడ కూలి పక్కన తమ ఇంట్లో ఆడుకుంటున్న పోరేండ్ల రామస్వామి ఇద్దరు కుమారులపై పడడం తో చిన్న కుమారుడు హిమాన్ష్ (2).అక్కడికక్కడే మృతి చెందగా పెద్ద కుమారుడు దేవాన్ష్ కు తీవ్ర గాయాలయ్యాయి.108లో సూర్యాపేట హాస్పటల్ కు తరలించగా పరిస్థితి విషమించడం తో హైదరాబాద్ కు తరలించారు. మృతి చెందిన బాలుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పటల్ కు తరలించారు. నాణ్యత లేని గోడ నిర్మాణం చేయడం వలన ఆ గోడ కూలి ప్రమాదం జరిగిందంటూ మృతుడు హిమాన్స్ తల్లి పోరేండ్ల సరిత పోలిసుల కు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సైదులు తెలిపారు.

**ఆదికారుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణాలు**

దండు మైసమ్మ ఆలయ వద్ద సర్వేనెంబర్ 323లో ప్రభుత్వ భూమి ఉన్నది ఆ భూమిని అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఇష్టానుసారంగా ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఆదివారం జరిగిన గోడకులిన ప్రమాదం 323 సర్వే నెంబర్లు ఉన్న భూమి కొందరు ఆక్రమించుకొని ఇల్లు షాపులు నిర్మించిన ప్రదేశం లో నే జరిగింది. గతం లో పని చేసిన తహసిల్దార్ ఈ భూమికి పట్టా ఇవ్వడం తో ఇస్తాను సారంగా కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై స్థానికులు ఎన్ని సార్లు అధికారుల కు ఫిర్యాదులు చేసినా పట్టించుకకోక పోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఓ పోలీస్ కానిస్టేబుల్ ఏకంగా ఈ వాగుపై మినీ ఫంక్షన్ హాల్ నిర్మించాడు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్‌లు లేక కాన్పులకు ఇబ్బంది



**నేరేడుచర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ ఒక్కరే ఉండటం వల్ల సాధారణ కానుపులు చేయటం ఇబ్బందిగా ఉందని ఆరోగ్య కేంద్రం డాక్టరు పి. నాగిని అన్నారు. శనివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో ఒక స్టాఫ్ నర్స్ తో సాధారణ కాన్పు చేసామన్నారు. ఇద్దరు స్టాప్ నర్సులు ఉంటే కాన్పులు చేయటం సులభం అవుతుందన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. నిత్యం కాన్పుల కోసం ఎంతోమంది గర్భిణీ స్త్రీలు ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు. ఒక్క స్టాఫ్ నర్స్ తో కాన్పులు చేయటం ఇబ్బందిగా ఉందన్నారు.మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని పెంచాలని కోరారు. నేరేడుచర్ల పట్టణ జనాభా రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించటానికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీగా ఉన్న నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకల సంఖ్య, సిబ్బందిని పెంచి సాధారణ రోగులకు కూడా వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేకపోవడం వల్ల సాధారణ రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారు. ప్రస్తుతం విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులకు ప్రైవేటు వైద్యశాలలు రోగుల నుండి దండిగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. అవసరం లేని వైద్య పరీక్షలు, మందులతో గ్రామీణ పేదల రోగులను జలగల్లాగా రక్తం పిలుస్తున్నారు. పేద రోగులను దోచుకుంటున్న ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా లేకపోవడం వల్ల వాళ్ల ఇష్టారాజ్యంగా రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆరోగ్యం కోసం పేదలు ఆస్తులను అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ వైద్యం, ఆస్పత్రులను బలోపేతం చేసి పేద రోగులకు వైద్య సేవలు అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18(జనం సాక్షి): భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పర్వతం లక్ష్మయ్య, శనివారం ఇస్తారి లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ఇంద్రియాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి గౌడ్, మేకల భూపాల్ రెడ్డి, భీమగోని రాజారాం గౌడ్, పానుగంటి రమేష్ గౌడ్, బద్దం రాజేశ్వర్ గౌడ్, గుగులోత్ మహిపాల్ నాయక్, షేక్ రసూల్, ఎర్ర మహేంద్ర గౌడ్, రేవెల్లి మారయ్య , మొగిలి పాక ప్రవీణ్ కుమార్, శనివారం రమేష్, కరివాల శ్రీశైలం గౌడ్ , ఇంజపురం ధనంజి, అంతటి నవీన్ గౌడ్, ఇస్లావత్ రాజు నాయక్, రేవల్లి ధోని తదితరులు పాల్గొన్నారు.

# పెను సవాళ్లుగా మారిన యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్), ఎమర్జింగ్ ఇన్ఫెక్షన్లు




- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ప్రొఫెసర్ అతుల్ గోయెల్
- అతుల్ గోయెల్ చేతుల మీదుగా క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ సమావేశం ప్రారంభం


**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** అంటువ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) ప్రొఫెసర్ (డాక్టర్) అతుల్ గోయెల్ తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ (సీఐడీఎస్) 14వ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. గౌరవ అతిథిగా అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతుల్ గోయెల్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ (సీఐడీఎస్) అధ్యక్షుడు డాక్టర్ జార్జ్ ఎం వర్గీస్, సిడ్‌స్కాన్ 2024 ఆర్గనైజింగ్ చైర్ డాక్టర్ సునీత నర్రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజారోగ్యానికి ముప్పు తెచ్చే రెండు క్లిష్టమైన సవాళ్లు ఉన్నాయన్నారు. అవి యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్), ఎమర్జింగ్ ఇన్ఫెక్షన్లు అన్నారు. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ నిశ్శబ్ద మహమ్మారిగా కొనసాగుతుందని తెలిపారు. భారతదేశంలోనూ ప్రపంచంలోనూ డ్రగ్ రెసిస్టెంట్ ఇన్‌ఫెక్షన్ల (డీఆర్ఐలు) అత్యధిక భారాన్ని కలిగి ఉందన్నారు. ఏఎంఆర్ మరణాలు భారతదేశంలో ఒక మిలియన్, ప్రపంచంలో ఐదు మిలియన్ల వరకు ఉన్నాయన్నారు. 2050 నాటికి ఏఎంఆర్ మరణాలు సంవత్సరానికి 10 మిలియన్ల వరకు ఉంటాయని అంచనాలు సూచిస్తున్నాయన్నారు. ఇది క్యాన్సర్ సంబంధిత మరణాలను అధిగమిస్తుందని పేర్కొన్నారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం, మితిమీరిన వినియోగం వల్ల ఏఎంఆర్ పెరుగుతుందని తెలిపారు. వైద్య పరమైన పురోగతికి ఆటంకంగా మారుతుందన్నారు. భారతదేశంలో క్లెబ్సియెల్లా జాతులు, ఎస్చెరిచియా కోలి, అసినెటోబాక్టర్ జాతులు వంటి బాక్టీరియా ప్రాథమికంగా ఉన్నాయన్నారు. ఈ కాయిల్, క్లెబ్సియెల్లా వంటి జీవులు 70 నుంచి 80 శాతం కేసులలో ఎక్స్‌టెండెడ్ స్పెక్ట్రమ్ బీటా లాక్టమాసెస్ (ఈఎస్బీఎల్) అని పిలువబడే ఒక సాధారణ నిరోధక యంత్రాంగాన్ని కలిగి ఉంటాయన్నారు. వేగంగా వ్యాప్తి చెందుతున్న కార్బపెనెమ్ నిరోధకతతో మరణాల రేటు 40 శాతం పైగా ఉంటుందన్నారు. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ బాధ్యతాయుతమైన కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లు యాంటీబయాటిక్‌ల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలన్నారు. రోగ నిర్ధారణ, కొత్త యాంటీ బయాటిక్‌లను అభివృద్ధి చేయడానికి పరిశోధన అత్యవసరమన్నారు. ఈ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సహకారాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మెరుగైన నిఘా అవసరమన్నారు. సకాలంలో డేటా షేరింగ్, సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడాన్ని ఎనేబుల్ చేస్తూ.. జాతీయ నిఘాను సప్లిమెంట్ చేయడానికి, బలోపేతం చేయడానికి నిఘా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలన్నారు. హాస్పిటల్స్, కమ్యూనిటీలలో ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ చర్యలను బలోపేతం చేయడం కీలకమన్నారు. ఇందులో చేతుల శుభ్రత, స్టెరిలైజేషన్ ప్రోటోకాల్, అంటువ్యాధులను నివారించడానికి, యాంటీబయాటిక్ వినియోగాన్ని తగ్గించడానికి టీకా కార్యక్రమాలు ఉన్నాయన్నారు. యాంటీబయాటిక్ దుర్వినియోగం ప్రమాదాలపైనా, సూచించిన చికిత్సలకు కట్టుబడి ఉండటం ప్రాముఖ్యతపైనా ప్రజలకు అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. భారతదేశంలో అంటువ్యాధులు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. 2024లో పశ్చిమ భారతదేశంలో 150 పైగా చండీపురా వైరస్ ఎన్సెఫాలిటిస్ కేసులు నమోదయ్యాయని చెప్పారు. కేరళలో నిపా వైరస్ ఇన్ఫెక్షన్ కొత్త కేసులు వెలుగు చూశాయన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లో 20 పైగా ప్రైమరీ అమీబిక్ ఎన్సెఫాలిటిస్ కేసులు నమోదు చేయబడ్డాయన్నారు. ఇవన్నీ అంటువ్యాధుల డైనమిక్ స్వభావాన్ని, అప్రమత్తత, సంసిద్ధత తక్షణ అవసరాన్ని సూచిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ఇన్‌ఫెక్షన్‌లను వెంటనే గుర్తించాలన్నారు. వెంటనే ప్రతిస్పందించడానికి నిఘా నెట్‌వర్క్‌ల విస్తరణ కోసం సీఐడీఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. విస్తృతంగా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు వేగవంతమైన గుర్తింపు, నియంత్రణ అవసరమన్నారు. అంటువ్యాధులను నివారించడానికి అంటు వ్యాధి నిపుణులు, ఎపిడెమియాలజిస్టులు, పశు వైద్యులు, పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రజారోగ్య అధికారులతో సహా బహుళ విభాగాలలో సహకారం అవసరం ఉందన్నారు. ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇంటర్ డిసిప్లినరీ సహకారాల ఏర్పాటుకు సీఐడీఎస్ మద్దతు ఇస్తుందన్నారు. వాతావరణ మార్పులకు అంటువ్యాధుల ఆవిర్భావం, వ్యాప్తికి అవకాశం ఉందన్నారు. ఈ లింక్‌ను అర్థం చేసుకోవడానికి, ప్రభావాన్ని తగ్గించడానికి, వ్యూహాలను అభివృద్ధి చేయడానికి పరిశోధనను పెంచడానికి సీఐడీఎస్ పిలుపునిస్తుందని తెలిపారు. ఉద్భవిస్తున్న ఇన్‌ఫెక్షన్‌లకు ప్రతిస్పందించే ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. అంటువ్యాధులు, వాతావరణ మార్పులపై అవగాహన పెంచడం చాలా కీలకమన్నారు. నివారణ చర్యలు, లక్షణాలను ముందస్తుగా నివేదించడాన్ని ప్రోత్సహించడానికి విద్య, ఔట్ రీచ్ ప్రోగ్రామ్‌ల ద్వారా కమ్యూనిటీలను నిమగ్నం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐడీఎస్ సెక్రటరీ డాక్టర్ వసంత్ నాగ్వేకర్, సీఐడీఎస్ కోశాధికారి డాక్టర్ అశ్విని తయాడే, సిడ్‌స్కాన్ 2024 ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్ రమేష్, సిడ్‌స్కాన్ 2024 సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఓసీ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.




## కొడుకుల పేరుతో అనిల్ అంబానీ వ్యాపారంలోకి ..



**ముంబై, ఆగస్టు 18 (జనంసాక్షి) :** అప్పుల ఊబి నుంచి ఇప్పుడిప్పుడే బయటపడిన అనిల్ అంబానీ వ్యాపారం విషయంలో తిరిగి గాడిన పడుతున్నారు. వివరాల ప్రకారం అనిల్ అంబానీ తన కొత్త కంపెనీకి రిలయన్స్ జై ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌కేపీపీఎల్) అని పేరు పెట్టారు. వాస్తవానికి కంపెనీ పేరులో జై అనేది అనిల్ అంబానీ కుమారుల ఇద్దరి పేర్లలోని ప్రారంభ అక్షరంగా తెలుస్తోంది. వాస్తవానికి అనిల్ ఇద్దరి కొడుకుల పేర్లు 'జై'తో మొదలవుతాయి. అతని పెద్ద కొడుకు పేరు జై అన్మోల్ అంబానీ కాగా చిన్న కొడుకు పేరు జై అన్షుల్ అంబానీ. అయితే ఇప్పుడు స్టాక్ మార్కెట్లతో పాటు దేశవ్యాప్తంగా వ్యాపార కుటుంబాల్లో జరుగుతున్న చర్చ అనిల్ అంబానీ అకస్మాత్తుగా రియల్ ఎస్టేట్ రంగంలోకి ఎందుకు అడుగుపెడుతున్నారన్నదే. ఆర్‌కేపీపీఎల్ కంపెనీ రిలయన్స్ ఎనర్జీ లిమిటెడ్ అనుబంధ సంస్థ. ఆర్‌కేపీపీఎల్ వివిధ ఆస్తులను కొనుగోలు చేయడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం, అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టనుంది. ఆర్‌కేపీపీఎల్ 12 ఆగస్టు 2024న రిలయన్స్ ఎనర్జీ లిమిటెడ్ క్రింద విలీనం చేయబడింది. రిలయన్స్ ఎనర్జీ లిమిటెడ్ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుబంధ సంస్థ. భారీగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీ కంపెనీలు దివాలా తీయటం ప్రారంభించిన సంగతి తెలిసిందే. కొంతకాలం తర్వాత ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దాదాపు అన్ని కంపెనీల అప్పులు తీరటంతో.. సదరు కంపెనీల నష్టాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో రిలయన్స్ క్యాపిటల్‌ను రూ.9,861 కోట్లకు కొనుగోలు చేసిన హిందూజా గ్రూప్ పెద్ద అడుగుగా చెప్పుకోవచ్చు. అనిల్ అంబానీ దివాలా తీసిన తర్వాత గొప్పగా తిరిగి వచ్చారని తాజా పరిణామాలతో చెప్పుకోవచ్చు. తాజాగా అనిల్ అంబానీ రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రవేశించడం, ఆర్థిక పట్టును బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక అడుగుగా చాలా మంది పరిగణిస్తున్నారు. అనిల్ అంబానీ కొత్తగా ఏర్పాటు చేసిన రియల్టీ సంస్థ ప్రధాని మోదీ డ్రీమ్ ప్లాన్ కింద పనిచేస్తుందని తెలుస్తోంది. రిలయన్స్ జై ప్రాపర్టీస్ లిమిటెడ్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై-యూ) 2.0 కింద పట్టణ పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు సరసమైన ధరలకు గృహాలను అందించే ప్రాజెక్టులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కంపెనీ ఎలా పనిచేస్తుంది, ఎటువంటి ప్రణాళికలతో రియల్టీ రంగంలో ముందుకు అడుగులు వేస్తుందనే పూర్తి విషయాలు భవిష్యత్తులో ఇన్వెస్టర్లకు మార్గనిర్దేశం చేస్తాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.







## కమల నవ్వు భయంకరం- ఆమెతో పోల్చితే నేనే బెటర్

- తీవ్రస్థాయిలో ట్రంప్ పర్సనల్ అటాక్



**వాషింగ్టన్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న రిపబ్లికన్ల అభ్యర్థి ట్రంప్ నోరుకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. తాజాగా పెన్సిల్వేనియాలో జరిగిన ప్రచార ర్యాలీలో డెమొక్రాట్ల అభ్యర్థి కమలాహారిస్‌పై ట్రంప్ మళ్లీ వ్యక్తిగత విమర్శలు చేశారు. ఆమె భయంకరంగా నవ్వుతారని వ్యాఖ్యానించారు. హారిస్ నవ్వుపై నిషేధం ఉందని, అందుకే ఆమె నోరు మూస్కుని తిరుగుతున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె నవ్వితే చూడాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. చూడటానికి హారిస్ కన్నా తానే చాలా అందంగా ఉంటానని ట్రంప్ గొప్పలకు పోయారు. ఇటీవల, టైమ్ మ్యాగజిన్ కవర్ పేజీపై కమలా హారిస్ చిత్రాన్ని ముద్రించడంపైనా ట్రంప్ ఇలాంటి దురంహంకారపూరిత వ్యాఖ్యలు చేశారు. ఆమె ఫొటోలు సరిగ్గా ఉండనందున, కవర్ పేజీపై కమల చిత్రాన్ని స్కెచ్ ఆర్టిస్ట్‌తో వేయించారన్నారు. కమల ఏ విషయాన్నైనా చెత్తగా చెబుతారని విమర్శించారు. తాను బైడెన్‌కు వ్యతిరేకంగా బరిలోకి దిగానని ఇప్పుడు అసలెవరో తెలియని వ్యక్తిపై పోటీ చేస్తున్నానని కమలాహారిస్‌ను చులకన చేసి మాట్లాడారు. 'హూ ద హెల్ హారిస్, హూ ఈజ్ షి' అంటూ గద్దించారు. హారిస్ స్వభావాన్ని రాడికల్ లిబరల్‌గా ట్రంప్ అభివర్ణించారు. అలాంటి వ్యాఖ్యలు చేస్తే పార్టీకే నష్టమని రిపబ్లికన్‌ల నుంచి హెచ్చరికలు వచ్చినప్పటికీ ట్రంప్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. కమలా హారిస్‌ను కమబ్లా, లిన్ కమలా, లాఫిన్ కమలా వంటి అసభ్యకర పేర్లతో సంభోదిస్తున్నారు. గతంలో షికాగోలో జరిగిన సభలోనూ కమలా హారిస్ భారతీయురాలా, నల్లజాతీయురాలా అంటూ ట్రంప్ నోరుపారేసుకున్నారు. పైగా కమలాపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం తన హక్కు అని ట్రంప్ ఇటీవల అన్నారు.

### కమలా హారిస్ కౌంటర్

ట్రంప్ వ్యాఖ్యలను కమలా హారిస్ హూందాగా తిప్పికొడుతున్నారు. ట్రంప్ తన పాత విధానాలైన విభజన సిద్ధాంతం, అగౌరవపర్చే ధోరణినే ప్రదర్శిస్తున్నారని పలుమార్లు వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యక్తులు కాకుండా ప్రజలకు ఉత్తమమైన నాయకులు రావాలని, వైవిధ్యాలు అమెరికన్లను విడదీయకూడదు పేర్కొన్నారు. ఐకమత్యమే మన బలమని శత్రుత్వం, కోపంతో స్పందించేవారు తమకు వద్దని కమలా హారిస్ గతంలో ట్రంప్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు.

## రష్యాలో భారీ భూకంపం..

- బద్దలైన షివేలుచ్ అగ్నిపర్వతం




**న్యూఢిల్లీ, ఆగస్టు 18 (జనంసాక్షి) :** రష్యాలో భారీ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 5.25 గంటలకు కంచట్కా ద్వీపకల్పంలో 7.0 తీవ్రతతో భూమి కంపించింది. తూర్పు తీర ప్రాంత నగరమైన పెట్రోపవ్‌లావ్‌స్కీ-కమ్‌చట్‌స్కీకి 102 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. 50 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని తెలిపింది. భూకంపం ధాటికి ఇండ్లలో వస్తువులు కిందపడిపోయాయి. అయితే పెద్దగా ఆస్తి నష్టం ఏమీ జరుగలేదని అధికారులు వెల్లడించారు. భారీ భూకంపం నేపథ్యంలో హొనులులు లోని యూఎస్ నేషనల్ సర్వీస్‌కు చెందిన పసిఫిక్ సునామా హెచ్చరిక కేంద్రం తొలుత సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే కొద్దిసేపటి తర్వాత సునామా హెచ్చరికలను ఉపసంహరించుకుంది. రష్యా నౌకాదళానికి కీలక ప్రాంతమైన పెట్రోపవ్‌లావ్‌స్కీ-కమ్‌చటస్కీ నగరంలో 1,80,000 మంది నివాసం ఉంటున్నారు. చుట్టూ అగ్ని పర్వతాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో అత్యధిక భాగం నావల్ బేస్ అధీనంలో ఉంది. కాగా, పెట్రోపవ్‌లావ్‌స్కీ-కమ్‌చట్‌స్కీకి 280 మైళ్ల దూరంలో ఉన్న షివేలుచ్ అగ్నిపర్వతం బద్దలయ్యింది. సుమారు 8 కిలోమీటర్ల ఎత్తువరకు లావాను వెదజల్లుతున్నది. దీంతో సమీపంలో ఉన్న ప్రాంతాలు మొత్తం బూడిదమయమయ్యాయి.

## గుండెపోటుతో కోస్ట్ గార్డ్ డీజీ రాకేశ్ పాల్ మృతి..!



**న్యూఢిల్లీ, ఆగస్టు 18 (జనంసాక్షి) :** ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ ఆదివారం చెన్నైలో గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం పట్ల రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్.. 'సమర్థవంతమైన, నిబద్ధత గల అధికారి' అని పేర్కొన్నారు. 'ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ) డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నాను. ఆయన సమర్థవంతమైన, నిబద్ధత గల అదికారి. ఆయన సారథ్యంలో భారత్ మారిటైం సెక్యూరిటీ బలోపేతం అయింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

గతేడాది జూలై 19న ఐసీజీ 25వ డైరెక్టర్ జనరల్‌గా రాకేశ్ పాల్ బాధ్యతలు చేపట్టారు. ఐసీజీ ఈవెంట్‌లో రక్షణ మంత్రిని ఆయన కలువాల్సి ఉంది. కానీ అనారోగ్యంతో రాజీవ్ గాంధీ జనరల్ దవాఖానలో చేరారని ఐసీజీ అధికారులు తెలిపారు. డీఎంకే నేత ఎం కరుణానిధి శత జయంతి సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన 'సంస్మరణ నాణెం' ఆవిష్కరణ కార్యక్రమం కోసం రాజ్ నాథ్ సింగ్ ఆదివారం చెన్నైకి వచ్చారు. రాకేశ్ పాల్ దుర్మరణం వార్త తెలియగానే నివాళు లర్పించేందుకు హుటాహుటిన రాజ్ నాథ్.. దవాఖానకు వెళ్లారు.

## మనీతో విపక్ష పార్టీల ధ్వంసానికి బీజేపీ యత్నం

- జార్ఖండ్ సీఎం సోరెన్ మండిపాటు.. !



**న్యూఢిల్లీ, ఆగస్టు 18 (జనంసాక్షి) :** కేంద్రంలోని అధికార బీజేపీపై జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను డబ్బు సంచులతో కొని విపక్షాలను దెబ్బ తీయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తనకు అత్యంత సన్నిహితుడైన మాజీ సీఎం చంపై సోరెన్.. బీజేపీలో చేరేందుకు ఢిల్లీకి వెళ్లారన్న వార్తల నేపథ్యంలో హేమంత్ సోరెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. 'వారు ఇండ్లు కూల్చేయడంలో, రాజకీయ పార్టీలను ధ్వంసం చేయడంలో బిజీగా ఉన్నారు. ఒక రోజు వారు ఈ ఎమ్మెల్యేను కొనుగోలు చేయొచ్చు. మరుసటి రోజు మరొకరిని కొనుగోలు చేయొచ్చు. కానీ ఎల్లకాలం నాయకులను డబ్బు ప్రలోభ పెట్టలేదు. 2019 నుంచి రాష్ట్రంలోని ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వం.. జార్ఖండ్ ప్రజలతో కలిసి గట్టిగా ఉంది' అని సభలో మాట్లాడుతూ చెప్పారు. అధికార జేఎంఎంలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని, మాజీ సీఎం చంపై సోరెన్ బీజేపీలో చేరనున్నారని వచ్చిన వార్తల నేపథ్యంలో హేమంత్ సోరెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. సీఎం హేమంత్ సోరెన్‌కు మాజీ సీఎం చంపై సోరెన్ అత్యంత సన్నిహితుడు. భూ ఆక్రమణ కేసులో అరెస్టయినప్పుడు హేమంత్ సోరెన్ స్థానే జార్ఖండ్ సీఎంగా చంపై సోరెన్ బాధ్యతలు స్వీకరించారు. గత నెలలో ఆ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చిన హేమంత్ సోరెన్‌ను సీఎంను చేసేందుకు చంపై సోరెన్ తన పదవికి రాజీనామా చేశారు. అర్ధంతరంగా తనను సీఎం పదవి నుంచి తప్పించడంపై చంపై సోరెన్ కినుక వహించారని వదంతులు వినిపిస్తున్నాయి. సీఎంగా తనను వైదొలగాలన్న తీరు బాధ కలిగించిందని చంపై సోరెన్ ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## వైద్యుల భద్రత కోసం ప్రత్యేక బిల్లు

- శశి థరూర్ డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 (జనంసాక్షి) :** కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో జరిగిన దుర్ఘటనతో దేశం ఉలిక్కిపడింది. వైద్యురాలి హత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. వైద్యుల పట్ల తాను సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి సంఘీభావం తెలుపుతున్నానని చెప్పారు. వైద్యులపై జరుగుతున్న హింస గురించి తాను గత రెండేండ్లుగా పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్నానని, ఈ అంశంపై అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో వాదన జరిగిందని గుర్తుచేసుకున్నారు. విధి నిర్వహణలో ఉండే వైద్యుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బిల్లును తీసుకురావాలని తాను వాదించానని చెప్పారు. తనకు ప్రభుత్వం నుంచి విచిత్రమైన సమాధానం వచ్చిందని చెప్పారు. ఒక వృత్తికి ఇలాంటి భద్రతతో కూడిన బిల్లును తీసుకువస్తే ఇతరుల కోసం కూడా ఇలా చేయాల్సి వస్తుందని ప్రభుత్వం బదులిచ్చిందని అన్నారు. ఇది ఏమాత్రం అర్థం లేని వాదన అన్నారు. ప్రజల్లో ఇలాంటి విషయాలపై అవగాహన పెంచే ప్రయత్నాలు జరుగుతున్న క్రమంలోనే మనం మరో వైద్యురాలిని కోల్పోవడం తనను బాధించిందని శశి థరూర్ విచారం వ్యక్తం చేశారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి..!

**బెంగళూరు, ఆగస్టు 18 (జనంసాక్షి) :** కర్ణాటకలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన గడక్ జిల్లా నరగుంద తాలూకలో ఆదివారం జరిగింది. కర్ణాటక ఆర్టీసీ బస్సు-కారును ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతులను రుద్రప్ప అంగడి (58), భార్య రాజేశ్వరి (50), కుమార్తె ఐశ్వర్య (18), కుమారుడు విజయ్ కుమార్ (14)గా గుర్తించారు. వీరి స్వస్థలం హావేరి జిల్లా మారుతీనగర్ వాసులుగా గుర్తించారు. మృతుల కుటుంబాలకు బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై సంతాపం ప్రకటించారు. ప్రమాదంపై విచారణ జరిపించాలని.. పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సాల్ట్‌లేక్ స్టేడియం వద్ద నిరసన ప్రదర్శన

**కోల్‌కతా, ఆగస్టు 18 (జనంసాక్షి) :** కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియం సమీపంలో ఈ ఘటనను ఖండిస్తూ ఆదివారం పెద్దసంఖ్యలో మహిళలు, యువత నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దారుణానికి పాల్పడిన దోషులను తక్షణమే అరెస్ట్ చేసి ఉరి తీయాలని ఈ సందర్భంగా నిరసనకారులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాగా, తమ కూతురిని వైద్యురాలిని చేసేందుకు తామెంతో కష్టపడ్డామని, చివరకు ఆమెను కిరాతకంగా హత్య చేశారని కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ ఆస్పత్రి ఘటనలో బాధితురాలి తల్లి ఆందోళన వ్యక్తం చేశారు. దోషిని వీలైనంత త్వరలో అరెస్ట్ చేస్తామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హామీ ఇచ్చినా ఇంతవరకూ ఏం జరగలేదని విచారం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారని, అయితే ఈ ఘటనలో పలువురి ప్రమేయం ఉందని తాను భావిస్తున్నామని చెప్పారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
19 ఆగష్టు 2024
తెలంగాణ

## రక్షక భటులకు త్రివేణి రక్షాబంధనం



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లోని రక్షకభట్లకు రాఖీలు కట్టి రక్షాబంధన శుభాకాంక్షలు తెలిపారు. ఎండనక వాననక పగలు రాత్రి తేడా లేక నిత్యం సమాజాన్ని అసాంఘిక శక్తుల వారి నుండి రక్షించే బాధ్యతలను నిర్వహిస్తున్న రక్షకభటులకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యం మనందరినీ కంటికి రెప్పలా కాపాడుతున్న రక్షకబటులను గౌరవించుకోవడం మన కర్తవమని అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా మనమందరం మన మన అక్క చెల్లెలు అన్నదమ్ములతో కలిసి ఆనందంగా ఉంటున్న సమయంలో వారి ఆనందాన్ని విధి నిర్వహణలోనే వెతుక్కుంటున్న పోలీస్ సోదరులు ఎంతో ఉన్నతమైన వారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ సందర్భంగా టూటౌన్ పోలీస్ స్టేషన్ లోని సీఐ గోపాలకృష్ణ గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ రక్షాబంధన కార్యక్రమం పట్ల సీఐ మరియు ఇతర పోలీసు సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమకు రాఖీలు కట్టిన విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తాం..

**కల్వకుంట్ల తారక రామారావు. సిరిసిల్ల శాసనసభ్యులు..**





**రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఆగస్టు 18. (జనంసాక్షి) :** సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా బైపాస్ రోడ్డులోని నర్సింగ్ కాలేజీ వద్ద పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ బలహీన వర్గాల నాయకుడుగా సర్వాయి పాపన్న నిరంకుశత్వంపై పోరాడారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కులవృత్తులపై ఆధారపడిన వృత్తిదారులకు చేయూత అందించమని అన్నారు. చెట్టు పన్ను రద్దు చేయడంతో పాటు, వైన్స్ షాప్ లలో 15% గౌడ్ లకు రిజర్వేషన్ కేటాయించమని తెలిపారు. బిసి వర్గాల సంక్షేమం కోసం గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశామని అన్నారు. ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏదైనా ఒక జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టారని ప్రభుత్వాన్ని కోరారు.

**శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో..**

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో నిర్వహించిన చండీ మహాయాగం కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ వస్త్ర పరిశ్రమను సంక్షోభల నుంచి తొలగించి అందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, పలురు పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న 374 జయంతి వేడుకలు

**పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగిస్తాం**

**ఆళ్లపల్లి ఆగష్టు18( జనంసాక్షి)**

ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ 374 జయంతి వేడుకలు ఆళ్లపల్లి, మర్కోడు గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం పెద్దలు తాళ్లపల్లి వెంకన్న, శ్రీరాం సమ్మయ్య, రేసు ఎల్లయ్య, యాసరపు బాబు, సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఏజెన్సీలో నివసిస్తున్న గౌడులకు లైసెన్స్ ఇవ్వాలని, పెన్షన్లు వర్తింపజేయాలని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు తాళ్లపల్లి సాయన్న ,తాళ్లపల్లి రామ్మూర్తి ,బూర్గ రాంబాబు, రణం నారయణ,తాళ్లపల్లి నాగేష్, పొదిల రాము, రామకృష్ణ, గణేష్ ,తిరుమలేష్, తాళ్లపల్లి రమేష్ ,తాళ్లపల్లి గణపతి, వగలబోయిన సతీష్, తాళ్లపల్లి ఎల్లగౌడ్ ,తాళ్లపల్లి కోటేష్, తాళ్లపల్లి నవీన్ ,తాళ్లపల్లి చిరంజీవి ,తాళ్లపల్లి శ్రీను, తాళ్లపల్లి మురారి, గంధసిరి వెంకన్న ,తాళ్లపల్లి కృష్ణబాబు, కుర్ర రాజన్న, బత్తిని శ్రీను ,బత్తిని మల్లయ్య కుర్ర ఎల్ల గౌడ్ ,కొంపెల్లి మల్లేష్,తాళ్లపల్లి కిరణ్ ,యాసరపు కృష్ణ బాబు , రణం మల్లికార్జున్,తాళ్లపల్లి సదయ్య,తాళ్లపల్లి శ్రీను, కాసబోయిన వెంకటేశ్వర్లు, కొంపెల్లి సాంబయ్య, తాళ్లపల్లి రవి, తాళ్లపల్లి శేఖర్, వగలబోయిన అశోక్ ,చామకూరి నరేష్, తాళ్లపల్లి నవజీవన్, బూర్గ రవి, కొలగాని శ్రీకాంత్, బూర్గ సతీష్, తాళ్లపల్లి శ్రావణ్ ,కోతి చంద్రశేఖర్, చామకూరి అన్వేష్, రావుల వికాస్, కొరుకుప్పల సాగర్ , వగలబొయిన సతీష్ ,బుడిగం యాకయ్య, పొదిలి నవీన్, తాళ్లపల్లి వినయ్, వగలబోయిన కళ్యాణ్ ,గంధసిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన పోరాడుతాం

**బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**



**చిట్యాల ఆగస్ట్ 18 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ చిట్యాల మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పై కల్లబొల్లి మాటలు చెబుతూ రైతులను మోసం చేసిందని ఎద్దేవా చేశారు అధికారంలోకి రాగానే 49 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 17 వేల కోట్లు కూడా చేయలేదు అని అన్నారు. ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో రైతులకు కేవలం 30 శాతం రైతు రుణమాఫీ కూడా జరగలేదని బిజెపి నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయానికి రుణమాఫీ కానీ రైతులు ఎంతోమంది చరవాణి ద్వారా సమాచారం అందిస్తున్నారని కచ్చితంగా రాబోయే రోజుల్లో రైతుల పక్షాన పోరాడుతామని నకరేకల్ లో రైతు రుణమాఫీపై రచ్చబండ నిర్వహిస్తామని అన్నారు. గతంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కూడా 100% రుణమాఫీ జరిగింది అన్నారు. కాని నకిరేకల్ నియోజకవర్గం లో రైతులకు రుణమాఫీ 100% జరగలేదు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్ సీనియర్ నాయకులు చికెలమెట్ల అశోక్ కన్నెబోయిన మహాలింగం జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్ చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ భానుక ఉదయ్ సేన కందటి చంద్రారెడ్డి పబ్బతి శేఖర్ పల్లె మౌని శివకృష్ణ ధరావత్ కృష్ణ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలపై ఫిర్యాదుల నమోదుకు కాల్ సెంటర్ ఏర్పాటు

**అదనపు కలెక్టర్ టీ పూర్ణచంద్ర**

**నల్గొండ బ్యూరో,ఆగస్టు18,(జనంసాక్షి)** నల్లగొండ జిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ఫిర్యాదుల నమోదుకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాల్ సెంటర్ ఉదయం 6 గంటల నుండి రాత్రి10 గంటల వరకు నిరంతరాయంగా ఫిర్యాదులు స్వీకరిస్తుందని,ఇందుకుగాను కాల్ సెంటర్ ఫోన్ నెం. 18004251442కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. కాల్ సెంటర్ అధికారులు, సిబ్బందిఫిర్యాదులను నమోదు చేసుకొని సంబంధిత ఆసుపత్రి పరిపాలనాధికారు లకు తెలియజేస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల సేవలు,ప్రసూతి సేవలు,సీజనల్ వ్యాధులు, డెంగ్యూ,విష జ్వరాలు,ఇతర అనారోగ్య విషయాలకు సంబందించిన సేవలు ఎవరికైనా అందనట్లతే కాల్ సెంటర్ లోని పై నంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మిర్యాలగూడ,నాగార్జున సాగర్,దేవరకొండ లోని ఏరియా ఆసుపత్రులలో 24 గంటల ప్రసూతి సేవల సౌకర్యాలను ప్రారంబించడం జరిగిందని,ఇందుకు గాను అవసరమైన డాక్టర్లు,నర్సింగ్ సిబ్బంది, ఆయాలు,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎటువంటి ఖర్చు లేకుండా ప్రసవ సేవలను పొందాలని కోరారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం సిజేరియన్లకు వెళ్లకుండా సాధారణ డెలివరీల కు ప్రాధాన్యత ఇవ్వాలని,తద్వారా తల్లి బిడ్డలకు ప్రసవానంతర ఆరోగ్యం కలుగుతుందనే విషయాన్ని గమనించాలని కోరారు. అలాగే డెంగ్యూ కు సంబందించి ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం పొందుతున్న రొగులు సైతం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే కాల్ సెంటర్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## ఈనెల 21న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

**భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**



**భద్రాచలం, ఆగస్టు 18 (జనంసాక్షి):** సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఈ నెల 21 వ తేదీన నిర్వహించే భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కు రవాణా, వ్యాపార, విద్యా సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు. అదేవిధంగా మాల మేధావులు, మాల ఉద్యోగులు, మాల విద్యార్థులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ముంపు మండలాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు దేగల వంశీ మాట్లాడుతూ దళితులంతా ఐకమత్యంగా ఉంటేనే రాజ్యాధికారాన్ని సాధించవచ్చని, ఈ వర్గీకరణ కుట్రపూరితంగా వుందని విమర్శించారు ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, పల్లంటి వెంకన్న , దేగల శివయ్య ,సతీష్, అల్లాడి సంతోష్, నక్క సందీప్, వలపర్ల విక్రమ్, కొత్త ప్రవీణ్, పెరమల్ల సురేష్,రవి, నాని, బన్నీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## తీజ్ ఉత్సవం గిరిజన సంస్కృతికి ప్రతిక

**ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి):** కామారెడ్డి పట్టణంలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తీజ్ ఉత్సవాలు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు, పర్యావరణ హిత జీవనానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఆదివారం కామారెడ్డి లో నిర్వహించిన బంజారాలు జరుపుకున్న తీజ్ పండుగ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. శ్రావణ మాసంలో 9 రోజుల పాటు గిరిజన యువతులు తమ సంప్రదాయక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు. చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు అందుకు ప్రతీకగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. భిన్నత్వాలకు ఆలవాలమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతు ల్లో సర్వమానవాళి శ్రేయస్సు, పర్యావరణహితం కోసం ఉత్సవాలు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లంబాడా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడవాళ్లను అవమానిస్తే ఊరుకునేది లేదు

**● షబ్బీర్ అలికి సురేష్ శెట్కారు కు ఘనంగా సన్మానం**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి):** ఆడవాళ్లను అవమానిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని క్లాసిక్ ఫాంక్షన్ హాల్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సభలోముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీషబ్బీర్ ను, జహీరాబాద్ ఎంపీగా గెలిచిన సురేష్ శెట్కార్ నుఘనంగా సన్మానించారు. ఎంపీగా మొదటిసారి కామారెడ్డికి వచ్చిన సురేష్ షెట్కార్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆడవాళ్ళతో బ్రేక్ డాన్స్ చేయిస్తా అన్న వారికి బుద్ధి చెబుతామని. మా అక్క చెల్లెళ్ళ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోమన్నారు. 200 యూనిట్స్ కరెంటు కొన్ని చోట్ల పొరపాట్లు జరుగుతున్నాయి. దానిని టీఆర్ఎస్ వాళ్ళు పెద్దగా చేసి చూపిస్తున్నారని, అధికారులు వాటిని సరి చేస్తున్నారన్నారు. రుణమాఫీ కొందరికి చిన్న చిన్న పొరపాటుల వల్ల అందలేదని అందరికీ మాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ పెట్టి వారి సమస్యలను తీరుస్తూ వారికి రుణమాఫ అందిస్తున్నామన్నారు. జిల్లాలో రుణమాఫీ కోసం 90 వేల దరఖాస్తులు వస్తే 6 వేల దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని, అందులో 2వేల దరఖాస్తులు ఆధార్ కార్డులో ఉన్న పొరపాట్ల వల్ల ఆగి ఉన్నాయన్నారు. అందరికీ మాఫీ అయ్యేలా కమిటీని వేస్తున్నామన్నారు. 10 సం అధికారంలో ఉండి రుణమాఫీ గురించి మాట్లాడని కేసీఆర్, కేటీఆర్ లు హరీష్ రావు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తాం అన్నాడు, రుణమాఫీ చేశాము మరి మాట మీద నిలబడి రాజీనామా. చేస్తావా రుణమాఫీ పూర్తి అవ్వగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఇల్లు లేని వాళ్లకు ఇల్లు, 3 విడుతల్లో 5 లక్షల్లో ఇస్తా మన్నారు. గరీబోల్ల ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కామారెడ్డిలో రమణారెడ్డి ముఖ్య మంత్రుల పై గెలిచాను అని రాష్ట్రమంతా చెప్పుకొని తిరగ డానికి 9 నెలలు పట్టింద న్నారు. కామారెడ్డి అభివృద్ధి గాలికి వదిలేసి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ మర్చి పోయాడన్నారు. కామారెడ్డిని అభివృద్ధి చేయడం చేతకాక పోతే గమ్మున ఊరుకోవాలని హితవు పలికారు. కానీ మేము చేపట్టిన అభివృద్ధిపై ఫిర్యాదులు చేస్తూ అభివృద్ధికి ఆటంకంగా మారొద్ద న్నారు. కామారెడ్డి ని 150 కోట్లతో అభివృద్ధి చేస్తా అన్నావని దానిని నిలబెట్టుకోవాలని అన్నారు. రోడ్లు వేస్తం అంటే కంప్లైట్, నీళ్ల కోసం కంప్లేట్, బోర్లు వేస్తాం అంటే కంప్లేట్ చేస్తున్న ఎంఎల్ఏ ఇంకేంచేస్తారని ప్రశ్నించారు. ఏమైనా అభివృద్ధి పనులు చేయిద్దామంటే అధికారులు కాంట్రాక్టర్లు జంకుతున్నారన్నారు. నేను ఇక్కడ ఎన్నికలలో పోటీ చేయకున్న ఈ గడ్డపై ఉన్న ప్రేమతో అభివృద్ధి చేసి కామారెడ్డి ప్రజల రుణం తీర్చుకుం టానన్నారు. ఆటో నగర్ ఏర్పాటు చేసి వారికి సహాయం చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేద్దాం అంటే అభివృద్ధి చేయడానికి ఆయన ఎవరని స్థానిక ఎమ్మెల్యే ఆయన ఎవరని అంటాడన్నారు. ఆయన చేస్తాడా అంటే చెయ్యడని ఆరోపించారు. కామారెడ్డి అభివృద్ధికి అడ్డుకట్టగా నిలుస్తున్నాడన్నారు, ప్రాణహిత చవెళ్ళకు 200 కోట్లు బడ్జెట్ లో మంజూరు చేయించామని, దేవుడు అవకాశం ఇచ్చిండు, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడు, కామారెడ్డి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నాడు. అనంతరం సురేష్ షెట్కార్ మాట్లాడుతూ పెద్ద మనసుతో ఆదరించి గెలిపించినందుకు కామారెడ్డి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో కామారెడ్డి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని. ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిర్భయ లాంటి చట్టాలు వచ్చిన సమాజంలో మార్పు రావట్లా

**నల్గొండ టౌన్, ఆగష్టు18(జనంసాక్షి)** నల్గొండ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో సీనియర్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ఒక వారం రోజులు నుంచి దేశ వ్యాప్తంగా జరుగుతున్నా గోషా ఇది సమాజంలో తలదించు కోవాల్చిన పరిస్థితి, భారత దేశంలో స్త్రీలను గౌరవించాల్చిన పరిస్థితి అయిన కూడ మానవ మృగాలు ఒక డాక్టర్ కు రక్షణ లేకుండా డాక్టర్ పై హాస్పిటల్ లో జరిగిన ఈ దుశ్చర్యకు యావత్ భారత దేశం మొత్తం సిగ్గుతో తలదించు కోవాల్చిన పరిస్థితి, కాలకత్త లో జరిగిన సంఘటన కు నల్గొండ లో ఒక రోజు మేము సంఘీ భాగంగా అత్యవసర సర్వీసులు మినహా అన్ని సర్వీసులు, డ్యూటీ లు బంద్ చేసి మాకు రక్షణ కావాలని, జరిగిన సంఘటన కు అందరం కూడా నిరసన తెలుపుతూ అనంతరం హాస్పిటల్ నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ తీసిన పరిస్థితి, నిర్భయ లాంటి చట్టాలు వచ్చిన సమాజంలో మార్పు రాని పరిస్థితి మేము అందరం కూడ ఒకటే చెపుతున్నాం నేరస్తుడు కు ఉరి శిక్ష వేయాలని కోరుతున్నాం ఇలాంటి సంఘటన మరి యొక్కసారి పునరావృత్తం కాకుండా, భారత దేశం లో ఇలాంటి నిందితులకు సరైయినా శిక్ష పడాల్సిందే ఆడవాళ్లకు ఎక్కడ కూడ సెక్యూరిటీ లేని పరిస్థితి మన భారత దేశం ఎటు పోతుందో తెలియని పరిస్థితి, మనం మానవ మృగాల మధ్య బతుకుతున్నాం కేంద్ర ప్రభుత్వం పోర్న్ సైట్స్ ను బ్యాన్ చేయాలి మేము డాక్టర్స్ గా ఇది చేయట్లాలేదు ఒక మహిళ కు జరుగుతున్న అన్యాయం దేశం వ్యాప్తంగా మేము ఒక రోజు బంద్ చేయటం జరిగింది ఇది చాలా హేయమైన చర్య మేమందరం కూడ ఒకటే కోరుతున్నాం మాకు న్యాయం జరగాలి ఏ చిన్న విషయంలో కూడా ముందుకు వచ్చే మానవహక్కుల సంఘాలు,ప్రజా సంఘాలు ఇప్పుడు ఎమి చేస్తున్నాయి మేము చెబుతున్నది ఒకటే అన్ని సంఘాలు కూడా బయటకు వచ్చి నిందితుడుకు శిక్ష పడేలా చేయాలనీ యావత్ ప్రజల్లో కూడా ఈ సంఘటనపై స్పందన



రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత రాణి ,ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్, రమావతి జనరల్ సెక్రెటరీ, డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు ఎస్సిఎం,ఐఎంఏ, డాక్టర్ ప్రవీణ్ కోశాధికారి,డాక్టర్ రాజేశ్వరి వైస్ ప్రెసిడెంట్,డాక్టర్ విజయ్ కుమార్, కొనకంచి వైస్ ప్రెసిడెంట్,నాకు సంతోష్ రెడ్డి,డాక్టర్ విటల్ బాబు, డాక్టర్ సుచరిత,డాక్టర్ గౌరీ శ్రీ,డాక్టర్ హేమలత, డాక్టర్ లీలావతి,, డాక్టర్ శశాంక్, డాక్టర్ లావణ్య, డాక్టర్ లాలిత్య,డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న

**బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు**

**జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**



**కోదాడ,ఆగస్టు18,జనంసాక్షి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు,పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరంతరం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను జయించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహా వీరుడని,అణగారిన వర్గాలన్నింటిని కూడగట్టి మహా సైన్యాన్ని ఏర్పాటుచేసి రాచరిక వ్యవస్థ రద్దుకోసం కృషిచేసిన యోధుడని అన్నారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా డైరెక్టర్ కొండా సైదయ్య గౌడ్,న్యాయవాది ఉయ్యాల నరసయ్య గౌడ్,నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మరికంటి లక్ష్మణ్ గౌడ్,వేదశ్రీ వెంకటేశ్వర్లు గౌడ్,పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,మైత్రి మండవ మధు,ఉద్యోగ సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు గౌడ్,కోసూరు బద్రి గౌడ్,వీరంకి నాగేంద్రబాబు గౌడ్,గాలి శ్రీనివాస్ గౌడ్,కారింగుల అరవింద్ గౌడ్,సైదులు గౌడ్,పగిడిపత్తి రామచంద్ర గౌడ్, సంపేట నరేష్ గౌడ్ కేశగాని రమేష్ గౌడ్,కాసాని మల్లయ్య గౌడ్,మట్టపల్లి సాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలలా ట్రోఫీ కోసం రెండు నెలలు

### కమిన్స్ విశ్రాంతికి కారణమిదే..!

ఆస్ట్రేలియా టెస్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఆటకు విరామం ప్రకటించాడు. గత కొంతకాలంగా ప్రతి సిరీస్ ఆడుతున్న ఈ స్పీడ్‌స్టర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ ముగియడంతో స్కాట్లాండ్, ఇంగ్లండ్ వన్డే సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. అయితే.. స్వదేశంలో టీమిండియాతో జరుగబోయే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసమే కమిన్స్ బ్రేక్ తీసుకున్నట్టు సమాచారం. దాదాపు 8 వారాలు అంటే రెండు నెలల పాటు ఈ స్పీడ్‌స్టర్ విశ్రాంతి తీసుకోనున్నాడు. తన కెప్టెన్సీలో ఆసీస్‌కు టెస్టు గద, వన్డే వరల్డ్ కప్ అందించిన కమిన్స్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కలను నిజం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. 'ఎవరైనా బ్రేక్ తర్వాత కొంచెం ఫ్రెష్‌గా కనిపిస్తారు. అలాగని ఆటకు దూరమయ్యామని బాధ పడాల్సిందేమీ లేదు. నిరుడు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ నుంచి నేను సుదీర్ఘంగా బౌలింగ్ చేస్తున్నా. 18 నెలలుగా బ్రేక్ తీసుకోలే. ఈ 7-8 వారాల విశ్రాంతి నాకు ఎంతో ఉపయోగపడనుంది. నా శరీరం కూడా మెరుగవుతుంది. దాంతో, ఈ వేసవిలో మళ్లీ చెలరేగేందుకు అవసరమైన శక్తిని పొందుతా. ఈజీగా బౌలింగ్ చేయడంతో పాటు గాయాల పాలవ్వకుండా ఉంటాను' అని కమిన్స్ ఫాక్స్ స్పోర్ట్స్‌తో వెల్లడించాడు. అంతేకాదు ఈసారి బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీ గెలవడమే తన లక్ష్యమని అతడు చెప్పాడు.



### భారత్ మంచి జట్టు

'నేను ఇప్పటివరకూ గెలవని ట్రోఫీ అంటే బోర్డర్ -గవాస్కర్. జట్టులోని చాలామంది కూడా ఈ సిరీస్ నెగ్గలే. స్వదేశంలో సిరీస్ గెలిచేందుకు ఎంతో పట్టుదలగా ఉన్నాం. భారత్ మంచి జట్టు. ఇండియాతో మేము చాలా క్రికెట్ ఆడాం. భారత ఆటగాళ్ల గేమ్ మాకు తెలుసు. అయితే.. మేము కూడా గొప్పగా ఆడగలం' అని కమిన్స్ తెలిపాడు. కమిన్స్ నిరుడు జూన్ నుంచి క్రికెట్ ఆడుతూనే ఉన్నాడు. డబ్ల్యూటీసీ ఫైనల్, యాషెస్ సిరీస్, వన్డే వరల్డ్ కప్.. ఆ తర్వాత ఐపీఎల్.. టీ20 ప్రపంచ కప్.. ఇలా వరుసపెట్టి టోర్నీలు ఆడాడు. నవంబర్ 22న బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీ మొదలవ్వనుంది. 1992 తర్వాత తొలిసారిఐదు టెస్టుల మ్యాచ్‌గా జరుగనుంది.

### బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో భారత జట్టు

టెస్టు క్రికెట్‌లో ఆసీస్ ఆధిపత్యానికి భారత్ చెక్ పెట్టింది. 2017 తర్వాత బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీని కంగారూ జట్టు గెలవలే. వరుసగా నాలుగు పర్యాయాలు భారత్ సిరీస్‌ను సొంతం చేసుకుంది. దాంతో.. ఎలాగైనా సరే ఈసారి బీజీటీని ఒడిసిపట్టాలని కమిన్స్ బృందం పట్టుదలతో ఉంది.

## అతడు వరల్డ్ క్లాస్ ప్లేయర్

ఇంగ్లండ్ విధ్వంసక ఓపెనర్ బెన్ డకెట్ భారత యువకెరటం యశస్వీ జైస్వాల్‌పై గతంలో చేసిన తన వ్యాఖ్యల్ని సమర్థించుకున్నాడు. తన కామెంట్‌లో పొరపాటేమీ లేదని, యశస్వికి అదొక పొగడ్త అని డకెట్ చెప్పాడు. రాజ్‌కోట్ టెస్టులో యశస్వీ మెరుపు శతకం క్రెడిట్ కొంచెం తమకే చెందుతుందని ఇంగ్లండ్ ఓపెనర్ అన్నాడు. అప్పట్లో అతడి కామెంట్స్ దుమారమే రేపాయి. అయితే.. తానేమీ తప్పుగా అనలేదని, యశస్వికి అది కాంప్లిమెంట్ అని డకెట్ తెలిపాడు. 'భారత పర్యటనలో యశస్విని నేను పొగిడాను. నిజంగా అది మంచి కాంప్లిమెంట్. అతడొక వరల్డ్ క్లాస్ ప్లేయర్ అని చెప్పాను. అప్పటివరకూ నేను తప్ప అతడి గురించి ఎవరూ ఆ మాట చెప్పలేదు' అని డకెట్ తాజాగా డెయిలీ మెయిల్‌తో అన్నాడు. 'రాజ్‌కోట్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ వీరోచిత సెంచరీలో మాకూ భాగముంది. ప్రత్యర్థి జట్లు టెస్టులను వన్డే తరహాలో ఆడడం వెనక ఇంగ్లండ్ ప్రభావం ఉంది. కెప్టెన్ బెన్‌స్టోక్స్, హెడ్‌కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ ఆధ్వర్యంలో ఇంగ్లండ్ జట్టు బజ్ బాల్‌ను మొదలెట్టింది. అగ్రెస్సివ్‌గా ఆడడం ఈ ఆట స్పెషాలిటీ' అని డకెట్ అన్న విషయం తెలిసిందే. టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్(%దీబఓఓ దీుశ్రీశ్రీ%)తో కొత్త ట్రెండ్ సృష్టించిన ఇంగ్లండ్‌కు యశస్వీ అదిరే కౌంటర్ ఇచ్చాడు. యశ్ బాల్ ఆటతో బెన్ స్టోక్స్(%దీవఆ హాశీనివం%) సేనకు చుక్కలు చూపించాడు. సిక్సర్ల మోత మోగిస్తూ సుదీర్ఘ ఫార్మాట్‌లో మూడో సెంచరీ, ఈ సిరీస్‌లో రెండో శతకం ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, ఇంగ్లండ్ ఆటగాళ్లతో పాటు కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ సైతం యశస్విని అభినందించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో దంచికొట్టిన యశస్వీ టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ధర్మశాల టెస్టులో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో బౌండరీ బాది యశస్వీ ఈ మైలురాయికి చేరువయ్యాడు.

## షూటర్లను కాపాడే వ్యవస్థ లేదు



### రైఫిల్ సమాఖ్యపై మండిపడ్డ మను కోచ్

ఒలింపిక్స్‌కు షూటర్ల ఎంపిక విధానం సరిగ్గా లేదని జస్పాల్ రానా ఆగ్రహం వ్యక్తం చేశాడు. పారిస్‌లో మను భాకర్ కంచు మోతలో కీలక పాత్ర పోషించిన రానా తాజాగా నేషనల్ రైఫిల్ అసోసియేషన్‌పై మండిపడ్డాడు. 'ప్రతి ఆరు నెలలకు ఓసారి రైఫిల్ సమాఖ్య విధానాలు మారిపోతుంటాయి. దాంతో, సత్తాగల షూటర్లు ఒలింపిక్స్‌కు వెళ్లడం లేదు. అసలు ఎన్ఆర్ఎఫ్‌లో షూటర్లను కాపాడే, వాళ్లకు మద్దతిచ్చే వ్యవస్థ లేదు' అని రానా తెలిపాడు. ఆసియా క్రీడల్లో మూడు స్వర్ణాలు గెలిచిన ఏదో ఊరికే జస్పాల్ ఏదో ఊరికే రైఫిల్ సమాఖ్యను విమర్శించడం లేదు. తగిన సాక్ష్యాలతోనే ఆయన ఎంపిక ప్రక్రియను తప్పు పడుతున్నాడు. కెరీర్ ఆరంభంలో మెరిసిన సౌరభ్ చౌదరీ, జితు రాయ్‌లు ఆ తర్వాత వెలుగులోకి రాలేదు. ఇక అర్జున్ బబుతా విషయం కూడా అంతే. వీళ్లకు గనుక తగిన ప్రోత్సాహం లభిస్తే అద్భుతాలు చేస్తారు అని రానా వ్యాఖ్యానించాడు. నేను క్రీడా మంత్రిని కలిసి సమాఖ్య నుంచి సెలక్షన్ పాలసీని తీసుకోవాలని కోరాను. ఇక నిర్ణయించాల్సింది వాళ్లే. వాళ్ల నిర్ణయం తప్పా? ఒప్పా? అనేది ఇప్పుడు మనం చర్చించడం లేదు. వాళ్ల నిర్ణయానికి కట్టుబడి ఉంటాం అని రానా వెల్లడించాడు. టోక్యో ఒలింపిక్స్ వైఫల్యంతో కుంగిపోయిన మను భాకర్‌కు జస్పాల్ అండగా నిలచాడు. కఠిన శిక్షణతో ఆమెలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాడు. దాంతో, మను పారిస్‌లో పతక గర్జన చేసింది. వ్యక్తిగత, మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో కంచు మోత మోగించింది. తద్వారా ఒకే విశ్వక్రీడల్లో రెండు పతకాలు కొల్లగొట్టిన భారత తొలి షూటర్‌గా ఆమె రికార్డు నెలకొల్పింది. తొలుత10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత పోటీల్లో మను మూడో స్థానంతో దేశానికి తొలి మెడల్ అందించింది. అనంతరం సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్యంతో మెరిసింది. ఒలింపిక్స్ కోసం సుదీర్ఘంగా శిక్షణ పొందిన మను మూడు నెలలు బ్రేక్ తీసుకోనుంది.

## ధోనీ, కోహ్లీ, రోహిత్ నాయకత్వంపై బుమ్రా కీలక వ్యాఖ్యలు..!

మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కెప్టెన్సీపై భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు జట్టును ఎలా ప్రభావితం చేశారు.. ఆటగాళ్ల అభివృద్ధికి ఎలా కృషి చేశారో చెప్పాడు. ఈ ముగ్గురి నాయకత్వంలో ఆడిన అతికొద్ది మంది ఆటగాళ్లు బుమ్రా సైతం ఒకొడు. ధోనీ కెప్టెన్సీలో అరంగేట్రం చేసిన బుమ్రా.. కోహ్లీ కెప్టెన్సీలో తనను తాను మెరుగుపరుచుకున్నాడు. రోహిత్ నాయకత్వంలో స్వేచ్ఛగా ఆడే అవకాశం దక్కింది. రోహిత్ కెప్టెన్సీలో బుమ్రా ముంబయి ఇండియన్స్ తరఫున సైతం ఆడుతున్న సంగతి తెలిసిందే. ఆటగాళ్లతో భావోద్వేగ స్థాయిలో కనెక్ట్ అయ్యాడని, వారి సవాళ్లను అర్థం చేసుకుని స్వేచ్ఛగా స్పందించాడని బుమ్రా రోహిత్‌పై ప్రశంసలు కురిపించాడు. రోహిత్ కెప్టెన్సీపై ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బ్యాట్స్‌మెన్ అయినప్పటికీ బౌలర్లపై సానుభూతి చూపే అతికొద్ది మంది కెప్టెన్లలో రోహిత్ ఒకడని చెప్పాడు. 2011 ప్రపంచకప్‌తో సహా అనేక చిరస్మరణీయ విజయాలను భారత్‌కు అందించిన ధోనీ కెప్టెన్సీలో తన అనుభవాలను సైతం పంచుకున్నాడు. ధోనీ తనకు చాలా భద్రతనిచ్చాడని తెలిపాడు. ఓవర్ ప్లానింగ్‌ను నమ్మడని, తాను అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవసరమైన విశ్వాసాన్ని ఇచ్చాడని చెప్పారు. విరాట్ కోహ్లీ శక్తివంతుడని.. ఉద్వేగంగా, దూకుడుగా ఉంటాడని తెలిపాడు. ప్రస్తుతం కెప్టెన్ కాకపోయినా నాయకుడిగా కొనసాగుతున్నాడని చెప్పాడు. కెప్టెన్సీ ఒక పోస్ట్ మాత్రమేనని.. జట్టు 11 మందితో నడుస్తుందని చెప్పాడు. తన కెప్టెన్సీ గురించి బుమ్రా మాట్లాడుతూ.. బౌలర్లు తెలివైనవారని తాను భావిస్తున్నానని చెప్పాడు. ఎందుకంటే వారు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేస్తారని.. మ్యాచ్‌లో ఓడిపోయినప్పుడు సాధారణంగా బ్యాట్స్‌మెన్‌పై నిందలు వేస్తారని.. కాబట్టి ఇది చాలా కష్టమైన పని అని పేర్కొన్నాడు. కపిల్ దేవ్, ఇమ్రాన్ ఖాన్, వసీం అక్రమ్, వకార్ యూనిస్ వంటి కెప్టెన్లు సైతం బౌలర్లేనని చెప్పాడు. కపిల్ దేవ్ భారత్‌కు ప్రపంచకప్ సాధించిపెట్టాడని.. ఇమ్రాన్ ఖాన్ పాక్‌కు ప్రపంచకప్ అందించాడని.. అందుకే బౌలర్లు తెలివైనవారని చెప్పుకొచ్చాడు.




## నా జీవితంలో పెద్ద గాయం అదే

స్వదేశంలో చాంపియన్ తరహా స్వాగతం చవిచూసిన వినేశ్ ఫొగాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సొంత ఊరైన బలాలిలో గోల్డ్ మెడల్ స్వీకరించిన ఆమె ఒలింపిక్ పతకం చేజార్చుకోవడం తన జీవితంలో పెద్ద గాయమని అంది. అంతేకాదు రెజ్లింగ్‌ను వదిలేస్తానా? వీడ్కోలును వాపస్ తీసుకుంటానా? అనేది ఇప్పుడే చెప్పలేను అని వినేశ్ తెలిపింది. 'పారిస్ ఒలింపిక్స్‌లో పతకం కోల్పోవడం నా జీవితంలో చాలా పెద్ద గాయం. అయితే.. ఇక్కడ మీ ప్రేమాభిమానుల చూశాక ఆ గాయం నుంచి కోలుకుంటాననే ధైర్యం వచ్చింది. ఇక వీడ్కోలు గురించి అంటారా.. ఇప్పుడే ఏమీ చెప్పలేను. ఇక ఏడాదిన్నర పాటు రెజ్లింగ్ సమాఖ్యపై చేసిన పోరాటాన్ని మళ్లీ కొనసాగిస్తాను' అని వినేశ్ వెల్లడించింది. విశ్వ క్రీడల్లో పతం చేజార్చుకున్న వినేశ్‌కు రెజ్లర్లు బజ్‌రంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు చాంపియన్ తరహాలో స్వాగతం పలికారు. అనంతరం బలాలిలో ఆమె మేనమామ మహావీర్ ఫొగాట్, ఖాప్ పంచాయతీ పెద్దలు వినేశ్‌కు గౌరవ మర్యాదలతో ఆహ్వానించారు. 'ఒలింపిక్ మెడల్ గెలవకున్నా సరే.. నువ్వు ఎప్పటికీ చాంపియన్‌వే' అంటూ ఆమెను ఘనంగా సన్మానించారు. రెజ్లర్‌ను పూల దండలు, తలపాగాతో సన్మానించిన అనంతరం వినేశ్‌కు స్వర్ణ పతకాన్ని అందజేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒలింపిక్స్ పతకంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వినేశ్ ఫొగాట్ కల చెదిరింది. ఫైనల్ ఫైట్‌కు ముందు 100 గ్రాముల అదనపు బరువుతో ఫైనల్ ఆడలేకపోయిన ఆమె కన్నీటిపర్యంతమైంది. ఆ బాధలోనే రెజ్లింగ్‌కు వీడ్కోలు కూడా చెప్పేసింది. అనంతరం వినేశ్ తనపై వేటు సవాల్ చేస్తూ అర్బిట్రేషన్ కోర్టు (%జాూా%)లో అప్పీల్ చేసింది. అయితే.. మూడు సార్లు తీర్పును వాయిదా వేసిన కాస్ చివరకు పతకం ఇవ్వలేమని చెప్పింది. దాంతో, నిరాశగా వినేశ్ స్వదేశానికి వచ్చేసింది.

## ఆగస్టు 26న యూఎస్ ఓపెన్



### టాప్ సీడ్స్‌కు సవాలేనా..?

ప్రతిష్ఠాత్మక యూఎస్ ఓపెన్ త్వరలోనే మొదలవ్వనుంది. ఈ సీజన్‌లో ఆఖరిదైన ఈ గ్రాండ్‌స్లామ్‌కు ఆగస్టు 26న తెర లేవనుంది. ఈసారి పురుషుల, మహిళల విభాగాల్లో కలిపి 128 మంది పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. నొవాక్ జకోవిచ్, అమెరికా టీనేజర్ కొకో గాఫ్‌లు డిఫెండింగ్ చాంపియన్లుగా బరిలోకి దిగనున్నారు. విజేతలకు రూ.30 కోట్లు, రన్నరప్‌లకు 15 కోట్లు ప్రైజ్‌మనీ దక్కనుంది. ఈ సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్ అయిన యూఎస్ ఓపెన్ ఉత్కంఠగా సాగనుంది. పురుషుల సింగిల్స్‌లో ఈసారి కూడా తగ్గ పోరు ఖాయమనిపిస్తోంది. ఒలింపిక్స్‌లో స్వర్ణంతో చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్, రజతం సాధించిన కార్లోస్ అల్కారాజ్‌లు ఫేవరెట్లుగా ఆడనున్నారు. మరోవైపు ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్, రష్యా యోధుడు డానిల్ మెద్వెదేవ్ కూడా టైటిల్‌పై గురి పెట్టారు. 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉన్న జకోవిచ్‌కు ఈ ముగ్గురి నుంచి గట్టి పోటీ ఎదురవ్వనుంది. మహిళల సింగిల్స్‌లో ఇగా స్వియాటెక్ టాప్ సీడ్ దక్కించుంది. అమెరికా సంచలనం కొకో గాఫ్ వరుసగా రెండో టైటిల్ నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. బెలారస్ టెన్నిస్ స్టార్ అజరెంక, వైల్డ్ కార్డ్‌తో ఎంట్రీ ఇచ్చిన నవోమి ఒసాకాలు కూడా టైటిల్ వేటలో ముందున్నారు. ఒకప్పుడు యూఎస్ ఓపెన్ విజేతలైన స్టాన్ వావ్రింకా, డోమినిక్ థీమ్, నవోమి ఒసాకా, బియంకా అండ్రెస్కులు ఈసారి వైల్డ్ కార్డ్ ఎంట్రీలుగా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పురుషుల సింగిల్స్‌లు ఆరుగురు వైల్డ్ కార్డ్ ఎంట్రీ సాధించారు. క్రిస్టోఫర్ యుబ్యాంక్స్ (అమెరికా), జచారి స్వాజ్డా, లెర్నర్ టియెన్, మాథ్యూ ఫోర్బ్స్, అలెగ్జాండర్ ముల్లెర్(ఫ్రాన్స్), ట్రిస్టన్ స్కూల్‌కేట్(ఆస్ట్రేలియా)లు బరిలోకి దిగుతున్నారు. ఇక రెండుసార్లు యూఎస్ చాంపియన్ అయిన ఒసాకా రెండేండ్ల తర్వాత ఈ టోర్నీలో ఆడనుంది. కాన్పు కోసం బ్రేక్ తీసుకున్న ఆమె ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో తీవ్రంగా నిరాశపరిచింది.



### వినేశ్ ఫొగాట్‌కు గోల్డ్ మెడల్

పారిస్ నుంచి బరువెక్కిన గుండెతో స్వదేశం వచ్చిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభిస్తోంది. శనివారం ఢిల్లీ విమానాశ్రయంలో కాలు మోపింది మొదలు సొంతూరైన బలాలి చేరుకునేంత వరకూ వినేశ్‌కు అభిమానులు వెల్‌కమ్ చెప్పారు. ఇక ఇచ్చిన మాట ప్రకారమే బలాలి గ్రామ పెద్దలు ఆమెకు గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. విశ్వ క్రీడల్లో పతం చేజార్చుకున్న వినేశ్‌కు రెజ్లర్లు బజ్‌రంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు చాంపియన్ తరహాలో స్వాగతం పలికారు. అనంతరం బలాలిలో ఆమె మేనమామ మహావీర్ ఫొగాట్, ఖాప్ పంచాయతీ పెద్దలు వినేశ్‌కు గౌరవ మర్యాదలతో ఆహ్వానించారు. 'ఒలింపిక్ మెడల్ గెలవకున్నా సరే.. నువ్వు ఎప్పటికీ చాంపియన్‌వే' అంటూ ఆమెను ఘనంగా సన్మానించారు. రెజ్లర్‌ను పూల దండలు, తలపాగాతో సన్మానించిన అనంతరం వినేశ్‌కు స్వర్ణ పతకాన్ని అందజేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## అవార్డు అపహాస్యం

- మొన్న ఉత్తమ అధికారిగా అవార్డు
- నిన్న కమిషనరేట్‌కు సరెండర్
- ఇదేమి చోద్యమో మరి !?

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):**



పంద్రాగస్టు రోజున గత ఏడాది తమ ఉద్యోగ విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగిగా అవార్డులు ప్రధానం చేశారు. ఇది ప్రతి ఏడాది కొనసాగే తంతే. దీనిలో ఎలాంటి ఆశ్చర్యం, అనుమానం ఎవరికీ లేదు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ, అవార్డు అందుకున్న అధికారుల్లో డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ మాలతి ఉండటం అందరిని విస్మయానికి, ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పంద్రాగస్టు రోజున ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా అధికారి, రెండు రోజులు కూడా గడవకముందే ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో జిల్లా ప్రజలు, అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నప్పటికి, ఆమెను అవార్డుకు ఎంపిక చేయటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పంద్రాగస్టు రోజున ఇచ్చే అవార్డులు గత ఏడాది కాలంలో వారు ఉద్యోగ జీవితంలో కనబరిచిన ప్రతిభ ఆధారంగానే నూటికి నూరు శాతం ఎంపిక చేస్తారు అనే గట్టి నమ్మకం ప్రజల్లో ఉంది. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాలతి ని అవార్డుకు ఎంపిక చేయడంతో అసలు ఈ ఎంపిక తీరు పట్ల అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆమె పని తీరుపై పత్రికల్లో పలు కథనాలు వచ్చినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా అవార్డుకు ఇలా ఎంపిక చేస్తారు అనే చర్చ జిల్లాలో విస్తృతంగా సాగుతోంది. ఆమెను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు, ప్రముఖులు, పలు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డుకు ఎంపిక చేసే ముందు ఈమె పనితీరును కొలమానంగా తీసుకోలేదనే అపవాదును ఎంపిక చేసిన కమిటీ బాధ్యులు మూటగట్టుకున్నారు. భవిష్యత్తులోనైనా ఉత్తమ అధికారి ఎంపిక విషయంలో జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శం

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 18 (జనం సాక్షి) :**

బడుగు, పేద, బహుజనుల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని, ఆచరణీయమని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ కాలంలోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేదలు, బడుగు, బలహీనుల కోసం చేసిన పోరాటాలు, సంస్కరణలను అందరూ ఆదర్శంగా తీసుకొని ఆచరించాలని అన్నారు. ఆయన చూపిన బాటలో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆర్థిక బలోపేతానికి అందజేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ ఫలాలను వారికి అందేలా మనం కృషి చేస్తేనే సర్వాయి పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. గీత కార్మికులకు సేఫ్టీ మోకుల కిట్స్ పై త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెల్లించేందుకు వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలని, వృత్తుల మీద ఆధారపడిన వారికి ప్రభుత్వ నుండి వచ్చే లబ్ధిని వెంటనే అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, వివిధ బీసీ సంఘాల, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



### పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి జిల్లా కేంద్రంలోని కోట వద్ద పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు రుణమాఫీ కాకపోవడం బాధాకరం

### రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్

**శివ్వంపేట ఆగస్ట్ 18 (జనంసాక్షి):**

అర్హులైన రైతులకు మూడో విడతల కూడా పూర్తిస్థాయి రుణమాఫీ కాకపోవడం బాధాకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన శివంపేటలో విలేకరులతో మాట్లాడారు. 2018 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ 9 తేదీ వరకు బ్యాంకులో రెన్యువల్ చేసిన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని, మొదటి విడత జులై 18 న లక్ష లోపు ఉన్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేశామన్నది. కానీ దీంట్లో చాలామంది అర్హులైన రైతులకు రుణమాఫీ జరుగలేదు. జూలై 30న ప్రభుత్వం రెండో విడత లక్షన్నార ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసిందన్నారు, కానీ రెండో విడతల కూడా అర్హులైన రైతులకు మాఫీ జరగలేదన్నారు. దీంతో చాలామంది రైతులు మొదటి విడత రెండో విడతల్లో రుణమాఫీ జరగని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి, వారికి తమ పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ పత్రాలను సమర్పించారు. అయినప్పటికీ మూడో విడతలో మొదటి, రెండో విడతల రుణమాఫీ రాని రైతులు మూడో విడతల అర్హత కలిగిన రైతులందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని, రైతులు ఎంతో ఆశతో ఎదురుచూశారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చి అర్హత కలిగిన రైతులకు రుణమాఫీ ఎందుకు కాలేదో గ్రామాల్లో బ్యాంకు వాళ్ళతో కలిసి కిందిస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో సభలు నిర్వహించి పొరపాట్లను సరిదిద్ది, రైతులందరికీ రుణమాఫీ అందించాలన్నారు.

## ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం రిమోట్ రెఫరెన్సింగ్ విధానం అమలు



- పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, ఆర్టీసీ భూముల సంరక్షణకు చర్యలు
- దశల వారీగా ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు సహా ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం చర్యలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల భూములు ఇతర స్థిరాస్తులను జియో రెఫరెన్సింగ్ మ్యాపింగ్ ద్వారా సంరక్షించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి వెల్లడించారు. శనివారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ రిమోట్ ఏజెన్సీ సెంటర్ (టీజీ రాక్) సంస్థ కార్యక్రమాలను చిన్నారెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల భూములు ఇతర స్థిరాస్తులు నిరంతరంగా దురాక్రమనకు గురవుతున్నాయని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూముల సంరక్షణ ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) భూములు, ఇతర స్థిరాస్తుల సంరక్షణ కోసం జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు, ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం ఇదే విధానాన్ని కొనసాగిస్తామని చిన్నారెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరూ రాలేని పరిస్థితిని తీసుకుని వచ్చేందుకే జియో రిఫరెన్సింగ్ పద్ధతిని అనుసరిస్తున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరైనా వస్తే కఠిన చర్యలు తప్పవు అని చిన్నారెడ్డి హెచ్చరించారు. జిహెచ్ఎంసి పరిధిలో స్థిరాస్తుల వివరాల సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యత అప్పగించ వద్దన్న విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. అటవీ శాఖలో మొక్కల సంరక్షణ కోసం వినియోగించే జియో టాకింగ్ బాధ్యతలను ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు అప్పగించాలని, ఈ విషయాన్ని పిసిసిఎఫ్ డోబ్రియాల్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న 920 చెరువులలో దాదాపు 240 చెరువులు ఆక్రమణకు గురై కబ్జా దారుల చేతుల్లో మాయం అయ్యాయని, ఇలాంటి పరిస్థితులు రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా ను నెలకొల్పిన విషయాన్ని చిన్నారెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతోందని, దీనిపై పలు అనుమానాలు ఉన్నాయని చిన్నారెడ్డి అన్నారు. ఈ అనుమానాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో జియో రెఫరెన్సింగ్ విధానాన్ని ఉపయోగించి పక్కా సాగు లెక్కలు సేకరించాలని చిన్నారెడ్డి అధికారులకు సూచించారు. ఒక సంవత్సరంలో కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పడం, మరుసటి సంవత్సరం కోటి యాభై లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పడం వంటి విషయాలను గమనిస్తే ఈ అనుమానాలు కలుగుతున్నాయని చిన్నారెడ్డి అన్నారు. ఇలాంటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో రైతుల నుంచే తనకున్న భూమిలో ఏయే పంటలు యంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు అని స్వీయ నివేదికను తీసుకోవాలన్న ఆలోచనను అమలు చేయనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. నిజాయితీకి మారు పేరు రైతులు అని, రైతులు చెప్పే పంట సాగు వివరాలు పక్కాగా ఉంటాయని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులు, ఉద్యోగుల పని తీరును చిన్నారెడ్డి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో రిమోట్ సెన్సింగ్ అదనపు డైరెక్టర్ జనరల్ మనోహర్, అర్థ గణాంక శాఖ డైరెక్టర్ రుఫస్ దత్తం, పరిపాలన అధికారి రాజోజు నరసింహా చారీ, జేడి శివ ప్రసాద్, సైంటిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా 'మైల్స్ ఆఫ్ స్మైల్స్' పుస్తకం ఆవిష్కరణ




**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** డాక్టర్ ఎంఎస్ గౌడ్ రచించిన 'మైల్స్ ఆఫ్ స్మైల్స్' పుస్తకాన్ని హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విడుదల చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 'ఈ పుస్తకం చూశాను, ఆయన కృషికి నా అభినందనలు. ఒక దంత వైద్యుడిగా తన ప్రయాణంలో ఎన్నో చేశారు. తెలంగాణలోనే కాకుండా దక్షిణ భారతదేశంలో కూడా అత్యుత్తమ దంత వైద్యుడిగా గుర్తింపు పొందారు. పాఠకులకు సులువుగా అర్థమయ్యేలా చెప్పడమే మంచి రచయిత తాలూకా నైపుణ్యం దాగి ఉంటుందని' తెలిపారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ ఎంఎస్ గౌడ్ మాట్లాడుతూ ఈ పుస్తకం తన ఆత్మకథ కాదన్నారు. ఈ పుస్తకం ఒక సాధారణ దంత వైద్యుడి నిజమైన కల అన్నారు. ఈ పుస్తకం సహకారం, ప్రయత్నాల గురించి మాట్లాడుతుందన్నారు. గతంలో చేసిన కఠోర శ్రమ వల్లే ఈ రోజు నేనుగా ఉన్నానన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో కాస్మెటిక్ డెంటిస్ట్రీని ప్రవేశపెట్టిన మొదటి డెంటిస్ట్ డాక్టర్ నేనేనన్నారు. దంత వైద్యం, దంత వృత్తి ఇమేజ్ని నిర్మించడంలో దశాబ్దాలుగా కృషి చేశానన్నారు. దంత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్న నా ప్రయత్నం తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, తమిళం వంటి భాషల్లో దంత సంరక్షణపై పుస్తకాల ద్వారా వచ్చాయన్నారు. డెంటిస్ట్, మెడికల్ డాక్టర్ను సమానంగా తయారు చేయడంలో నా లక్ష్యం నెరవేరిందన్నారు. కాస్మెటిక్ డెంటిస్ట్రీ నుంచి డెంటల్ లేజర్లు, ఇంప్లాంట్లు, క్లియర్ అలైన్నర్ల వరకు దంత పురోగమనాల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. కొత్త సదుపాయానికి అసమానమైన నైపుణ్యాన్ని తీసుకువచ్చే ఏఐ ఆధారిత సంరక్షణను స్వాగతిస్తున్నామని తెలిపారు. పళ్ళు, చిరునవ్వు మనిషికి అందాన్ని తెచ్చేవన్నారు. వీటిని మన జీవిత కాలం చూసుకోవాలన్నారు. దంత సమస్యలకు నొప్పి లేకుండా చికిత్స చేస్తున్నామన్నారు. డెంటల్ లేజర్, ఇంట్రా - ఓరల్ కెమెరా, కంప్యూటరైజ్డ్ డెంటల్ వీడియో ఇమేజింగ్ - ఎయిర్ అబ్రాషన్ తదితర హై-టెక్ పరికరాలతో సౌందర్య, ఇంప్లాంట్ డెంటిస్ట్రీని అందించడానికి రోగ నిర్ధారణ చికిత్స సులభంగా, వేగంగా చేస్తున్నామని చెప్పారు.

### రచయిత గురించి..

డాక్టర్ ఎంఎస్ గౌడ్ ఒక విశిష్ట ప్రొఫెషనల్. 2013లో ఇంటర్నేషనల్ బయోగ్రాఫికల్ సెంటర్ (ఐబీసీ) ద్వారా దంత వైద్య రంగంలో ప్రపంచంలో ఉన్న వంద ప్రముఖ ఆరోగ్య నిపుణులలో ఒకరిగా గుర్తింపు పొందారు. డెంటల్ ప్రాక్టీస్లో యాభై సంవత్సరాలకు పైగా ఉన్న ఆయన అందులో 22 సంవత్సరాలు ప్రభుత్వ సేవకు అంకితం అయ్యారు. ఆర్మీ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్గా పని చేశారు. అపోలో, కేర్ హాస్పిటల్స్ వంటి ప్రఖ్యాత కార్పొరేట్ ఆసుపత్రులలో డెంటల్ డిపార్ట్మెంట్లకు నాయకత్వం వహించారు. రాష్ట్ర గవర్నర్కు అధికారిక దంత వైద్యుడిగా నియమితులైన మొదటి డెంటల్ సర్జన్ ఆయనే కావడం గమనార్హం. 1997లో ప్రచురితమైన తెలుగులో ఆయన మొదటి పుస్తకం మీ చిరునవ్వును సరిదిద్దుకోండి, దంతవైద్యం, సౌందర్య దంత వైద్యం గురించిన విలువైన జ్ఞానాన్ని సామాన్య ప్రజలకు అందించడం ఒక ముఖ్యమైన మైలురాయి. నోటి ఆరోగ్యం, దంత సమస్యలు, చికిత్సా విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డాక్టర్ గౌడ్ ఐదు వేర్వేరు భాషల్లో ఎనిమిది పుస్తకాలను ప్రచురించారు. 1984లో కాస్మెటిక్ డెంటిస్ట్రీని ప్రవేశపెట్టారు. 1990లో డెంటల్ లేజర్ల వినియోగం, 1998లో డెంటల్ ఇంప్లాంట్లు, 2015లో క్లియర్ అలైన్నర్లను ఉపయోగించడం వరకు ఆయన ఆవిష్కరణలు ఈ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాయి. పుప్పాలగూడలో ఇటీవల ప్రారంభించిన హైటెక్ సదుపాయం ఈ నిబద్ధతను నొక్కి చెబుతుంది. డాక్టర్ వికాస్ గౌడ్ తన తండ్రి అడుగుజాడలను అనుసరిస్తూ డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్స్ విజన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. అత్యంత నిష్ణాతుడైన ఇంప్లాంటాలజిస్ట్, డాక్టర్ వికాస్ గౌడ్ స్కూల్ ఆఫ్ డెంటల్ ఇంప్లాంట్స్ కి నేతృత్వం వహిస్తున్నారు.




## ఎఐసిసి లీగల్ సెల్ జాతీయ చైర్మన్‌గా అభిషేక్ మను సింఘ్వీ నియామకం పట్ల హర్షం



**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** ఎఐసిసి లీగల్ సెల్ జాతీయ చైర్మన్‌గా అభిషేక్ మను సింఘ్వీని నియామిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తర్వులను జారీ చేయడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డిలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్న అభిషేక్ మను సింఘ్వీ సేవలను గుర్తించి అధిష్టానం ఎఐసిసి లీగల్ సెల్ జాతీయ చైర్మన్ గా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మరొకవైపున కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అభిషేక్ మను సింఘ్వీ కృషి చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నియామకానికి సహకరించిన ఎఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పోన్నం అశోక్ గౌడ్, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## దోషులకు శిక్ష పడేలా చూడాలి

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ రాధారాణి, ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ జడ్జి రజినీ



**హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** దోషులకు శిక్ష పడేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ రాధారాణి, ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ జడ్జి రజినీ సూచించారు. ప్రతి మహిళ స్వేచ్ఛ, స్వతంత్ర భావాలతో. తనను తాను రక్షించుకోవాలని, కలకత్తాలో జరిగిన సంఘటన లో నిజమైన దోషులను శిక్ష పడేలా చూడాలని చెప్పారు. సిఎల్ గాంధీ ప్రతి మహిళ మల్లాది సుబ్బమ్మను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- మంత్రి పొంగులేటికి ఎంహెచ్‌పీఎస్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 18 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం 12% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని తెలంగాణ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు ఉపేందర్ మాదిగ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి లేఖ అందించారు. పిడమర్తి రవి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా మాదిగ పక్షాన ముందు వరుసలో ఉండి పోరాటం చేశారని, నామినేటెడ్ పదవులలో స్థానం కల్పించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కోరారు.



















Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370